
ఆంధ్రసచిత్రవారపత్రిక
కొత్త సీరియల్
బలి కోరిన ప్ర
ప్రారంభం!
10, ఏప్రిల్, '86
రూ. 2-50
మూగరాగాలు
నాకు మీరే కావాలి
పంతాలు-పట్టింపులు



ఎందుకంటే క్రొత్త మేలుపర్చబడిన ఫారెక్స్® మొదటు మొదటు ఘన ఆహారాలకు మారే పాపాయికి సహాయకరంగా అత్యావశ్యక పదార్థాల సమ్మేళనం.

ప్రొటీన్లు మరియు క్రొవ్వు పదార్థాల సరియైన కలయిక.
ఫారెక్స్. పాపాయి బలంగా మరియు ఆరోగ్యవంతంగా పెరిగేలా తోడ్పడటానికై ప్రొటీన్లతో సమృద్ధమైనది. పాపాయి యొక్క సున్నిత జీర్ణశక్తికి అనువుగా సరియైన పాళ్లలో క్రొవ్వు పదార్థంతో ప్రత్యేకంగా రూపొందించబడినది.

పాపాయి రక్తాన్ని ఆరోగ్యవంతంగా వుంచడానికి తగినంత ఐరన్.
నాల్గవ నెలప్పటికి పాపాయి యొక్క ఐరన్ నిల్వ తరిగిపోతుంది. పాపాయి రక్తాన్ని ఆరోగ్యవంతంగా వుంచి రోగాలను ఎదుర్కోడానికి సహాయకరంగా తగినంత ఐరన్ కల్గినది ఫారెక్స్.

కాల్షియం-ఫాస్ఫరస్‌ల ఆదర్శవంతమైన నిష్పత్తి.
దిన-దినమూ, పాపాయి పళ్లు, ఎముకలు బలంగా మరియు ఆరోగ్యవంతంగా పెరిగేలా తోడ్పడటానికి. ప్రత్యేకంగా రూపొందించబడిన ఫారెక్స్‌లో కాల్షియం, ఫాస్ఫరస్‌లు ఆదర్శవంతమైన 2:1 నిష్పత్తిలో కలవు.

మరి మీరు పాపాయికి పెట్టే ప్రతి చెంచాడు పోషణ తత్వ-యుక్త ఫారెక్స్ మరింత రుచికరం. కలపడానికి మరింత సులభం.



క్రొత్త మేలు పర్చబడిన **ఫారెక్స్®**

పాలు చేర్చే అవసరం లేదు.
కేవలం నీటిలో కలిపి పట్టండి


ప్రేమతో గ్లాక్సో నుండి!

CLARION/B/GX/10/244 T

SILPA'S ASHIRWAD


2-BED ROOM APARTMENTS
WITH PARKING SPACE ON
OWNERSHIP BASIS IN
VIJAYAWADA CITY

TYPE'A'




728 SFT +
BALCONIES, PARKING ETC.,


TYPE'B'



778 SFT +
BALCONIES, PARKING ETC.



FIRST & SECOND FLOOR PLAN



ARCHITECTURE
ROHIT GANATRA
BOMBAY
&
M A QUALIED
VIJAYAWADA

PROMOTERS & BUILDERS

SILPA APARTMENT PROMOTERS PVT.LTD.,

OPP HOTEL KANDHARI, BANDAR ROAD, VIJAYAWADA — 10

BLUESKY



విచిత్రంగా ఉన్నాయి

నటి అర్చన ముఖచిత్రంతో వెలువడిన మా పత్రికలో ప్రచురించిన "విచిత్ర యదార్థ గాథలు , బొమ్మల సీరియల్ "సిక్రెట్ ఏజంట్ విక్రమ్" లు విచిత్రంగానే ఉన్నాయి

–రెడ్డి శివనాగేశ్వరరావు, మాచర్ల

కథలు

'కన్నీటికి వెలుగొచ్చింది కథ చాలా సహజముగా, హృద్యంగా వుండి, నేటి కుల వ్యవస్థకు అద్దం పట్టినటులగా వుంది నవ్యభావాలతో. సాహసించి కులాంతర వివాహములు చేసికున్న వారిని నేటి సమాజము ఎలా చూస్తున్నది రచయిత్రి చాల చక్కగ వివరించారు.

బూరేల నారాయణస్వామి,
హిందూపురం

* * *

మి (మా) ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక 7–13 ఫిబ్రవరి 86, మాధవి ముఖచిత్రం సంచిక చదివాను అందులో శ్రీ పులివర్తి పూర్ణచంద్రరావుగారి కథ "అమ్మ" నామనసును ఆకట్టుకొంది కథలో ముఖ్యంగా చివరి ముగింపు పేరాలో ని కృష్ణుడి 'ఆశ' చూపడం చాలా బాధ కల్గించింది

సదాశివుని లక్ష్మణ్రావ్, టెక్కలి

* * *

14-20 వారపత్రికలో వెలువడ్డ శ్రీ జి వి జి.గారి కరుణామయి కైకేయి రామాయణానికి కైక పాత్రకు ఒక కొత్త మలుపునిచ్చి వన్నె తెచ్చింది కైకేయిని మహొన్నతురాలుగా, త్యాగశీలిగా, కరుణామయిగా కొత్త చరిత్రనే సృష్టించి తీర్చి దిద్దింది. నేపాల్ వరకూ వెళ్ళి యీ సూక్ష్మాన్ని సేకరించి ఆంధ్రపత్రిక పాఠకులకు అందించిన రచయితకు ధన్యవాదాల-నర్పిస్తున్నాను

-గంధం బాలగంగాధరశర్మ, పాటియాలా (పంజాబ్)

* * *

ఫిబ్రవరి 14–20 సంచికలో వెలువడిన జి.వి జి. వ్రాసిన "కరుణామయి కైకేయి" కథ బాగుంది. అది కల్పనో, వాస్తవమో తెలియదు గానీ కథలో వ్రాసిన భాష హృద్యంగమంగా ఉంది. చాలా కాలానికి మంచి భాషా భూషిత కథను చదివాననిపించింది

–రాజశేఖర్, భువనేశ్వర్

* * *

21–27 ఫిబ్రవరి సంచికలో శ్రీమతి అడివి సూర్య కుమారి గారి కథానిక 'ఇదేనా పరిష్కారం' చాలా బాగుంది ముఖ్యంగా ముగింపులో సిత సరోజతో అన్న మాటలు నిజమే! ఏవ్యక్తి అయినా సానుభూతి చూపిస్తారు కాని జీవితమంతా సాకరు కదా! ఇవాళ ఈ నోటితో అతన్ని శిక్షిద్దాం అన్న వాళ్ళే రేపు సీతని 'మొగుణ్ణి జైలుకి పంపిన ఆడది, మొగుణ్ణి కొట్టి మొగసాల కెక్కింది. భార్య భర్తలన్నాక ఆ మాత్రం ఏవో గొడవలు రాకుండా వుంటాయా–' ఇట్లా రకరకాలు నాలుక మడత వేసి మాట్లాడుతారు

ఎన్ని సమాన హక్కులు వచ్చినా, ఎంత పురోభివృద్ధి సాధించినా 'స్త్రీ' ఇంకా అబలగానే మిగిలి పోతోంది. కారణం సమాజం ఎదగలేదు. స్త్రీకి స్త్రీయే శత్రువు! ఏవో ఉద్యమాలు ద్వారా స్త్రీ జాతిని ఉద్ధరిస్తాం అన్న ఈ మహిళా మండలులు ఆ స్త్రీకి ఏ ఆధారం కల్పిస్తాయి. తాము చేసిన ఘన కార్యాన్ని పత్రికలలో ప్రచురించుకొని, సంస్థ గొప్పతనాన్ని చాటు కుంటాయి. సరోజలాంటి ఆపదలో ఆదుకునే నిజమైన స్నేహితులు ఎక్కడ వున్నారు ఈనాడు? ఒక వేళ ఉన్నా 'సుధాకర్' లాంటి భర్తలు వుండద్దూ! వారిని ప్రోత్స హించడాన్కి.

–వారణాసి జానకిదేవి, అమలాపురం

వ్యాసాలు

నటి మాధవి ముఖచిత్రంతో వచ్చిన 7–13 పత్రిక శోభాయమానంగా ఉంది. 'పళ్ళ రసాలా? బాబోయ్ వద్దు!' డా కె. ఎల్. వి. ప్రసాద్‌గారి వ్యాసం విజ్ఞాన దాయకమైన విషయాల్ని తెలిపింది.

కొండమూరి శ్యామ, గుత్తినదివి

న్యూఢిల్లీ లేఖ

ఫిబ్రవరి (7–13) సంచికలోని డా జయదుబాషిగారి 'ప్రైవేటు రంగాన్ని ఆహ్వానిస్తున్న కమ్యూనిస్టులు" లేఖ చదివాను ప్రజలకు కావలసిన వస్తువులను ప్రభుత్వం చెయ్యనపుడు, ప్రయివేటురంగాలు ఏవయినా వాటిని చెయ్యటంలో తప్పులేదు" అనే దుబాషిగారితో నేనూ ఏకీభవిస్తాను

ఉమా మహేశ్వర్, కొంకుదురు

అభూత కల్పన

"ప్రచురణకి వెళ్ళని ఇంటర్వ్యూ" అంటూ 21–27 ఫిబ్రవరి, 86 సంచికలో వచ్చిన న్యూఢిల్లీ లేఖ పూర్తి అభూతకల్పన మాత్రమే. ఎవరో మిత్రుడికి ఒక పత్రికా రచయిత సొరుగులో దొరికిన ఇంటర్వ్యూ అంటూ– అది జయదుబాషి గారి ఊహకే ప్రతిరూపమేమో అన్న అనుమానం ప్రతి పాఠకుడికి కలిగి తీరుతుంది లేకుంటే, జయదుబాషి గారి మిత్రుడికి, అందరి బల్ల సొరుగులు వెతకడమే నేమో పని? ఏ విమర్శనాత్మక మేధావీ ఊహించలేని అబద్ధమది

సిద్దినేని వెంకటేశ్వరరావు, గుడివాడ

గమనించాలి

శ్రీదేవి ముఖచిత్రం వీక్లీలో దుబాషిగారి వ్యాసం "ప్రచురితం కాని ఇంటర్వ్యూ" చాలా విశ్లేషణాత్మకంగా వుంది. మీరు ఏ పత్రికవారూ వ్రాయనట్లు నిష్పాక్షిక విజ్ఞానవంతులనాకర్షించేట్లువీరితో రాజకీయ, దేశీయ, సామాజిక వైదేశిక విషయాలు విపులీకరించచేస్తున్నారు. కృతజ్ఞతలు. ఇక శంకు కార్టూన్లు బావుంటున్నాయి.

ఇటీవల యం.సి.హెచ్.లో అన్నగారయినా ముఖాన బొట్టు కోలేని దుస్థితి పాత బస్తీలో వుండటం యావద్ భారతీయులు గమనించవలసి వున్నది. ఇది బి.జె.పి. వారితో సఖ్యతను చెడగొట్టడంలో మార్క్సిస్టులు విజయం చెందారు. వెనకటికో భర్తృహీనకు దణ్ణం పెట్టే నాలాగా వర్ధిల్లమందిట. "తెలుగదేశ- మార్క్సిస్టుల సఖ్యత యిలాగే కొనసాగా"లన్న వారి వాంఛ ఈ సామెతను జ్ఞాపకం తెస్తోంది యింతకీ వీరి బలం అన్నగారి "తెలుగు ముష్టి ఒక్క సీటు" ఇక సెక్రటరీ అయిన తొలిసారి మామకు కొంగి సంస్కృతితో తన ప్రతాపం చూపేరు బాబు ఈ రెండు శక్తుల్ని- తన నిజ మిత్రుల్ని అన్న గుర్తించకున్న అన్న పని ఇక సున్న కాగలదు

డా. యల్. వెంకటనర్సయ్య, నెల్లూరు. □

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)

4-10 ఏప్రిల్, 1986
శ్రీ క్రోధన నామ సం. ఫాల్గుణ బ దశమి
సంపుటము 78 ; సంచిక 30

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు.	2-50
పోస్టులో 6 నెలల చందా	రు.	71-50
పోస్టులో 12 నెలల చందా	రు.	143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి : భానుప్రియ
(ఫొటో : ఎస్. సింగ్)

పాలకులలో కనిపిస్తున్న పిరికితనం !

పిరికి వాళ్ళు తమ మరణానికి ముందే ఎన్నోసార్లు చస్తూ ఉంటారని అంటారు. ప్రస్తుతం మన దేశాన్ని పాలిస్తున్న, లేదా పరిపాలిస్తున్నా మనుకుంటున్న వారు కూడా అంతే. ఉన్నత స్థానంలో ఉన్నవారిలో కొట్టొచ్చినట్టు కన్పించే ఒకే ఒక లక్షణం పిరికితనం. అది ముఖ్యంగా వారి ఆలోచనలలో, ఆచరణలో కూడా కన్పిస్తున్నది.

బడ్జెట్‌ని తీసుకోండి. గత నెలలో రాజా విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ సమర్పించిన బడ్జెట్ ఆయన స్వంతం కాదని స్పష్టంగా తెలుస్తున్నది. చివరి నిమిషంలో ఆయన, ఆయన యజమాని భయ కంపితులైనట్టు కనిపిస్తూ ఉన్నది. రాజా సాబ్ మళ్ళీ తమ శిబిరానికి వెళ్ళి మొదట తాము వేసిన అంకెలని తిరిగి మార్చాల్సి వచ్చింది. ఆయనకి స్వేచ్ఛ ఇచ్చి ఉంటే గత ఏడాదిలాగే ఈ బడ్జెట్ కూడా వ్యాపారస్తులకి అనుకూలంగానే ఉండి ఉండేది. ఇదివరకు కొత్త ఢిల్లీలో అధికారం లోకి వచ్చిన కొత్తవారిని తెగ పొగిడిన ఆ వాణిజ్య వేత్తలకే ఈ సారి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టు అయింది. స్టాక్ మార్కెట్ కూడా ఇబ్బందులలో పడింది.

గతంలో నేను రాజాసాబ్‌ని కలిసినప్పుడు ఆయన తమ బడ్జెట్‌లో (గత సంవత్సరంది) అతి ముఖ్యమైన అంశం గురించి చెప్పారు. అదేమిటంటే స్టాక్ మార్కెట్ బ్రహ్మాండంగా ఉందని. జూద ప్రవృత్తి గల వారికి అది బాగానే ఉన్నది. కానీ స్టాక్ మార్కెట్‌లో పెరుగుదల వల్ల ఉపయోగం ఏమీ లేదని, ఆర్థిక వ్యవస్థ ఆరోగ్య ప్రదంగా ఉండటానికి అదేమీ దోహదం చెయ్యదని నేను ఆయనతో చెప్పాను. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఒత్తిడికి లోనవుతున్న ఈ తరుణంలో అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్ లన్నీ అలాగే ఉన్నాయని, ఒక్క భారత దేశంలోనే కాదని మనందరికీ తెలిసిన విషయమేనని ఉదాహరణలు ఇచ్చాను. మార్గరెట్ థాచర్ గారి బ్రిటన్‌లో కూడా ఇటువంటి పెరుగుదలే ఉంది. అందుకే అక్కడ షేర్ల విలువ గత మూడేళ్ళలో రెట్టింపు అయింది. అయినా తమ ఆర్థిక వ్యవస్థ మెరుగుగా ఉందని థాచర్ అనలేదు. ఎందుకంటే అక్కడ ముప్పయి లక్షల మంది కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. బొగ్గుగనులు, ఉక్కు కర్మాగారాలు క్రమంగా మూత పడుతున్నాయి.

రాజాసాబ్, ఆయన బృందం తాము విజయాన్ని సాధిస్తున్నా మనుకున్నట్లయితే మరి వారు ఒక్కసారి ఎందుకు వెనక్కి తగ్గినట్టు? వ్యాపారస్తులని తిరిగి ఇబ్బందులకి ఎందుకు గురి చేసినట్టు? బడ్జెట్ సమర్పించిన వారంలోపే షేర్ల విలువ పదిశాతం వరకూ పడిపోయింది. తమని ఏమార్చినట్టు వ్యాపారస్తులు భావించడమే దానికి కారణం. గత ఏడాది ప్రభుత్వం కుడి వైపుకి మొగ్గినట్టు, ఈ ఏడు ఎడమ వైపుకి మొగ్గుతున్నట్టు భ్రమ కల్పించాలను కున్నట్టు కనిపిస్తున్నది. వాస్తవానికి ప్రభుత్వం కుడి వైపుగానీ ఎడమ వైపు కానీ మొగ్గలేదు. ఈ బడ్జెట్ కొందరు పిరికి వాళ్ళు అప్పటి కప్పుడు తయారు చేసినటు వంటిది. రాజకీయ వ్యాపారానికి అనుగుణంగా వాళ్ళు ఎటుపడితే అటు మొగ్గుతూ ఉంటారు. ఏ ఎండకా గొడుగు పడుతూ ఉంటారు. ఒక రోజున వాళ్ళు ధరలు పెంచేస్తారు. దానివల్ల మిన్ను విరిగి మీద పడుతుందనుకుంటే వెంటనే కాళ్ళ బేరానికి వచ్చి తమ నెలవులలో తలదాచుకుంటారు. రాజీవ్ గాంధీ రాజకీయాలు ఆయన ఆర్థిక సూత్రాలలాగే పూర్తిగా మార్కెట్‌ని బట్టి మారుతూ ఉంటాయి. ఆయన దృష్టి అంతా వోట్ల మీదే ఉంటుంది.

విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రధానంగా చెప్పేదేమంటే తమ ప్రణాళికకి డబ్బు కావాలని. ఖజానాలో డబ్బు లేదు కాబట్టి ధరలు పెంచడం మినహా ఆయనకి మరో దారి లేదు. ఒక ఆర్థికమంత్రి నించి ఇలాంటి వాదనని ఎవరూ ఎదురు చూడరు. వచ్చే ఏడాది కేంద్రం పథకం కోసం ఆయన భారీ మొత్తాలని కేటాయించారు. అయితే ద్రవ్యోల్బణం ప్రభావం వల్ల పెరిగే ధరలని బట్టి దాని ఫలితం ఏమి కనిపించదు. మంత్రిగారు ధరలని పెంచకుండా ఈ కేటాయింపులు చేసి ఉండవలసింది. ఎందుకంటే వాస్తవంగా చూస్తే ఈ కేటాయింపులు గత ఏడాది మాదిరిగానే ఉన్నాయి. బహుశ మూడు సంవత్సరాల ముందర కంటే అవి తక్కువే ఉంటాయి ఈ మధ్య కాలంలో పెరిగిన ధరలని బట్టి చూస్తే. కానీ అదంత ముఖ్యమైన అంశం కాదు. పూర్తిగా పిరికితనానికి తోడు ఈ పరిపాలనలో ఉన్న మరో లక్షణం అబద్ధాలు ఆడే నేర్పు. రాజీవ్, ఆయన బృందం తెలివైనవారే కానీ సగం వారి అతి తెలివి కారణంగానే కష్టాలలో పడ్డారు. గతంలో ప్రభుత్వం, అంటే శ్రీమతి గాంధీది కాదు, జనతా ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసిందని, దాన్ని సరిదిద్దటానికి తాము భూమ్యాకాశాలని తలక్రిందులు చేస్తున్నామని వాళ్ళు ఒకటే చెపుతున్నారు. తప్పుడు లెక్కలని, తమకి తెలిసి కూడా, ఉదహరిస్తున్నారు. అసలు వాస్తవంగా ఒక ఏడాది మీరు చెడ్డదని చెప్పగలిగే తెలివి ఉంటే ముందు మీరు బాగా చేస్తున్నట్టు రుజావు చేసుకోవాలి. దానికి చేయవలసింది అస్థిరమైన అంకెల సగటు లెక్కలని తీసి అసలు తేడాలని కనుక్కోవాలి. అప్పుడే మీకు ఆర్థిక వ్యవస్థలో లోపం ఎక్కడున్నదన్న వాస్తవమైన అవగాహన ఏర్పడుతుంది.


ఆ విధంగా మీరు చేస్తే జనతాకి, రాజీవ్‌గాంధీకి మధ్య కాలంలో చెప్పుకోదగినదేమీ కనిపించదు. 1980 నించీ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడలేదు, క్షీణించనూలేదు. అభివృద్ధి రేట్లుకూడా అలాగే ఉన్నాయి. పారిశ్రామికంగా కొంత అభివృద్ధి కనిపిస్తున్నా అది తాత్కాలికమే ననిపిస్తున్నది. ధరల విషయంలో మెరుగుగా ఏమీలేదు. జనతా హయాంలో (మూడవ సంవత్సరం తప్ప) నిజంగానే ధరలు తగ్గాయి. 1979-1985 మధ్య కాలంలో ధరలు రెట్టింపు అయినాయి. నిపుణులని నియమించి అంకెల గారడి చేసి ధరలు తగ్గినట్టు చెప్పవచ్చు, టి. వి. లో బడ్జెట్ రోజున చూపించినట్టుగా తమాషాలు చెయ్యవచ్చు. కానీ మీరు ఎంత తెలివైనవారైనా నిజం అన్నది హత్యలాగే బయట పడక మానదు. ఎందుకంటే ప్రజలు మీ ఆటలని కనిపెట్టలేనంత మూర్ఖులుకారు కాబట్టి.

ఏది ఏమైనా జనతా ప్రభుత్వం తాను నమ్మిన నిర్ణయాలని ధైర్యంగా చేసింది. ఇప్పుడు కొత్తగా అధికారంలోకి వచ్చిన ఈ కుర్రకారుకంటే అదే నయం అని చెప్పవచ్చు. అసలు రాజీవ్, ఆయన బృందం నమ్మేది ఏమిటి? బహుశ సాంకేతిక విజ్ఞానం అయి వుండవచ్చు. మార్కోస్ దానినే నమ్మారు. షాకి చెందిన పాపా డాక్ కూడా అలాగే అనుకున్నారు. మనీలాలోని మార్కోస్ ప్రాసాదంలో అన్నీ అత్యాధునికమైన ఎలక్ట్రానిక్ సాధనాలే ఉన్నాయి. గత ఏడాది అమెరికా సంయుక్త రాష్ట్రాలనించి తిరిగి వచ్చినప్పుడు మన ప్రధాని కూడా అలాంటివే తమ వెంట తెచ్చుకుని 24 వేల రూపాయల సుంకం చెల్లించారు. పారిస్‌లో కంటే ఎక్కువ అత్తరులు ఇమెల్డా స్నానాల గదిలో ఉన్నాయి. కాని సాంకేతిక విజ్ఞానం ఒక్కటే దేశాన్ని కాపాడలేదు. మార్కోస్‌ని కూడా అది రక్షించలేకపోయింది. ఈ దేశానికి కావలసింది సమైక్యత, సత్యం, అది ఎంత చేదుగా ఉన్నా దానికి కట్టుబడి ఉండగల సత్తా. అంకెలని తారుమారు చెయ్యడం అనేది చాలా తెలివైన పనే కావచ్చు. కానీ అది ఎంతో దూరం మిమ్మల్ని తీసుకు వెళ్ళలేదు. శ్రీమతి గాంధీ దానిని తెలుసుకునేటప్పటికే బాగా ఆలస్యం అయిపోయింది. ఎప్పుడూ అది మీ రనుకున్న దానికన్నా ఆలస్యం అవుతూనే ఉంటుంది. □

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి



ఓరియంట్
వినండి
మా ఘనత–
అనేకులనోట.
ORIENT
"మనం ఓరియంట్ ఫ్యాన్ కొనడానికి కారణం దాన్నే మా ఫాదర్ కూడా కొనడం."
"మన ఫ్యాన్ మా ఆవిడ బుర్రని చల్లగా వుంచుతుంది. దాంతోబాటే ఎలక్ట్రిక్ బిల్లునీ తక్కువ చేస్తుంది."
ఓరియంట్ ఫ్యాన్‌లలో వోల్టేజి హెచ్చు తగ్గులను తట్టుకుంటూనే తక్కువ విద్యుత్ ఖర్చు అయేలా చూసేలా కంప్యూటర్ డిజైన్ చేయబడిన మోటార్ వుంది. ఏమాత్రం సవ్వడి లేకుండా గ్యారంటీగా తిరిగేందుకు ప్రత్యేకమైన బాల్ బేరింగులున్నాయి. వీటిలో మరింత గాలి నిచ్చేందుకుగాను ఏరోడైనమికల్లీ బ్యాలెన్స్‌డ్ బ్లేడ్‌లు. ఎలక్ట్రో స్టాటిక్ పెయింట్ ఫినిష్ మరియు సొగసైన డిజైన్. అంతేగాక ఫ్యాన్‌లు అస్టే బరువు లేకుండాను తుప్పు పట్టకుండాను వుంచేందుకు డై-కాస్ట్ అల్యూమినియమ్ బాడీ మరియు బ్లేడ్‌లు గలవి ఇవి.
ఓరియంట్ ఫ్యాన్‌లు-సాటిలేని శ్రేణిలో మోడల్స్. రకరకాల సైజులలో ఎలాంటి అలంకరణకైనా సరిపడే ఛాయలలో. ఓరియంటల్ సీలింగ్, టేబుల్ మరియు పెడస్టల్ ఫ్యాన్‌లు.
"ఖూబ్ బోలో! ఒకే ఫ్యాన్‌లో రెండు బాల్ బేరింగులు దొరికాయండి."
"బల్లే, బల్లే! ఓరియంట్ గొప్ప స్పీడ్‌గా తిరుగుతుంది. అయితేనేం చప్పుడేం వుండదు."
"మా ఫ్యాన్ గొప్ప గుడ్ లుకింగ్ ఫ్యాన్, ఓరియంట్ గదా అది."
"యు! నో! మా స్టాఫ్ హాయిగా పనిచేస్తారు. ఈ ఓరియంట్ లాగే."
ORIENT
ఓరియంట్
లోపల, బయటకూడా...
సాటిలేని నిర్మాణం.


"నమస్కారం!
రండి.... కూర్చోండి!" అంది
అన్నపూర్ణ ఒక పాత
కుర్చీ చూపుతూ.

కొత్త సీరియల్ ప్రారంభం!

బలి కోరిన ప్రేమ

ఎం.డి. సౌజన్య



"పర్వాలేదమ్మా!" అంది ఆ మధ్యవయస్కురాలు కూర్చో-కుండానే.

ఆ మధ్య వయస్కురాలు కట్టిన కాష్మీర్ పట్టుచీరె, పది బంగారం గాజులు, బంగారు రంగు కళ్ళజోడు, చేతికి హేండ్‌బాగ్, ఆమె దిగిన ఇంపాలాకారు... ఆమె కోటీశ్వరురాలని చెప్పకుండానే తెలుస్తోంది.

"ఏమ్మా! నేను చెప్పిన విషయం ఆలోచించావా?" అడిగింది ఆ కోటీశ్వరురాలు.

అన్నపూర్ణ ఆమెవేపు అసహాయంగా చూసింది!

బలికోరిన ప్రేమ

"నేను.... జీవితంలో .... ఇక నటించకూడదని ఒక నిర్ణయం తీసుకున్నాను! ంత మనసును సమాధాన పరచుకుందామనుకున్నా.... నా నిర్ణయాన్ని ూర్చుకోలేక పోతున్నాను! పోనీ.... మీరు మరొకరికి ఈ అవకాశం ఎందుకని ల్పించకూడదు?" అడిగింది అన్నపూర్ణ.

"ఈ అవకాశం.... మామూలు సందర్భాల్లో అయితే ఇంతగా ఁలోచించనమ్మా! కాని.... ఇది నా బిడ్డ జీవన్మరణ సమస్య! నా బిడ్డను ఇక నేను ాపాడుకోలేక పోతే.... వాడితో నే మా వంశం క్షీణించి పోతుంది! అందుకే.... ఒక న్న తల్లిగా నిన్ను అర్ధిస్తున్నాను....! నా బిడ్డ ప్రాణం కాపాడమ్మా! ఇది ్టేజీమీద ఒక నటిగా నువ్వు నటించటం కాదు! అదే అయితే ఏ నటయినా ఆ పని ేయగలదు!! కాని.... నీ మంచితనం.... నీ నిజాయితీ.... నీ కార్యదీక్ష తెలిసిన ాన్ని కావటం వల్ల నిన్నే.... ఈ పుణ్యం కట్టుకో మంటున్నానమ్మా!" అంది ర్థిస్తున్నట్టు.

అన్నపూర్ణ మనసు డోలాయమాన స్థితిలో పడిపోయింది!

స్టేజీ ఎక్కి మేకప్‌తో నటించక పోయినా ఆ కోటీశ్వరురాలు కోరుతున్న పని, టనకు సంబంధించినదే!

అందుకే ఆమె రెండుసార్లు వచ్చి బ్రతిమాలినా అన్నపూర్ణ ఆమె ుభ్యర్థనను వొప్పుకోలేక పోతోంది. ఆ రోజు.... ఆ సంఘటన జరగకుండా వుంది ంటే అన్నపూర్ణ ఈ రోజు.... ఈ అభ్యర్థనను ఎప్పుడో వొప్పుకొని వుండి ుండేది!

★ ★ ★ ★

ఆ రోజు.... ఆ రోజు....

అన్నపూర్ణ.... ఆగిపోయిన ఒక నాటకానికి రిహార్సల్‌కు వెళ్ళవలసి వుంది!

అసలా నాటకం మళ్ళీ రిహార్సల్సు జరుగుతుందనుకోలేదు అన్నపూర్ణ!! ాని పరిషత్తు పోటీకి అది సిద్ధమైంది! అన్ని నాటకాలకి మల్లే.... ఆర్థిక ుబ్బందుల సుడిగుండంలో ఆ నాటకం చిక్కుకుంది!

అందుకే ఆ నాటకం ఇక ప్రదర్శనకు నోచుకోదని అనుకుంది అన్నపూర్ణ!

ఆ నాటకం నటుడు, డైరెక్టరూ, రచయిత మురళీధర్ ఎప్పుడూ ున్నపూర్ణకు పారితోషికం ఆలస్యం చేసి ఎరగడు!

అలాంటిది.... రెండు రిహార్సల్సుకు అన్నపూర్ణ హాజరైనా అన్నపూర్ణకు ారితోషికం ముట్టలేదు!

కాని ఆ విషయం అన్నపూర్ణ పెద్దగా పట్టించుకోలేదు! మురళీధర్ తక్కిన ాటక సమాజాల డైరెక్టర్‌ల వంటివాడు కాదు!

అతను నాటకంలో నటీమణుల పట్ల ఎప్పుడూ చులకనభావనతో ువర్తించ లేదు.

అందరినీ "అమ్మా...." అమ్మా...." అనే పలకరించేవాడు. ఎంతో గౌరవంగా.... మర్యాదగా చూచేవాడు. వొప్పుకున్న పారితోషికం ముందుగానే పువ్వుల్లో పెట్టి ఇచ్చేవాడు. అతను డబ్బు విషయం ఎత్తకపోవటం ఆశ్చర్యం కలిగించింది. అయినా.... అన్నపూర్ణ తన పారితోషిక విషయం ప్రస్తావించ లేదు!!

తరువాత మరో నటుడు చెప్పగా తెలిసింది.... మురళీధర్ భార్యకు ఆ మధ్య బాగా జబ్బు చేసింది. ఆమె వైద్యానికి చేతిలో డబ్బులేక ఉన్న పాత పూరిల్లు ఒకటి అమ్మేశాడట! అంతకుముందున్న నాలుగెకరాల పొలం, నాటకాలు- పరిషత్తులు- పోటీ నాటకాలు- అంటూ పూర్తిగా హరించి పోయిందట!

అంత డబ్బు ఖర్చు పెట్టినా.... మురళీధర్ భార్య ఆరోగ్యం కుదుటపడ లేదట!

ఆ రోజు ఆఖరి రిహార్సల్సుకి వెళ్ళినప్పుడు అన్నపూర్ణను, మురళీధరే బస్‌స్టాండ్‌లో రిసీవ్ చేసుకోడానికి వచ్చాడు! ఆ రోజు రాత్రికే నాటక ప్రదర్శన! అన్నపూర్ణ బస్‌స్టాండ్ నుంచి రుద్రపురం నడచివస్తానన్నా ఆమె మాట వినకుండా, "రెండు మైళ్ళెక్కడ నడుస్తారు!? ఉండండి గుఱ్ఱపు బండి మాట్లాడుతాను!" అంటూ గుఱ్ఱపు బండి మాట్లాడాడు.

ఒకే గుఱ్ఱపు బండి ఉండటం వల్ల గుఱ్ఱపుబండివాడు అయిదు రూపాయలు బాడిగ అడిగాడు! అయినా మురళీధర్ సంచయించకుండా బండి మాట్లాడాడు! బండి బయలు దేరింది!

మిట్ట పల్లాలుగా ఉండే కొండ ప్రాంతం కావటంచేత మురళీధర్ బండి ప్రక్కనే దిగి నడుస్తున్నాడు.

అలా కొంతదూరం నడవగానే "అన్నపూర్ణగారూ....!! ఈసారి మీ పారితోషికం కాస్త ఆలస్యమైంది!! దయచేసి ఇది తీసుకోండి!!.... ఇప్పటికి ఇంతకంటే ఇచ్చే పరిస్థితిలో లేను!" అన్నాడు ఒక చిన్న కాగితం పొట్లాం అన్నపూర్ణ చేతిలో పడవేసి.

అందులో డబ్బుండి వుంటుందని అన్నపూర్ణ అనుకుంది!

ఎందుకో అతని ముందు ఆ పొట్లాం విప్పి అందులో ఎంతుందో చూడటం సభ్యత కాదనుకుంది ఆమె! ఎత్తుగా వున్న దిబ్బలాంటి రోడ్డెక్కలేక రొప్పుతున్న బండి గుఱ్ఱాన్ని బండివాడు కంచీతో కొట్టి అదిలిస్తున్నాడు.

అయినా గుఱ్ఱం లాగలేక లాగుతోంది బండి!


మురళీధర్ బండిని వెనకనుంచి నెట్టడం ప్రారంభించాడు తన బలమంతా చేతుల్లోకి తెచ్చుకుని.

అతని ప్రయత్నం వల్లనే బండి ఆమాత్రమన్నా కదులుతోంది!

అన్నపూర్ణకు అతన్ని చూస్తే జాలితో బాధవేసింది.

"ఈ నాటకాల పిచ్చేమిటో..... ఇల్లూ వల్లూ గుల్లయినా వదలదు!! రాజకీయాల్లో దిగినవాడు.... రంగు ముఖానికి పూసుకున్న వాడు... బాగుపడింది లేదు!" అనే మాటలు గుర్తు చేసుకుంది అన్నపూర్ణ.

ముఖం మీద చెమట పడుతోంది మురళీధర్‌కి! అయినా అతను బండి నెడుతూనే వున్నాడు బలంగా. అప్పటికే అతను బండి చాలా దూరం నెట్టాడు. నీరసంగా.... అతను రొప్పుతున్నాడు బండి నెట్టలేక! అతని ముఖాన బాగా




కొన్ని క్షణాలు
టిక్ టిక్ మంటూ
కలకాలము
లయదప్పని కవితా
నాదాలను పలికిస్తుంటాయి
QUARTZ
MON 18
MON 18
hmt
గడియారాలు
హేండ్ వౌండ్ • ఆటోమాటిక్
క్వార్ట్జ్
దేశానికి సమయ నిర్ణేతలు

బలికోరిన ప్రేమ

చెమట పట్టింది!

అతను ఎందుకో ఆ రోజు బాగా నీరసంగా వున్నట్టు స్పష్టంగా ఆమెకు తెలుస్తూనేవుంది.

అతనలా కష్టపడుతుంటే మహారాణిలా తను బండిలో కూర్చొని వుండటానికి ఆమె మనసొప్పక "ఉండండి నేను బండి దిగుతాను!" అంది బండి దిగే ప్రయత్నంలో.

మురళీధర్ ఆమెను వారిస్తూ "మీరు మరీ టైర్ అయిపోతే ఎలా? పగలంతా రిహార్సలు..... మళ్ళీ రాత్రికి నాటకం...... !! ప్లీజ్ కూర్చోండి పర్వాలేదు!! " అన్నాడు మురళీధర్, ఆమెను వారిస్తూ.

అయినా అన్నపూర్ణ అతనిని వారిస్తూ అతని చెయ్యి అడ్డం తొలగించే ప్రయత్నంలో అతని చేయి పట్టుకుంది!

అంతే! షాక్ తగిలినట్టు "ఇదేమిటి మీకు ..... చాలా హైటెంపరేచర్ వుందే?" అంది కంగారుగా.

"అది వారం.... నుంచి అలాగే వుంది లెండి! మీరెందుకు బండి దిగారు?" అన్నాడు, అతను బాధగా.

అన్నపూర్ణ అతని వైపు భయంగా చూసింది.

"వారం నుంచి జ్వరంగా వుంటే.... మరి ... డాక్టర్ దగ్గర చూపించలేదా?" అడిగింది అన్నపూర్ణ.

సమాధానంగా మురళీధర్ నవ్వాడు.

"మీరు చాలా నీరసంగా వున్నారు! ఇంత జ్వరంతో ఈ నాటక పోటీల్లో పాల్గొనకపోతే ఏం?" అంది అన్నపూర్ణ బాధగా.

ఆమె సానుభూతికి మురళీధర్ ఆమె వేపు గౌరవంగా చూస్తూ "ఆ నాటకాల పిచ్చే నన్ను ఇంకా బ్రతికేట్టు చేస్తోంది! నా నిరుద్యోగాన్ని..... నా కుటుంబ పరిస్థితుల్ని, నా ఆర్థిక ఇబ్బందుల్ని .... కనీసం ఈ నాటకాల పిచ్చిలో పడి మరచిపోతున్నాను. ఈ వ్యాపకం నావంటి వాడికి తగదని.... ఈ పిచ్చి నుంచి నేను బయట పడలేనని.... ఈ పిచ్చి వ్యాపకం వల్లనే నా యీతిబాధలు.... ఆ కాస్సేపు స్టేజి మీద ఉన్నప్పుడైనా మరచి పోగలుగుతున్నానని నాకు తెలుసు. ఒక సురాపానం– ఒక ధూమపానం– ఒక నల్లమందు ఎలాంటి వ్యసనాలో .... వాటికి అలవాటు పడ్డ వాళ్ళు ఆ వ్యసనాల నుంచి ఎలా బయటపడలేరో.... ఈ నాటకాల పిచ్చి అంతే" అన్నాడు మురళీధర్.

అలా వాళ్ళు ఆ గతుకుల రోడ్డుమీద చాలా దూరం మాట్లాడుకుంటూ నడిచారు!

ఇంతలో ఆ రోడ్డు మీద ఎదురుగా ఓ ఆడమనిషి పరిగెత్తుకొస్తున్నట్టు వస్తూ మురళీధర్‌ను చూసి "ఒరే మురళీ!!.... నువ్విక్కడ ఉన్నావా?.... అక్కడ మీ ఆవిడకు కాన్పు కాక.... రక్తస్రావం అధికమై చావు బ్రతుకుల్లో వుంది!! ఏం చేద్దాం?" అంది వగరుస్తూ.



ఇటీవల విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ఫిలిం టాలెంట్స్ అకాడెమి వారు నిర్వహించిన అందాల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కీర్తిసింగ్‌ను కిరీటంతో సత్కరిస్తున్న శ్రీ భీర్‌సింగ్.

(ఫొటో : ఎం. ఎ. మోహన్‌రావు)

మురళీధర్ ఆ మాటలతో కలవర పడిపోయి "పార్వతికి అప్పుడే కాన్పు కాదని.... యింకా కొన్ని రోజులు పట్టవచ్చని లేడీ డాక్టర్ చెప్పింది కదా అత్తా!?" అన్నాడు అతను. ఎంత అణచుకుందామనుకున్నా అతని కంఠంలో భయం, కంగారు ధ్వనించాయి.

"ఔనురా మురళీ!! నేనూ అలాగే అనుకున్నాను!! కాని.... కాన్పు యింత త్వరగా ఇలా వస్తుందనుకో లేదు!" అంది, ఆమె అసహాయంగా.

"అయితే ముందు ఈ బండిలో మీరెళ్ళి ఆమెను టౌనులోని ఏదైనా మంచి ఆసుపత్రికి తీసికెళ్ళండి," అంది అన్నపూర్ణ తనకు తోచిన సలహా యిస్తూ.

కాని మురళీధర్ వెంటనే ఏం చేయటానికి తోచక ఒక క్షణం..... ఏదో బాధపడుతూ ఆలోచిస్తున్నట్టు నిలబడిపోయి "అత్తా .... మంత్రసాని మంగమ్మను పిలవలేదా?" అడిగాడు మురళీధర్.

"పిలిచానురా! ఆమే– కాన్పు కావటం కష్టం..... ఆపరేషన్ అవసరం అవచ్చు!! పట్నానికి తీసి కెళ్ళమని చెప్పింది" అత్తయ్య అసహాయంగా, అన్నది.

మురళీధర్ ఇంకా ఏదో ఆలోచిస్తున్నట్టు నిలబడటంతో, అతని దగ్గర సమయానికి డబ్బు లేదేమో! అందుకే సంశయిస్తున్నాడనుకున్న అన్నపూర్ణ: "ఇదిగో ఇందాక మీ రిచ్చిన పైకం.... ! ముందు ఈ డబ్బు వాడండి"! అంది, అన్నపూర్ణ అతనిచ్చిన పొట్లాం అతనికే అందిస్తూ.

అయితే, ఆమె ఊహకు భిన్నంగా అతను ఆ పొట్లాన్ని తిరస్కరించి "ఉంచండి వస్తాను!! మీ రెళ్ళి పరిషత్ పోటీలవాళ్ళు ఇచ్చిన రూములో రిహార్సల్స్ చేస్తుండండి..... నేను వీలైనంత త్వరలో వస్తాను!!.... రిహార్సలులో నా బదులు ప్రామ్టింగ్ చెప్పే అతనిని డమ్మీగా పెట్టి రిహార్సల్సు నేనున్నట్టే కానివ్వండి.... ! ఈ యేడైనా మన గురజాడ కళానిలయానికి ప్రథమ బహుమతి రావాలి!" అన్నాడు. ఆయన పట్టుదలను , దృఢసంకల్పాన్ని మాటల్లో ప్రతిధ్వనింప జేస్తూ.

అన్నపూర్ణకు పరిషత్ పోటీలు జరిగే హైస్కూలు తెలుసు!

ఆమె అటు నడిచింది. గుఱ్ఱపు బండిలో మురళీధర్ –ఆమె అత్తయ్య వెళ్ళారు.

సహజంగా చివరి రోజు పరిషత్తు నాటక పోటీలలో వుండే గందరగోళం అక్కడా కనిపించింది.

మురళీధర్ నటించే 'ఇల్లాలు' నాటకం, ఆ పరిషత్తులో వచ్చిన తక్కిన నాటకాలలో గట్టిగా పోటీకి నిలిచే నాటకం అని, అందరూ అనుకుంటోన్నదే!

'ఇల్లాలు' నాటకం దానికి తగ్గట్టు – అప్పటికే అనేక పరిషత్తుల్లో ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటుడు, ఉత్తమ రచన, ఉత్తమ దర్శకత్వం– లాంటి అన్ని ప్రథమ బహుమతులు పొంది, రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించి వుంది.

ఈ నాటకానికి పోటీగా 'ఆడది' – 'సుడిగాలి' – అనే మరో రెండు నాటకాలు కొత్త విధమైన రంగస్థల టెక్నిక్‌తో హిట్ అయి, అవీ పోటీకి వచ్చివున్నాయ్!

నిరుడంతా పై మూడు నాటకాలే అన్ని పరిషత్తుల్లో ఎక్కువగా పోటీ పడ్డాయ్!!

మురళీధర్ స్వగ్రామమైన రుద్రపురంలో జరిగే 'బళ్ళారి రాఘవ మెమోరియల్, పరిషత్తులో ఈ సారి మళ్ళీ .... అన్ని ప్రథమ బహుమతులు పొందాలని మురళీధర్ పట్టుదలగా ఉన్నాడు.

మురళీధర్ స్వగ్రామంలో అతనికి శృంగభంగం చేయాలని 'ఆడది'– 'సుడిగాలి' నాటక బృందాల వాళ్ళు 'నువ్వా– నేనా' అన్నట్టు పోటీ పడుతున్నారు.

అందుకే మురళీధర్ దాన్ని ప్రిస్టేజీగా తీసుకున్నాడు.

కాని అతనికి మొదటి నుంచీ వాతావరణం , పరిస్థితులు అనుకూలించ లేదు!!

అతని భార్య అనారోగ్యం, ఆర్థిక యిబ్బందుల వల్ల మురళీధర్ ఈ పరిషత్తు పోటీల ముందు తన నాటకాన్ని తగిన విధంగా ఇంకా ఎక్కువగా

రిహార్సల్సు జరపలేక పోయాడు. అయినా యిది వరకు అనేక పరిషత్తుల్లో నటించి వున్న టీమ్ కావటం చేత అతను అధైర్య పడలేదు.

మొదటి నుంచి చాలా ఏళ్ళుగా మురళీధర్ నాటక బృందంలో వున్న నటి కావటం చేత మురళీధర్ మీదున్న సదభిప్రాయంతో, అన్నపూర్ణ అనేక సార్లు సహకరించింది.

ప్రతిసారి పరిషత్తులో నగదు బహుమతి రాగానే ముందు అన్నపూర్ణ పారితోషికం అయిదొందలు ఇచ్చి తక్కిన డబ్బు మిగిలిన వాళ్ళకిచ్చే వాడు- మురళీధర్.

అయితే పరిషత్తు పోటీల్లో వచ్చే పారితోషికాలు, నగదు బహుమతులు , షీల్డులు- అన్నీ కలిపినా- ఆ నాటకం ప్రదర్శించటానికి ఆ నాటక బృందం పెట్టే ఖర్చులో పదో వంతు వుండదు!

అయినా నాటక బృందాలకి అదొక సరదా!!

ఆంధ్ర ఔత్సాహిక నాటక రంగం ఆవిధంగా వుంది!!

ఎంతో నష్టపడి కష్టపడి, ఎంతో డబ్బు తగలేసి, ఇల్లూ వల్లూ గుల్లయి, ఆరోగ్యాలు చెడి, ఆ నాటకరంగం మీద వుండే పిచ్చితో అలాగే ఇంకా ఔత్సాహిక నాటక రంగాన్ని బ్రతికిస్తున్నారు నటులు.

ఇలా ఆలోచిస్తూ నాటక పరిషత్తు జరుగుతున్న హైస్కూలుకు చేరింది అన్నపూర్ణ

ఎప్పుడు ప్రామ్‌టింగ్ ఇవ్వాల్సిన అవసరం వస్తుందో నని వుండే రత్నగిరి అనే నటుడు- మురళీధర్ స్థానంలో డమ్మీగా నటిస్తూ రిహార్సల్సు పూర్తి చేశారు.

అతనికి దాదాపుగా అందరి పోర్షన్లూ కంఠతా వచ్చు!

అనేక నెలల పాటు అనేక పరిషత్తుల్లో నటించి వుండటం చేత అతను మురళీధర్‌ను అనుకరిస్తూ నటించి- మురళీధర్ లేని లోటును పూరించాడు.

అన్నపూర్ణ రిహార్సల్సు చేస్తున్నదన్న మాటే గాని మురళీధర్ భార్య పార్వతి పరిస్థితి ఎలా వున్నదో నని ఒక ప్రక్క ఆందోళన చెందుతూనే వుంది.

రిహార్సల్సు కాగానే "మురళీధర్ గారి భార్య పరిస్థితి ఎలా వుందో కాస్త కనుక్కురండి రత్నగిరి గారూ?.... అంది అన్నపూర్ణ.

రాత్రి నాటక ప్రదర్శనకు చాలా వ్యవధి వుండటంతో మరోసారి రిహార్సల్సు వేశారు మురళీధర్ బృందం వాళ్ళు.

మురళీధర్ భార్య పరిస్థితి కనుక్కోవటానికి వెళ్ళిన రత్నగిరి తిరిగి సాయంత్రం చీకటి పడుతుండగా వచ్చి, "బహుశా మురళీధర్ గారు నాటకంలో నటించటానికి రాక పోవచ్చు! మురళీధర్ గారి భార్య పరిస్థితి చాలా ఆందోళనకరంగానే వుంది. ఇప్పటికి మూడు బాటిళ్ళ రక్తం ఎక్కించారు..... ! ఆపరేషన్ పెద్దదే చేయవలసి వచ్చింది!!.... లోపల మగపిల్లవాడు చనిపోయి వున్నాడు..... ! ఇంత వరకు తల్లికి స్పృహ రాలేదు!" అంటూ బాధగా చెప్పాడు.

ఆ మాటలు వింటూనే అన్నపూర్ణ నవనాడులూ కృంగిపోయాయి.

"అయితే నాటకం...!?" అంది అన్నపూర్ణ సందిగ్ధంగా.

"అందరినీ మేకప్ చేసుకుని సిద్ధంగా వుండమన్నారు మురళీధర్‌గారు!! బహుశా ఆయన పోర్షను నేను వేయాల్సి వస్తుందేమో...!!" అన్నాడు రత్నగిరి. రిహార్సల్సులో డమ్మీగా అయితే, పోర్షను బాగా వచ్చు కాబట్టి సరిపోయింది... కాని స్టేజి మీద... మేకప్పుతో అంత బరువైన పాత్రను... నాటకం చివర క్లయిమాక్సులో... పిచ్చెక్కి బిగ్గరగా నవ్వుతూ..... అందులోనూ నవ్వే దృశ్యం...!!

మైగాడ్... అది మురళీధర్ తప్ప మరొకరు నటించగలరా?... అందులో... చిన్న చిన్న కామెడీ రోల్సు వేసే... రత్నగిరి వేసి... పైగా పేమా పేమీలు నటిస్తున్న.... అంత గొప్ప పరిషత్తులోనా? అబ్సర్డ్! అనుకుంది అన్నపూర్ణ. కాని ఆ మాట తను పైకి అనలేదు... అనకూడదు కూడా! పైగా... ముఖ్యపాత్రధారి, డైరెక్టర్, రచయిత అయిన మురళీధర్ నటించటం లేదంటే... ఈ విషయం తక్కిన పోటీల వాళ్ళకు తెలిస్తే... వాళ్ళు మరింత విజృంభించినా విజృంభించవచ్చు!

అనుకున్నట్టుగా ఇల్లాలు నాటక బృందం వాళ్ళు మేకప్ వేసుకుని సిద్ధమయ్యారు.

మురళీధర్ స్థానంలో రత్నగిరి హీరో పోర్షన్ యాక్ట్ జేయటానికి మేకప్

ఐక్యత

ఐక్య తన్నదిలేక అసమర్ధమౌజాతి
దేశప్రగతికి చేటు- నగుబాటులొ ఖ్యాతి!

ఒకజాతి పక్షులు ఒకచోట చేరుతవి
ఒకగూటి గువ్వలు ఒక నీతి నిలుపుతవి
ఒకపేట మనుషులు ఒక త్రాట నిలువరు!
ఒక వీటి సోదరులు ఒక మాట నిలుపరు!

కులమతమ్ముల పేర, కలిమిలేముల పేర
ఒండొరులు దూరమై, ఇల బ్రతుకు భారమై-
మనసు మనసుకు పొరలు, మనిషి మనిషికి తెరలు
మానవత నెరుగనివి ఏ నవత లేమిచ్చు?

ఒక మనిషి నొకమనిషి మనిషిగా చూడగా
నేర్వజాలని జాతి ఇలను మానవులేన?
ఓర్వజాలని జాతి ఒక్క మానవులేన?
అన్న ప్రశ్నేమిగులు, అది విన్న యెదపగులు!

— మేకా సుధాకరరావు

అయ్యాడు.

ఇంకో అరగంటలో నాటక ప్రదర్శన వుందనగా నటీనటుల పేర్లు- వాళ్ళు ధరించే పాత్రల పేర్లు వ్రాసిన కాపీలు ఇచ్చే టైం అయింది.

అన్నపూర్ణకు మురళీధర్ భార్యకెలా వుందోనన్న ఆందోళన ఒక ప్రక్క, రత్నగిరి ప్రక్కన పరిషత్తు పోటీలో నటించాల్సి వచ్చిందన్న బాధ మరో ప్రక్క మనసును తొలుస్తోంది! పేర్లు లిస్టు వ్రాస్తున్నారు.

అయినా పళ్ళ బిగువున, తన భావాలు ఏవీ బయటపడకుండా గంభీరంగా వుంది, అన్నపూర్ణ!!

అంతలో ఉరమని పిడుగులా వచ్చిపడ్డాడు మురళీధర్.

"ఎలా ఉంది మీ మిసెస్‌కి?!... అడిగింది అన్నపూర్ణ కంగారుగా

"నో ఎవ్వరి థింక్ ఈజ్ ఆల్ రైట్!" అన్నాడు మురళీధర్, తన మేకప్ తనే చేసుకోడానికి ముఖం సబ్బుతో కడుక్కోవటానికి ఉపక్రమిస్తూ.

పది నిముషాలలో మేకప్ పూర్తయింది.

అన్నపూర్ణ మనసు మురళీధర్ రాకతో కుదుట పడింది. ప్రైజ్ ఒక్కటి కూడా రాదేమోననుకుంది అంతవరకు.

మురళీధర్ మళ్ళీ విజృంభిస్తాడు!! నాటకం ప్రారంభమైంది!! నాటక ప్రదర్శన రోజున రిహార్సల్సు లేకపోయినా అతని నటనలో ఏ మార్పూ లేదు. .!!

నాటకం ప్రతి సీను మధ్యా అతను దప్పికతో నీళ్ళు తాగుతుండటాన్నిబట్టి అతని జ్వర విషయం గుర్తొచ్చింది, అన్నపూర్ణకు!

నాటకం మామూలుకంటే ఎంతో పట్టుగా నడుస్తోంది. తన పాత్రలో లీనమైన మురళీధర్ చాలా అద్భుతంగా తన పాత్ర పోషణ చేస్తున్నాడు.

ప్రతి సంభాషణ ఎంతో అనుభూతితో, ప్రతి కదలికలో ఎంతో భావాన్ని పలికిస్తున్నాడు మురళీధర్. మురళీధర్ భార్యగా నాటకంలో అన్నపూర్ణ కూడా అతని స్థాయికి చేరే విధంగా నటిస్తోంది.

అలా చేయకపోతే ఆమె పాత్ర, తేలిపోతుందేమోనని ఆమె భయం.

అంత వరకు ఏ పరిషత్తులో అంత బాగా నటించలేదని తోటి నటులు ప్రతి సీను కాగానే అన్నపూర్ణను మెచ్చుకుంటున్నారు! ప్రేక్షకులు చప్పట్లు కొట్టి అభినందిస్తున్నారు. ఆమెను గొప్పగా ఆరాధిస్తున్నారు. నాటక కథలో

బలికోరిన ప్రేమ

క్లయిమాక్స్ సీను వచ్చింది

యుద్ధ రంగం నుంచి వచ్చిన హీరో క్షతగాత్రుడై చాలా ఏళ్ళ తరువాత ఇంటికి వస్తే అప్పుడే అతని భార్య జబ్బు చేసి చనిపోయి వుంటుంది"

ఆమె కోసం అతను ఖరీదైన చీరె తెచ్చాడు!

బంగారు గాజులు తెచ్చాడు!

పగిలిన గుండెతో అవి ఆమె అంతిమ యాత్రలో అలంకరింపచేసి, ఆమె అంత్యక్రియలు పూర్తి చేసి ఇంటికి వస్తాడు నాటకంలో వాస్తవికత కోసం-అంత్య క్రియలు పూర్తి చేసిన హీరో తలమీద నీళ్ళు కారుతుండగా తడిబట్టలతో స్టేజీ మీదకు రావాలి" అదీ దృశ్యం!!!

అప్పటికే వారం రోజులుగా జ్వరతో బాధపడుతున్న మురళీధర్ అన్నపూర్ణ వారిస్తున్నా ఆమె మాటలు వినకుండా పెద్ద కుండెడు నీళ్ళు తల మీద కుమ్మరించుకుని, తడిబట్టలతో స్టేజీ మీదకు వచ్చాడు

క్లయిమాక్స్ సీన్‌లో - తమ గత కాలపు పేదరికాన్ని భరింపలేక చివరికి తను ఎలా మిలిటరీలో చేరింది. ఎంత కష్టపడి ఒక్కో ప్రమోషను పొంది, డబ్బు పొదుపు చేసి కూడబెట్టి భార్య కోసం ఖరీదైన బట్టలు, నగలు తెస్తే చివరికి ఆమె శాశ్వతంగా ఈ లోకాన్నే విడవటంతో గుండె బద్దలై పిచ్చెక్కి.. అరుస్తూ ఒక స్వగతం చెప్పి, గుండెపోటు వచ్చి నేలకొరిగిపోయి కింద పడి గిలగిల తన్నుకుని చనిపోవాలి!

అప్పుడు తెరపడుతుంది"


ఈ క్లయిమాక్స్ దృశ్యమే నాటకానికి ప్రాణం!!!

నాటకంలో అంత వరకు నడచిన మూడు దృశ్యాలు ఒక ఎత్తు ఆ చివరి క్లయిమాక్స్ దృశ్యం ఒక్కటీ ఒక ఎత్తు!! అందుకే మురళీధర్ వాస్తవికత ఉట్టి పడేట్టుగా ఆ దృశ్యాన్ని రక్తి కట్టించటానికి నిజంగానే తల మీద చన్నీళ్ళు కుమ్మరించుకుని తడిబట్టలతో ఆ క్లయిమాక్సు దృశ్యం నటిస్తున్నాడు!

ప్రేక్షకులంతా కంట తడి పెడుతున్నారు అతని భావానుభూతికి తదాత్మ్యత చెంది!

కొందరు ఆడవాళ్ళు పైకి వెక్కి వెక్కి ఏడుస్తున్నారు!

చివరి డైలాగ్ చెబుతూ పిచ్చెక్కినట్టు అరుస్తూ ఏడ్చి అందులోనే నవ్వుతూ గుండె పోటు వచ్చినట్టు పడిపోయిన మురళీధర్ కాస్సేపు గిలగిల తన్నుకోవటం- లైట్లు ఆరటం, తెర వాలటం- ప్రేక్షకులు హాలు దద్దరిల్లేట్టు చప్పట్లు చరచటం- జడ్జీలు కూడా తాము జడ్జీలమనే విషయం మరచిపోయి ప్రేక్షకుల్లో కలసిపోయి చప్పట్లు చరచటం పరిషత్ కార్యకర్తలకే ఆశ్చర్యం కలిగించింది



తరువాత లైట్లు వేశాక ప్రేక్షకుల్లో చాలా మంది స్టేజీ ముందుకు పరిగెత్తుకొచ్చారు- మురళీధర్‌ను అభినందించటానికి!

వాళ్ళను అదుపు చేయటానికి కార్యకర్తలు, వాలంటీర్లు ఎంతో గట్టి ప్రయత్నం చేయాల్సివచ్చింది

పోలీసులూ రంగంలోకి దిగితేనేకాని ప్రేక్షకులు అదుపు కాలేదు

మురళీధర్ పాత్రధారికి ఉత్తమనటుడు బహుమతి, 'ఇల్లాలు" నాటకానికి, ఉత్తమ ప్రదర్శన బహుమతి ఖాయమని అప్పుడే పోటీ నాటక బృందాలవాళ్ళు గట్టిగా అనుకోసాగారు.

కాని స్టేజీమీద పడిపోయిన మురళీధర్ స్టేజీమీద నుంచి లేవనే లేదు

అలా అతను అంతసేపు ఎందుకున్నాడో ఎవరూ పట్టించుకోనే లేదు

రెండవ నాటకం వేయాల్సిన బృందం వాళ్ళు రంగాలంకరణకు సంబంధించి స్టేజిమీద సెట్టింగు వేసుకోడానికి వచ్చినా, మురళీధర్ ఇంకా నేలమీద అలా పడుకొని వుండటం వాళ్ళకు ఆశ్చర్యం వేసి అతనిని లేపటానికి ప్రయత్నించారు.

కాని అతను అచేతనంగా పడివుండటంతో మురళీదర్ బృందం వాళ్ళకు చెప్పారు

నాటకం బ్రహ్మాండంగా ప్రదర్శించామనే ఆనందంతో మేకప్ తుడుచుకునే ప్రయత్నంలో వున్న అతని బృందం వాళ్ళొచ్చి మురళీధర్‌ను లేపే ప్రయత్నం చేశారు. కాని అతను ఎంతకీ కదలక మెదలక వుండటంతో వాళ్ళకు అనుమానం వచ్చి జడ్జీలలో ఒకడైన డాక్టర్ రంగారావు గారిని స్టేజీమీదకు పిలిపించారు!

ఆయన వస్తూనే నాడి పట్టి చూసి "మైగాడ్ . హి ఈజ్ డెడ్!" అన్నాడు. పెదిమ విరుస్తూ

క్షణంలో ఈ వార్త దావానంలా వ్యాపించింది!

ఉన్నపళాన పరిషత్తు ఆగి పోయింది!

అన్నపూర్ణ తను ఆవార్త నమ్మలేక పోయింది!

అయిదు నిముషాల క్రితం తనతో నటించిన ఒక ఉత్తమ కళాకారుడు ఇప్పుడు ఈ లోకంలో శాశ్వతంగా లేడు"

"జీవితమే ఒక నాటక రంగం మనుషులంతా వివిధ పాత్రలు ధరించే నటులు"- అని షేక్స్పియర్ పాఠంలో ఆమె చదివిన మాటలు ఆమెకు గుర్తొచ్చాయి తన పోర్షను అయిపోయాక నటుడెలా స్టేజీ మీద నుంచి నిష్క్రమిస్తాడో.. అలా ఈ జీవిత నాటక రంగం నుంచి ఒక ఆదర్శ కళాకారుడు నిష్క్రమించాడు!!

మురళీధర్ చావు వార్త తెలిసిన అతని బంధువులు గొలు గొలున వచ్చారు.

అప్పుడే పట్నం నుంచి మురళీధర్ భార్య శవాన్ని గుర్ర్రపు బండిలో తెచ్చిన మురళీధర్ అత్తయ్య, మేనల్లుడి చావువార్త విని హతాశురాలైంది

భార్య మరణించాకే ఆ వార్త తెలిసే ఆమె అంత్యక్రియలు ఘనంగా జరపాలని పరిషత్తులో వచ్చే బహుమతి డబ్బు వెయ్యి రూపాయలు తను పోగొట్టుకో కూడదనే గట్టి పట్టుదలతో మురళీధర్ ఆరోజు నాటకంలో పాల్గొన్నాడు

వారం నుంచి జ్వరంతో బాధపడుతుండటం, భార్య మరణ వార్త, చన్నీటి స్నానం చివరి క్లయిమాక్స్ దృశ్యంలో భీకరంగా నటించటంతో అతని శరీరం ఆ వొత్తిడికి తట్టుకో లేక గుండెపోటుతో అతను యీ లోకాన్నే శాశ్వతంగా విడిచాడు"

ఆ రోజు అన్ని బృందాల వాళ్ళు ఆ భార్యాభర్తల అంతిమ యాత్రలో పాల్గొన్నారు

చుట్టు ప్రక్కల ఊళ్ళనుంచి జనం తండోప తండాలుగా వచ్చారు

ఎక్కడచూసినా తీర్థ ప్రజల్లా జనసందోహం"

తమ తోటి కళాకారుడి అంతిమయాత్రకు డబ్బు లేదని తెలిసిన పరిషత్తు వాళ్ళు వెయ్యి రూపాయలు ఉత్తమ నటుడి బహుమతి పైకం మురళీధర్ అంతిమ యాత్ర కోసం అందించారు

తోటి నటులే ఆ దంపతులను మోసారు

ప్రపంచంలో ఏ నటుడికి అంత గొప్ప అంతిమయాత్ర, తోటి నటినటులు కల్పించి వుండరన్నంతగా జరిగింది

(ఇంకా ఉంది)

ఇద్దరూ ఉద్యోగస్తులైతే...?

వేణ్ణీళ్ళకు.... చన్నీళ్ళు!

"నేను బ్యాంకులో పనిచేస్తూ.... అదే బ్యాంకులో పని చేస్తున్న అమ్మాయిని ఏరికోరి పెళ్ళి చేసుకున్నాను!" అన్నారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆఫీసరుగా పని చేస్తున్న శ్రీ దేవరకొండ సుబ్రమణ్య ప్రసాద్.

"రోజు రోజుకీ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను చూస్తుంటే ఆస్తిపాస్తులు లేని మాలాంటివారు మొగుడూ పెళ్ళాలిద్దరూ ఉద్యోగం చేసి సంపాదిస్తేగానీ గడవదు!" అన్న శ్రీ ప్రసాద్‌కి ఒక కొడుకు, కూతురు. ఇద్దరూ స్కూల్లో చదువుకుంటున్నారు.

"పిల్లల చదువులకోసం పెట్టే ఖర్చు అన్నిటికంటే ఎక్కువగా ఉంది. మా అబ్బాయిని పబ్లిక్ స్కూల్లో చేర్పించడానికి రెండువేలు డొనేషన్ ఇచ్చాను. అమ్మాయికి డొనేషన్ ఇవ్వకపోయినా, ఆ ఫండూ, ఈ ఫండూ అంటూ పిండేస్తూనే ఉన్నారు. ఇహ పుస్తకాలకి, ప్రైవేట్లకి లెఖ్ఖేలేదు. కొద్ది రోజులు పోతే ఈ చదువులు సామాన్యులకు అందుబాటులో ఉండవేమో అనిపిస్తుంది."

"మీరిద్దరూ ఉద్యోగాలకి వెళ్ళి పోవడం వల్ల మీ పిల్లలు అశ్రద్ధ చేయబడుతున్నారంటాను! మీరేమంటారు?"

"నిజమే! వాళ్ళని ఏకాంతంగా వదిలేయడం లేదు. చదువుమీద శ్రద్ధ చూపించేటట్లు చేశాము. మాకెంత టైము లేదో, వాళ్ళకి ఆడుకోవడానికి కూడా టైము దొరకడం లేదు. కేవలం చదువేకాక, మా అబ్బాయి సంగీత కళాశాలలో చేరి సంగీతం నేర్చుకుంటున్నాడు. మా అమ్మాయికి ఇంటి దగ్గరే డాన్సు నేర్పిస్తున్నాము. వాళ్ళు ఎదిగేవరకూ తల్లిదండ్రులకు ఈ బాధలు తప్పవు." అన్నారు శ్రీమతి రమణా ప్రసాద్. ఈవిడ తన భర్తకంటే ముందు ప్రమోషన్లు పొందే అవకాశాలు ఉన్నాయి. అన్ని బ్యాంకు పరీక్షలను అవలీలగా పూర్తి చేశారు!

ఈర్ష్య ఉంటే సంసారం చెయ్యలేము!


"మీ భార్య మీకన్నా ఉన్నత స్థానంలో ఉంటే మీకేం అనిపించదా?" అని అడిగితే?

"భలేవారండీ! ఈ మాత్రానికే ఈర్ష్య ఉంటే సంసారాలు చెయ్యలేం! ఆవిడకు నాకంటే ముందే ప్రమోషన్ వస్తే మొదట సంతోషించేవాడిని నేనే! ఇంకొక విషయం. ఇద్దరం ఉద్యోగానికి వెళ్ళి అలసి సొలసి ఇంటికి వచ్చింతరువాత – తిరిగి ఆడవాళ్ళే అన్ని పనులూ చూసుకోవాలంటే అయ్యేపని కాదు. నేను మాత్రం మా ఆవిడకి వంట పనిలో కూడా సహాయం చేస్తాను." అన్నారు శ్రీ ప్రసాద్

"గ్యాస్, పెట్రోలు, ప్రయాణాల చార్జీలు పెరగడం వల్ల మీకు ఇబ్బంది కలిగిందా?"

"మేము ఇద్దరం ఉద్యోగాలు చేస్తుంటేనే వెనకేసుకోడానికి రెండు రాళ్ళు మిగలడం లేదు. నిత్యావసర వస్తువులు గ్యాస్, పెట్రోలు ధరలు పెరగడం వల్ల మాత్రమే కాదు. అన్నీ పెరిగినాయి మా దృష్టిలో. ఏది ఏమైనా ధరలు పెరగడం మాలాంటి వారికి చాలా ఇబ్బందిగానే ఉన్నది."

"మా అబ్బాయిని ఐ. ఎ. ఎస్. ఆఫీసరుగాను,



శ్రీ సుబ్రహ్మణ్య ప్రసాద్, శ్రీమతి రమణప్రసాద్

అమ్మాయిని డాక్టరుగాను చూడాలని కలలు కంటున్నాము. వాళ్ళు ఆ కలలని ఎంతవరకూ నిజం చేస్తారో చూస్తాము" అనే శ్రీప్రసాద్ తీరిక వేళల్లో సంగీతం వింటారుట. "మా ఆవిడ వీక్లీలు, నవలలూ చదువుతూ ఉంటుంది. నెల కొకసారి సినిమాకి వెడతాం! ఇహ రోజూ సాయంత్రం పూట టి.వి. కాలక్షేపం ఉన్నది కదా!" అన్నారు.

శ్రీవారి ప్రోత్సాహం!

స్త్రీలు ఉద్యోగం చేస్తే రకరకాలుగా మాట్లాడుకుంటారు–! వారి దృష్టిలో స్త్రీ వంటింటికే అంకితమై పోవాలని ఉంటుందను కుంటాను. విదేశాలలో ఎవరిక వారు ఉద్యోగం చేసుకోందే కుదరదు. అదే పరిస్థితి త్వరలో నే భారత దేశానికి వస్తే అప్పుడెలా ఉంటుందో! స్త్రీ చదువుకునేది ఎందుకు? ఏదో ఉద్యోగం చేస్తే వేణ్ణీళ్ళకు, చన్నీళ్ళులాగా సరిపోతుంది! మా వారు మాత్రం పెళ్ళవగానే ఉద్యోగం మానెయ్య మంటారను కున్నాను. కానీ అలా అననందుకు, బ్యాంకు పరీక్షలు రాయడానికి నన్ను ప్రోత్సహించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను." అన్నారు శ్రీమతి రమణా ప్రసాద్.

నిజమే! అలా ప్రోత్సహించేవారు... చాలా అరుదుగా ఉంటారు? నువ్వు నాకేమిచ్చావ్...? నేను నీకేం పెట్టాను అని ఆలోచించే ఈ కాలంలో శ్రీ ప్రసాద్, శ్రీమతి రమణ ఆదర్శ దంపతులే కదా మరి!

– కృష్ణాజీ

మొగసాలు

ఆదిరెడ్డి

"అయ్యగారూ..... అయ్యగారూ.. ఎవరో మనుషులు చేసిన తప్పుకి అన్యాయంగా నోర్లేని యీ పశువుల్ని హింసించడం దేనికండయ్యగారూ.... అటి కేసొక్కసారి చూడండి! మూడు దినాల్నుంచి నోరాడే దార్లేక ఎట్టా నకనకలాడుతున్నాయో?! చిన్నయ్యగారో మీరైనా చెప్పండి! ఈ పశువుల్ని ఆ కొండయ్యకి అప్ప జెప్పేద్దాం...."

ఆకలి చూపుల్తో దిక్కులు పిక్కటిల్లేలా ఉండుండి అరుస్తూ, కట్టి పడేసిన గుదికొయ్యల చుట్టూతా వెర్రెత్తినట్టు తిరుగాడుతూ స్వేచ్ఛకోసం చించుకుంటున్న పశువుల్ని వెన్ను నిమురుతూ అంటున్న గోపన్న కళ్ళల్లోని ఏదో అంతు తెలియని ఆవేదన్నీ, వాడి లేలేత హృదయంలో చెలరేగుతున్న భీభత్సాన్నీ రాఘవయ్య మౌనంగానే గమనిస్తున్నాడు.

వాటిపై అపసివాడు చూపే వివక్షత కూడా తాము చూపించలేక పోయినందుకు అతనిలో అవమానపు ఛాయలు అగుపించేయి.

రాఘవయ్య గోపన్నకేసి క్షణికకాలం సేపు కన్నార్పకుండా అలాగే చూస్తూ వుండి పోయాడు.

ఈ సృష్టిలో నవమాసాలూ కడుపున మోసి కని పెంచిన బిడ్డకూ తల్లికి వున్న మమతాను బంధమూ, అహర్నిశలూ ప్రాణాల్ని సైతం లెఖ్ఖచేయక నరాల్లోని రక్తాన్ని పంటచేలకు నీరుగా పోసి పండించిన పంటకూ వ్యవసాయ దారుడికీ మధ్య వుండే అవినాభావ సంబంధమూ ఒకేలా తోచాయి క్షణంలో రాఘవయ్యకి గోపన్నను చూస్తుంటే.

ఏక్షణాన ఏ ఆపదవాటిల్లినా ఆ బిడ్డ కోసం ఆ మాతృమూర్తి ఎంతటి ఆవేదనకు గురవు తుందో, కళ్ళెదుటే కనుపాపలా చూస్కుంటున్న పంటకి హఠాత్తుగా ఏ నష్టం సంభవించినా అదే ఆవేదన ఆకృషీవలుడ్ని తీరని మనస్తాపానికి, సంక్షోభానికి గురి చేస్తుంది.

ఇప్పుడూ అంతే జరిగింది!

పశువుల వల్ల ధ్వంశమైన పంటని చూసి అందరికంటే ముందు గోపన్నే మరింత కలత చెందిపోయేడు.

వాడి ప్రతి కదలిక లోనూ వాడి గుండెకు కలుగుతున్న ఒత్తిడి వాడి కంటి చూపుల్లో కదలాడోతుంది.

"ఏంట్రా గోపన్నా అట్టా అంటావూ.... ! యీ గొడ్లు మన పొలానికి కల్గించిన నష్టం అప్పుడే మర్చి పోయేవేట్రా . !" రాఘవయ్య అనునయంగా గోపన్న కేసి అన్నాడు.

"అవుననుకోండి.... పాపం! యీటికేటి తెల్సు యిదంతా ఆ కొండయ్య పనేగదా.... !"

"అందుకేరా.... ! కొన్నాళ్ళిలా వీటిని కట్టి పడేస్తే ఆనాయాళ్ళకు బుద్దొస్తది! నీకేం తెలీదు! నువ్ నోర్మూసుకు పడుండ్రా సన్నాసి . రెండ్రో జుల్దాకా పచ్చి నీళ్ళు కూడా మూతిబెట్టనీ కూడదు బోధపడిందా.. .. !?"

ఆవేశంగా అంటున్న శంకరయ్య గుండెలొక్కసారి ఎగిసాయి. పశువుల్ని కసి కసిగా చూస్తూ కళ్ళెర్ర జేసాడు.

"అమ్మో ... రెండ్రో జులే. చచ్చి పోవూ.... ?"

ఆ రోజు ఎప్పటిలాగే గోపన్న దిన చర్యలో భాగంగా శాల్లోని పశువుల్ని మేతకు పెట్టి తాను పొలానికి నీరు పెడుతుండగా అనుకో కుండా అవి పక్కనే వున్న కొండయ్య చేలో ప్రవేశించేయి.

అయినా పంటకేమాత్రమూ నష్టం సంభవించక ముందే తేరుకున్న గోపన్న ఉన్నపళంగా పోయి వాటిని యిటు తోలుకొచ్చేసేడు.

అంతమాత్రానికే ఆ కొండయ్య మనుషులు ఆ గొడ్లన్ని అన్యాయంగా దుడ్లతో బాదేరు.

అక్రమంగా గోపన్నను కొట్టేరు

అది తెలిసి పరుగెత్తుకొని పోయిన శంకరయ్య మీద కూడా దురుసుగా ప్రవర్తించేరు.

అంతటితో తృప్తి చెందక ఆ రాత్రికి రాత్రే రాఘవయ్య పొలాల్లో పశువుల్ని విచ్చల విడిగా వొదిలి పంటనంతా తొక్కించి నాశనం చేయించేడు ఆ కొండయ్య.

అసలు తాత ముత్తాతల్నుంచి కొనసాగుతూ వస్తున్న తగాదాల్ని పెంచుకోవడం రాఘవయ్య కేమాత్రమూ యిష్టం లేదు. అందుకే ఆ కొండయ్య విషయంలో మొదట్నుంచి సౌమ్యంగానే వ్యవహరిస్తూనే వస్తున్నాడు.

దాన్ని ఆసరాగా తీస్కొని కొండయ్య చేసే ఆగడాలు రాఘవయ్య సహనానికి పరీక్షగా తయారవుతున్నాయి ఎప్పటి కప్పుడు దీంతో ఆయన ఓర్పు చల్లారి పోయింది.

ఇకపై అతని దుష్ప్రవర్తనలకు ప్రతిఘటంగా వుండాలను కున్నాడు. తగిన శాస్తి చెయ్యాలని నిశ్చయించు కున్నాడు.

తత్ఫలితంగా ఆ కొండయ్య పశువుల్ని బలవంతంగా యీడ్చుకొచ్చి కట్టి పడేస్తున్న శంకరయ్యకు అడ్డు చెప్పలేకపోయేడు తను.

మూడ్రో జుల్దాకా వాటిని నిర్బంధంలోనే వుంచేసారు. చేసిన తప్పుకి ప్రాయశ్చిత్తంగా ఆ కొండయ్య తేలుకుట్టిన దొంగలా ఎదురు తిరిగి అడిగే ధైర్యం చేయలేక పోయేడు.

ఆ తర్వాత ఆ కొండయ్యే రాజీపడి తన మనుషుల్ని పంపితే వాటిని అప్పగించేసేరు.

ఇంకెప్పుడూ తన వాళ్ళనిగాని, పంట పొలాల జోలికి గాని రాడన్న విశ్వాసంతో రాఘవయ్యా వాళ్ళూ ఊర్కున్నారు. అంతటితో

* * *

ఆ వర్నాడు పొద్దున్ననగా పొలానికి పోయిన గోపన్న ఎంతకీ యింటికి తిరిగి రాలేదు.

తోలుకు పోయిన గేదెలూ, ఆవులూ మాత్రం యధాప్రకారంగా చీకటి పడకముందే ఇంటికి చేరుకున్నాయి.

ఏం జరిగింది!

రాఘవయ్య ఆలోచిస్తూనే ఇంట్లో నుంచి బయటి కొచ్చేడు.

పాలేరు పాపయ్య అప్పుడే పాలు పితికే కార్యక్రమానికి పాలకుండతో తయారయ్యాడు.

"ఏంరా పాపిగా.. . మన గోపన్నేమయ్యేడు!?"

రాఘవయ్య అడిగేడు.

"కుర్రకుంక .. ఏ ఆటలో పడ్డాడో . వీటి మానాన వీటి నొదిలి!"

"చీకట్లో అక్కడేం ఆటల్రా ..! నీ మొహం?"

"పాపం! పొద్దంతా పన్జేసి ఎక్కడ పడుకొని వుండి పోయేడో.... సమయానికి శంకరయ్య కూడా లేడు!"

అన్నపూర్ణమ్మ భర్త వంక ఆతృతగా చూసింది.

ఆ చీకట్లో ఎక్కడ తనను పంపిస్తారేమోనని పాపయ్య తలొంచుకుని తనపని తాను కానించే ప్రయత్నం చేసేస్తున్నాడు.

కాని అందుకు ఆవులు మాత్రం నిరాకరిస్తూ బెదిరిపోతున్నాయి. కాళ్ళతో తన్నుతున్నాయి

అర్ధాంతరంగా అవెందుకిలా యిబ్బంది పెడ్తూ మొరాయిస్తున్నాయో వాడి బుర్రకి తట్టడం లేదు.

పాపయ్య మళ్ళీ ప్రయత్నించేడు.

హు! లాభం లేదు!!

"తన్నకేం చేస్తాయిరా! వాడు ముందు లేకుండా ఆవేనాడైనా పాలిచ్చేయా?! ఆ దొచ్చి పచ్చగడ్డి కుడుపితే గాని పొదుగు మీద చెయ్య వెయ్య నిస్తాయా.... !?"

ఉన్నట్టుండి రాఘవయ్య ఇంట్లోకి పోయి లైటర్‌తో బయటి కొచ్చి "పూర్ణా! నే పొలానికి పోయొస్తా" నంటూ బయల్దేరాడు గోపన్న కోసం.

సరిగ్గా అప్పుడే "నానమ్మా..... నానమ్మా" అంటూ చిన్ని వచ్చి అన్నపూర్ణమ్మ దగ్గరకు చేరింది.

"ఏంవమ్మా? చిన్నీ!" అంటూ మనవరాల్ని ఎత్తుకుని అడిగింది.

"మరే! గోపన్నింకా యింటికి రాలేదేం?"

చిన్ని అలా ఎందుకు ప్రశ్నించిందో అన్నపూర్ణమ్మకు అర్ధమై పోయింది.

రోజూ యీ పాటికి గోపన్న పొలాన్నుంచి తెచ్చిచ్చె

మామిడి కాయలూ , బొబ్బర్లూ, వేరు శనక్కాయలూ తింటూ వుండేది చిన్ని.

అల్లంత దూరాన పశువుల్ని చూసి 'గోపన్నొచ్చాడోచ్' అని గెంతుకుంటూ వాడి కెదురెళ్ళి మరీ తీసుకొంటుంది వాడు తెచ్చేవి.

గోపన్న "చిన్నీ ! నీకివేళేం తెచ్చానో చెప్పుకో" అంటూ చిన్ని కంట పడనీకుండా రెండు చేతుల్నీ వెనక్కి పెట్టి మురిపించేవాడు.

ఆ యింట్లో గోపన్న రాకకోసం ఎదురు చూసేది చిన్ని మాత్రమే అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే చిన్ని ఆడుతూ పాడుతూ చనువుగా తిరిగేది వాడితో నే.

రాఘవయ్య పొలం చేరే సమయానికి గోపన్న పంట చేల చుట్టూ పహార్లు చేస్తూ తిరుగాడుతుండటం చూసేడు.

లైటర్ వెలుగులో వాడి ఆకారం మాత్రమే కన్పిస్తోంది.

"ఏంరా.... ! యింకా యిక్కడే వున్నావేం?! కూడు తినవా ఏంటి.... ?!" వాడి మొహం కేసి గుచ్చి గుచ్చి చూసి అడిగేడు రాఘవయ్య.

"లేదయ్యగారూ.... ! యిక్కడెవరూ లేకపోతే పొలానికి కాపలా ఎవరుంటారు?! ఆ కొండయ్య అసలే పాపిష్టోడు.... మన పంట కేమైనా చేస్తే!?" ఆ మాటలు వింటున్న రాఘవయ్యకి గోపన్న తండ్రి వీరన్న గుర్తొచ్చేడు.

తన పాతికెకరాల మెట్ట పొలాన్ని కంటికి రెప్పలా కాచుకుంటూ తననినాడు ఓ పెద్ద భూస్వామిని చేసేడు.

వీరన్న మూలాన్నే మరో పాతికెకరాల భూమికి అధికారి అయ్యేడు అతి కొద్ది కాలంలోనే రాఘవయ్య.

వీరన్న కాడెపట్టి భూమి దున్నితే అందులో రత్నాలు పండేవి. ప్రతి ఏటికాయేడు రెట్టింపు దిగుబడి వచ్చేది వీరన్న శ్రమఫలితంగా.

అందులో ఏమాత్రం వాటాకి ఆశించే వాడు కాదు వీరన్న. "దిక్కులేనోడ్ని.... నా కెందు కండి .... మీ నీడన పెళ్ళాం బిడ్డలతో వుండనిస్తున్నారు..... నోట మెతుకు లేనోడికి పెళ్ళి చేసి ఓ యింటి వాణ్ణి చేసేరు..... అది చాలం"టూ వీరన్న భక్తిగా అనేవాడు.

వాడి నిరాడంబరత్వానికి, నిస్వార్థానికి రాఘవయ్య ఆశ్చర్య చకితుడయ్యేవాడు.

మంచివాళ్ళకూ, నిస్వార్థ జీవులకూ యీ లోకంలో చోటు లేదంటూ గోపన్న పుట్టిన అయిదేళ్ళకే ఆ వూరికి వ్యాపించిన కలరా వీరన్నను కూడా బలితీసుకుంది.

భర్త పోయిన కొన్నాళ్ళకే రంగి కూడా తనువు చాలించింది గోపన్నను ఒంటరి వాణ్ణి చేసి.

అప్పట్నుంచి రాఘవయ్య, అన్నపూర్ణమ్మలే వాడికి తల్లిదండ్రు లయ్యేరు.

"మరి రాత్రి తిండి తినవా?!"

రాఘవయ్య గోపన్నను ప్రశ్నించేడు.

"పొద్దున్న తెచ్చుకున్న సద్దింకా వుంది."

"బాగుంది....! యింటికి రారా వేడన్నం కాస్త తిందువు గాని.... అవతల పాలు తియ్యాల!" వాణ్ణి గదమాయించేడు.

గోపన్న రాఘవయ్యతో యింట కొచ్చి పాలు పితికే కార్యక్రమం ముగించుకుని కాసింత కూడు తిని మళ్ళీ శంకరయ్యతో ఆ రాత్రి కాపలా కొచ్చేసాడు.

* * *

ఆరోజు పండగ రోజు కావడంతో రాఘవయ్య యింట నిండా చుట్టాలే. అతిథి మర్యాదలతో అంతా సందడి సందడిగా తయారయ్యింది.

అదిగాక పట్నంలో పెద్ద చదువులు చదువుకుంటున్న రాఘవయ్య చిన్న కొడుకు గిరిశం రాకతో యిల్లు మరింత కళకళలాడుతోంది.


గిరిశం విశ్వ విద్యాలయంలో చదువుతూ దేశంలోని 'ఆహార సమస్య' గురించి రిసెర్చ్ చేసినందుగ్గానూ ఈ మధ్యనే అతనికి అవార్డు లభించింది కూడా.

చిన్న కొడుకు తన పేరు నిలబెడ్తూ సంఘంలో తన కీర్తి ప్రతిష్ఠల్ని పెంచుతున్నందుకు రాఘవయ్య ఎంతో ఉప్పొంగి పోయేడు.

పండగ శెలవుల్ని తన వూర్లోనే గడపాలంటూ గిరిశం స్నేహితుల్ని కూడా వెంట బెట్టుకొచ్చేడు.

తమ్ముడి పరువు నిలబెట్టడం కోసం శంకరయ్య వాళ్ళకి సకల సదుపాయాల్ని కల్పిస్తున్నాడు.

ఇంక అన్నపూర్ణమ్మ సంగతి వేరే చెప్పనక్కర్లేదు. ఊపిరి తిరగని పని.



కోడలు సాయంతో పండగ ఏర్పాట్లన్నీ ఘనంగానే చేసేస్తోంది అన్నపూర్ణమ్మ.

ఉదయం టిఫిన్ కార్యక్రమాలవీ ముగిసేక కాసేపు పేకాడి తర్వాత ఫ్రెండ్సుని వెంట బెట్టుకుని అలా పొలం వాతావరణంలోనికి బయల్దేరేడు గిరిశం.

రండి! రండి! మిరొస్తారని ముందే తెల్లితాటి ముంజులు వొల్చి మరి వుంచెను తినండి

గోపన్న చిన్న బుట్టతో ముంజుల్ని వాళ్ళ ముందుంచేడు వాళ్ళని ఆహ్వానిస్తూ

'ఎదే మా పొలంలో పన్జేసే కుర్రాడు! పేరు గోపన్న. ఎడికి పశువులూ పొలాలూ తప్ప వేరే లోకం లేదు! ఒట్టి పైతుగాడు! అప్పుడప్పుడు అలా వూళ్ళో తిరిగి కాస్త నాగరికత వంట బట్టించుకోరా అంటే పట్టించుకోడు . ఏడిలాంటి వాళ్ళకి పంట చేలే ప్రపంచం రెండో పని చేతకాదు!'

గిరిశం తాటి ముంజుల్ని ఫ్రండ్స్ కందిస్తూ వెటకారం చేస్తూ అంటున్నాడు

వాళ్ళంతా వాడికేసి చూసి నవ్వుకుంటూ ముంజుల్ని మింగేస్తున్నారు

ఆ తర్వాత కొబ్బరి తోటలో కెళ్ళి గోపన్న తీసిన లేత కొబ్బరి కాయల నీటిని త్రాగి బ్రేవ్ మని త్రేన్చేశారు

మరికొంత సేపటికి ఇంటి నుంచొచ్చిన వంట పదార్థాలన్ని ఖాళీ చేసేసారు

గిరిశం కోరిన మీదట గోపన్న మళ్ళీ కొబ్బరి బొండాల్ని కొట్టి తెచ్చేడు

సాయంత్రం దాకా అక్కడే పేకాడుతూ నూచున్నారు వాళ్ళు

ఓరేయ్ గోపన్నా! వెళ్ళి వేరుశనక్కాయలు పట్రారా! గుత్తి శనక్కాయలు ఎప్పుడూ తినెరగరు"

ఒద్దండి బాబు. ' ఒట్టి ఎండిలు ' మొన్ననే పువ్వురాల్చేయి!' గోపన్న సమాధాన మిచ్చేడు

ఏర్రోడు ' మే మెత్తమ్మవుతాంలే !"

అదికాదు . మరి ." లేత మొక్కలు పీకేస్తే మిగతావి చెడిపోతాయి" గోపన్న అయిష్టంగా ముఖం పెట్టి అన్నాడు ఆ తర్వాత తప్పనిసరిగా గిరిశం చెప్పినట్టు చెయ్యక తప్పలేదు గోపన్నకి

ఒక్కొక్క మొక్కనే వేళ్ళతో పెకలించి కాయలేరు తున్నాడే గాని గోపన్న మనసొప్పడం లేదు.

తన చేతి వేళ్ళని తానే బలవంతంగా లాక్కుంటు

మూగరాగాలు

న్నట్టుగా తన తలను తానే నరుక్కుంటున్నట్టుగా యిదై పోయేడు గోపన్న.

క్షణాల మీద వాటిని కాల్చి వాళ్ళ ముందుంచేడు.

ఆ తర్వాత మరికొంత సేపటికి "కొట్టంలో గడ్డంతా పశువులు తినేశాయి.. .. ఏంవీ మిగల్లేదు . రేపటికి గొడ్లకి మేయడానికేంలేదు నే పోతాబాబూ!" అంటూ పశువుల మేత కోసుకు రావడం కోసం బయల్దేరేడు.

ఇంట్లో ఆరోజు రాత్రి గిరిశం ఫ్రండ్సుతో భోజనానికి సిద్దమయ్యేడు.

వాళ్ళడిగింది లేదనకుండా, తిన్నది తినకుండా అన్నీ వాళ్ళ ముందు ప్లేట్లలో పెట్టింది అన్నపూర్ణమ్మ

అన్నిన్ని వంటకాల్ని చూసేసరికి గోపన్నకి ఆశ్చర్యమేసింది

పట్నపోళ్ళు అన్ని ముందుంటే గాని భోజనం సహించవేమో? అన్పించింది వాడికి

పండగ శెలవులు ముగిసాయి.

గిరిశం మళ్ళీ పట్నం వెళ్ళిపోయేడు.


* * *

ఏపుగా పెరిగిపోయిన పంట పొలాలు అప్పుడే కోత కొచ్చేశాయి

ఈ మధ్య రాత్రిళ్ళు ఊర్లోని ఊరపందులు వేరుశనగ పంట చేలల్లో ప్రవేశించి మొక్కల్ని పెరికేస్తూ కాయల్ని తినేస్తుండడంతో రైతులందరూ ఒళ్ళంతా కళ్ళు చేసికొని మరి కాపలా వుంటున్నారు.

ఎప్పటిలాగే ఆ రాత్రి కూడా శంకరయ్యతో కలిసి పొలాన్ని కాసేందుకు బయల్దేరేడు గోపన్న.

"ఏరా గోపన్నా... ?" ఊర పందు లియ్యాలయినా మనల్ని నిద్రోనిస్తాయంటావా?! ఈ మధ్య మరి కంటికి నిద్రే కరువై పోయిందిరా!" శంకరయ్య గోపన్నతో అంటున్నాడు



'ఎందుకు చిన్నయ్యగారూ . ? మీరు శాల్లో పడుకోండి ఆటిపని నే పడ్తా'"

"నడిరేయి! నువ్వొక్కడివే?"

గోపన్న మాటలకు శంకరయ్య నవ్వుకున్నాడు

కొంత సేపలా పొలం చుట్టూ పచార్లు చేసొచ్చి నిద్రకుపక్రమించే రిద్దరూను.

గోపన్నకు మాత్రం నిద్ర రావడం లేదు.

ఎక్కడో దూరాన్నుంచి సన్నగా విన్పిస్తున్నాయి నక్కలరుపులు.

ఆకాశంలో చంద్రుడు వెన్నెలతో ఆటలాడు కుంటున్నాడు.

ప్రశాంతంగా వుంది వాతావరణం!

భరించలేనంతటి నిశ్శబ్దం!

గోపన్న కెందుకో ఆ నిశ్శబ్ద వాతావరణానికి కాస్తంత భయం కూడా వేసినట్టనిపించింది!

ప్రక్కనే శంకరయ్యప్పుడే గుర్రు పెడుతున్నాడు.

గోపన్న బలవంతంగా కళ్ళు మూసుకుని నిద్రపోయే ప్రయత్నం చేయసాగేడు

ఐనా నిద్దర పట్టి చావడం లేదు

అల్లంత దూరాన చీకటి నంతా ఒక్క పోగు చేసినట్టు నల్లని కొండలు జుగుప్సాకరంగా అగుపిస్తున్నాయి

గోపన్న ఒక్క మాట సాల బయటి కొచ్చి పొలాలన్నీ కలియ జూసి మళ్ళీ పక్కమీద నడుం వాల్చేడు

అర్ధరాత్రి దాటి పోయింది!

ఎప్పుడు కళ్ళు మూతలుపడ్డాయో తనకే తెలీదు.

మరికొంత సేపటికి గోపన్న ఏదో పెద్ద అలికిడిగా అన్పించి తెలివిలో కొచ్చేడు.

అక్కడో దూరాన్న పిడుగు పడ్డ శబ్దం!

ఆకాశం నల్లని మేఘాలతో దట్టంగా కన్పిస్తోంది

"వర్షం వచ్చేటట్టుంది!" తనలో తానే గొణుక్కున్నాడు గోపన్న.

చీకటికి భయపడి వెన్నెల మటుమాయమై పోయింది. చంద్రుడి జాడ ఎక్కడా కన్పించలేదు.

సనసన్నని చినుకులు హఠాత్తుగా గాలివానగా మారిపోయింది.

"చిన్నయ్యా! . . చిన్నయ్యా!!...." గోపన్న భయంగా పిల్చేడు

శంకరయ్య పలకలేదు.

"చిన్నయ్యగారూ.. ."

గోపన్న గొంతు హెచ్చించేడు పక్క మీది నుంచి లేచి.

"ఏంద్రా? .... ఏంవయ్యింది?" శంకరయ్య బద్దకంగా అడిగేడు దుప్పటి మీదకు లాక్కుంటూ.

"వానయ్యా . . . వాన!"

"అయితే?"

"అద్గాదు చిన్నయ్య గారూ !? మరో ఆయకట్టు వేయలేదు గదా . కాలవలోని నీరంతా పొలంలోకి పొద్దే!"

గోపన్న ఆత్రంగా అంటున్నాడు



నెస్టమ్ బేబి సిరియల్
ప్రారంభించేందుకు ఆదర్శప్రాయమైనది
పెరుగుదలకు ఆదర్శప్రాయమైనది
నెస్టమ్, పాలు-పూర్తి పోషక
విలువలున్న ఆహారం.
నెస్టమ్‌తో మీ పాపాయి
ఆహారంలో బోలెడన్ని రకాలు
నెస్టమ్®
రైస్
ఇనుము-విటమిన్లతో కూడినది
పాలలో కలపండి.
Nestlé
Nestum
baby cereal
Rice
ఉచితం
మీ బాబు, తన ఆహారంలో, కొత్త రుచులను
కోరుతాడు అందుకని—మీ ఉచిత నెస్టమ్ వంటల
పుస్తకం కోసం రాయండి.

నిన్నగాక మొన్ననే పొలానికి నీరవసరమైతే ఆయకట్టు తీసి కాలవ నీటని మళ్ళించేరు.

ఏం కాదులే! నువ్ పడుకో.. .. కాలవ నిండేక కదా ఆయకట్టు ద్వారా నీరొచ్చేది " నిమ్మళంగా అంటున్న శంకరయ్య మాటలు గోపన్నకి చిరాకనిపించింది

వర్షం మరింత వుధృత మైంది.

. .. యీపాటికి కాలవ నిండి పోయి వుంటుంది.

'రేపో మాపో కోతకొచ్చిన పంట ! నీట పాలయి పోతోంది.

తెను అలా జరగడానికి వీల్లేదు

'చిన్నయ్యా.. . నే బో తా'

ఒక్క ఉదుటన శాల బయట కొచ్చి పరుగు లంకించు కున్నాడు గోపన్న పార చేతపట్టుకుని.

"ఒరేయ్ ! .. ఏంద్రా? న ఎచ్చి ఒరేయ్!

యింత వర్షంలో ఎందుకురా.. . ?!"

గాలివాన హోరులో శంకరయ్య అరుపులు కలిసి పోయేయి

"ఒట్టి మూర్ఖపు యెదవ .... పోని"

శంకరయ్య చలికి కాళ్ళు ముడుచుకుని దుప్పటి సర్దుకున్నాడు.

ఏర్లై పారుతున్న నీటని అడ్డంగా గట్టు తవ్వి పారతో మట్టని పోస్తున్నాడు గోపన్న

అంతచలిలోనూ వాడికి పంటని కాపాడు కోవాలన్న తాపత్రయం తప్ప మరో ధ్యాసలేదు

నీరు మోకాళ్ళను దాటి ప్రవహిస్తోంది.

అంతకంతకూ వాన పెరుగుతోందే తప్ప తగ్గుముఖం సూచనలు కనిపించడంలేదు!

అప్పుడే పొలంలో నీరు సగానికి పైగా ప్రవేశించింది!

ఐనా గోపన్న ప్రయత్నం మానడం లేదు

గట్టుతవ్వి ఆయకట్టుకు అడ్డంగా పోగు వేస్తూనే వున్నాడు. ఐనా నీరు నిలవడం లేదు.

గట్టుకావలనున్న ఇందరాయిల్ని ఒక్కొక్కటి మోసి తెచ్చి పడేస్తున్నాడు.

అవి కూడా నీటి ప్రవాహానికి తట్టుకో లేక పోతున్నాయి ఇట్టే కొట్టుకు పోతున్నాయి.

ఇదంతా ఎవరో కక్షకొద్దీ చేస్తున్నట్టని పిస్తోంది గోపన్నకి.

మూగరాగాలు

క్షణక్షణానికి గోపన్నలో ఆశ సన్నగిల్లి పోతోంది.

తను కంటికి రెప్పలా చూసుకున్న పంట తన కళ్ళ ముందే నాశనమై పోతోందిప్పుడు.

పైన ఓ పెద్ద మెరుపు!

ఆపైన ఓ భయంకరమైన ఉరుము !!

వెనువెంటనే పిడుగు పడ్డ చప్పుడు!!!

తన పని పూర్తయినట్టుగా వాన హఠాత్తుగా ఆగిపోయింది.

తెలివికున్న శంకరయ్య కళ్ళు నులుపుకుని బయటి కొచ్చేడు. చిన్న చిన్న చినుకులింకా పడుతూనే వున్నాయి.

"వరద కాలొచ్చు ! పెద్ద వానే ! "ఏడీ కుర్ర వెధవ..... " యేమయ్యేడు?!"

చుట్టూ పరికించి చూసేడు గోపన్న కోసం.

అంతా చీకటిగా వుంది.

అంతలో తనకు యింకొంత దూరాన్నుంచి మూడు మానవాకారాలు తనవైపే కదిలి రావడం గమనించేడు శంకరయ్య.

"ఏందినాన్నా! ఈ వేళప్పుడు ....?!"

శంకరయ్య తండ్రిని చూసి అన్నాడు.

"అద్సరేగాని గోపన్నేడ్రా?.... ఎక్కడ?"

"అదే! నే చూస్తున్నా.... ! నాపక్కనే పడుకున్నోడేమైనాడాని?!"

లైటర్ చేతో పట్టుకుని పొలంకేసి గురిచూసి పెట్టేడు రాఘవయ్య.

అంతా జలమయమై వుంది.

"అవుర్రా!..... యీఏడు పంట.... కొడుకునుద్దేశించి అంటున్న రాఘవయ్య స్వరం హీనంగా విన్పించింది.

చుట్టుపట్ల నున్న సుమారు వందెకరాల పొలమూ నీటిలో మునిగి పోయింది.

అందులో కొండయ్య పొలము కూడా వుంది.

"ఆఁ ! అన్నట్టు పంటంటే గుర్తొచ్చిందిప్పుడు! అర్ధరేత్రి యీ గుంటడు వర్షంలో పొలంలోనికి పారతో పరుగెత్తుకెళ్ళేడు నాన్నా" శంకరయ్య తండ్రితో చెప్పేడు.

"వర్షంలో పారతో నా.... ?!"

రాఘవయ్య పొలంకేసి నడిచేడు తొందర తొందరగా

ఆ వెంటనే శంకరయ్య బయల్దేరేడు తండ్రి వెనకగా మిగతా ముగ్గురు మనుషులు కూడా.

వాళ్ళని అనుసరించేరు. నీట్లో అడుగులు తడబడుతున్నాయి! కొంతసేపట్లో ఆయకట్టుకు అడ్డంగా పడివున్న గోపన్న శవాన్ని చూసి అందరూ దిగ్భ్రాంతి చెంది పోయేరు.

"నే పొద్దుటా అన్నా విన్పించుకోలేదు .... వెధవ! ప్రాణాల్ని పోగొట్టుకున్నాడు!"

కొడుకంటున్న మాటలు రాఘవయ్యకి విన్పించడం లేదు.

"అయ్యగారూ! మన పంటంతా నీటి పాలయి నాశన మయ్యింది.... ఇప్పుడెవర్ని శిక్షించాలి? చెప్పండి!"

గోపన్న మౌనంగా ప్రశ్నిస్తున్న మాటలే ఆయన చెవుల్లో ప్రళయ ఘోషగా విన్పిస్తున్నాయి.

మరునాడు దినపత్రికల్లో పెద్ద పెద్ద అక్షరాల్తో 'నీటి పాలైన పంటచేలు– ఈ యేడు పెద్ద ఆహార సమస్య తెచ్చి పెట్టిన వరద నీళ్ళు' అన్న వార్త పడింది.

వరండాలో పేపరు చదువుతున్న రాఘవయ్య పక్కనే కూర్చుని దేనికోసమో ఎదురు చూస్తున్న మనవరాల్ని గమనించలేదు.

"తాతయ్య ! గోపన్న యిక రాడా?" చిన్ని ప్రశ్న.


"రాడమ్మా!"


"ఏం?"


"చచ్చిపోయేడు!"

"మరే అప్పుడు కొండయ్య మనుషులు మీన గోపన్నని కొట్టితే ఆళ్ళ పశువుల్ని కట్టేశారు. ఇప్పుడు ఆ కొండయ్య పొలాలూ మన పొలాలూ కూడా నీట్లో కొట్టుకు పోయేయి కదా! మరి మీరంతా ఎవర్ని కట్టి పడేయాలి?!"


చిన్ని మాటలకు మూగపోయిన రాఘవయ్య మనవరాల్ని ఆప్యాయంగా హృదయానికి హత్తుకోవడం తప్ప వేరే సమాధాన మివ్వలేక పోయేడు! □







లో(టు) బడ్జెట్
- రవీంద్ర
ఈ గుడిసే నీ అంతఃపురం - నీకు ముందే చెప్పాను గా మనది "లో-బడ్జెట్" సినిమా అని.....
దర్శక నిర్మాత
మాది "లో బడ్జెట్ టి.వి." .... రంగుల సినిమాని గూడ తెలుపు - నలుపు లో చూడాల్సొస్తోంది.....
ఆ తర్వాత నీ మాటెందుకు రాదనాలి.....
ఏప్రిల్ ఫస్టునుండి గుర్రప్పందాలు మానేస్తాంటే - అప్పటి దాకా నాతడు చెప్పకు....
......లాట్రీ కొట్టినందుకు అదృష్టవంతులం - టాక్సు పెంచారు కాబట్టి దురదృష్టవంతులం....
ఏడ్చినట్టే వుంది.... "స్టాండర్డ్ డిడక్షన్" పెంచారని చంకలు కొట్టుకుంటున్నారు- మీరు రిటైరైన సంగతి మర్చిపోయారా??
మాకు సొంత ప్రింటింగ్ ప్రెస్సొకటి వుండటం నిజంగా మా అదృష్టం.... మాకు లోటు బడ్జెట్ అనే బాధ లేదు ఎప్పుడూ.....



సీరియల్

జీవితం చేజారిందా?

కాకాని కమల

(గతసంచిక తరువాయి)

విశ్వేశ్వరయ్యది కాస్త పాత సాంప్రదాయమైన కుటుంబం.

ఆరుగురు సంతానం.

నల్గురు ఆడపిల్లలు.

తరువాత మగపిల్లలు ఇద్దరు చిన్నవాళ్ళు.

మూడు వందల గజాల స్థలంలో ప్రస్తుతం వుంటున్న ఆ చిన్న చౌడు మిద్దె తప్ప వేరే చెప్పుకోతగ్గ ఆస్థిపాస్తులంటూ ఏమి లేవు. వున్నవన్నీ అప్పులు. తాకట్లే. విశ్వేశ్వరయ్య రెక్కలే ఆ సంసారం అంతటికి ఆధారం.

తల్లిదండ్రులకి ముగ్గురు ఆడపిల్లల మధ్య ఒక్కడే మగపిల్లవాడిగ విశ్వేశ్వరయ్య జన్మించాడు. అంతంత మాత్రపు ఆర్థిక పరిస్థితి. తండ్రి మరణించేనాటికి అతనిపై ఇద్దరు ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు అయ్యాయి.

కాని చెల్లెలు పార్వతి పెళ్ళి బాధ్యత అతనికి తప్పలేదు.

ఆ చిన్న చౌడు మిద్దెతోపాటు కొద్దిగా అప్పులు విశ్వేశ్వరయ్యకి మిగిల్చిపొయ్యాడు తండ్రి. అయినా తల్లి కోరిక కాదనలేక తాహతుకు మించి కట్నం ఇచ్చి, ఘనంగా చీరె సారె ఇచ్చి వైభవంగా పెళ్ళిచేసి అత్తవారింటికి పంపాడు పార్వతిని.

అప్పటికే విశ్వేశ్వరయ్య ఇద్దరు కూతుళ్ళు "పూసిన తంగేడుల్లా" పెళ్ళికి ఎదిగి కూర్చున్నారు.

కాని ఆయన చేతుల్లో చమురు ఇంకిపోయింది. అలా అని ఎదిగిన ఆడపిల్లల్ని ఎన్నాళ్ళని ఇంట్లో కూర్చోపెట్టుకోవటం?

లోకం వూరుకుంటుందా?

పచ్చగా వున్న చెట్టు మీద పదిమంది కళ్ళు పడతాయి.

పెద్దకూతురు విశాలాక్షి మెట్రిక్ పాసయ్యింది. ఇరవైమూడేళ్ళు వచ్చాయి.

ఎనిమిది వేలు కట్నం ఇచ్చి ఎలాగో పెళ్ళి అయ్యిందనిపించాడు.

పెద్దల్లుడు సుదర్శన్. ఎమ్. ఎ. జూనియర్ కాలేజీలో లెక్చరర్.

పెద్ద చదువు అయితే చదివాడు కాని సంస్కారం లేదు. పెళ్ళయి నాలుగేళ్ళు అవుతున్నా డబ్బు అవసరం పడినప్పుడల్లా "మీ నాన్న నడిగి డబ్బు తీసుకురా" అని భార్యని పుట్టింటికి తోల్తాడు.

జరిగినకథ –1: ఆరోజు సీతను చూసుకోవటానికి పెళ్ళివారు వస్తున్నారని విశ్వేశ్వరయ్య ఆఫీసుకి మధ్యాహ్నం శెలవు పెట్టి వచ్చి సుభద్రమ్మతో చెబుతాడు. ఇక సుభద్రమ్మ పెళ్ళిచూపుల ఏర్పాట్లు చెయడానికి నానా హైరానా పడుతుంటుంది.

సుదర్శన పెళ్ళిలో అలకపాన్పు మీద మామగార్ని "స్కూటర్" కావాలని కోరుకున్నాడు.

విశ్వేశ్వరయ్య ఇవ్వలేకపోయాడు.

ఆ కోపం సుదర్శన మనసులో ఇంకా అలాగే వుంది. ఆ అక్కసుని భార్య విశాల మీద అనేక రకాలుగా తీర్చుకుంటున్నాడు.

మరి ఈ రోజుల్లో మగాడి ప్రతాపం అంతా ఆడదాని మీదే కదా? ...

"ఈ లోకంలో దమ్మిడీకి కొరగాని సన్నాసికి కూడా భార్యమీద సర్వాధికారం వుంటుంది. దాన్ని కుక్కలా కాళ్ళతో తన్నచ్చు. నల్లిని నొక్కినట్టు నొక్కవచ్చు. తిట్టచ్చు ... తిమ్మచ్చు ... మూడు ముళ్ళ పసుపుతాడు మెళ్ళో కడితే చాలు ఆ హక్కు వస్తుంది."

ఆ హక్కుతోనే సుదర్శన్ భార్య విశాలని నానా హింస పెడుతూ వుంటాడు.

విశాల ఎప్పుడైనా దిక్కులేని దానిలా ఒంటరిగా చిన్న చేతిసంచి తీసుకుని దీనంగా పుట్టింటికి వచ్చింది అంటే డబ్బు కోసమే!

పైగా విశాల అత్తా ఆడబిడ్డలు గయ్యాళిగంపలు. అందాకా ఆ బాధ చూడలేక విశ్వేశ్వరయ్య కూతురు వచ్చినప్పుడల్లా ఆ పిల్ల నాలుగు వందలు అడిగితే రెండు, రెండు అడిగితే వందా ... ఇలా ఏదో ఇచ్చి పంపిస్తూ అల్లుడ్ని శాంతపరుస్తూ వుంటాడు. అదీ సర్దుబాటు చెయ్యలేకపోతే అల్లుడి గెడ్డం కాళ్ళు పట్టుకుని బ్రతిమాలుకుంటాడు ...

గట్టిగా ఏమన్నా అందామన్నా నోరు రాదు.

అల్లుడా? మరొకటా?

కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది. తరచు అక్కలు, చెల్లెళ్ళు, బావమరదులు వచ్చి వెళుతూ వుంటారు.

పండగలని, పబ్బాలని, పురుళ్ళని, బాలసారెలని ... ఏదో ఒక చిత్తడి ఖర్చు.

విశ్వేశ్వరయ్యకి డబ్బంటే లేదు గాని బాధ్యతలు ఎక్కువే.

తరతరాలుగా వస్తున్న ఆచారాలని ఆయన ఒక్కడు కాదనలేడు కదా?

ఈ పరిస్థితిలో రెండో కూతురు సీత పెళ్ళి దగ్గరికి వచ్చేసరికి ఆర్థికంగా ఆయన పూర్తిగా కృంగిపొయ్యాడు.

ఆదాయాన్ని మించి అవసరాలు, తలకుమించి అప్పులు. తెగని సమస్యలు. మోయలేని బాధ్యతలు. ఇంటి మీద కూడా అప్పు అయ్యింది. ఇల్లు అమ్మినా అప్పు తీరదు. సరికదా నిలువ నీడ లేకుండాపోతుంది.

తిన్నా తినకపోయినా స్వంత ఇల్లు గనుక సంసారం ఏదో గుట్టుగా సాగిపోతూంది.

కాని ఆడపిల్లల పెళ్ళిళ్ళు ఎలా జరగాలి?

కొండలా పెరిగిపోతున్న అప్పు ఎలా తీరాలి?

మగపిల్లలు చిన్నవాళ్ళు.

ముందుకు చూస్తే నుయ్యి. వెనక్కు చూస్తే గొయ్యి లాగ వుంది పరిస్థితి.

ఉన్న వూళ్లో కాలేజీ లేక ఆడపిల్లలకి పై చదువులు చెప్పించలేక పోయాడు. దగ్గర్లో వున్న పట్నం పంపించి హాస్టళ్ళలో వుంచే స్తోమతులేదు.

ఈ ఏడాది కొత్తగా కాలేజీ పెట్టటంచేత గిరిజని మాత్రం ఇంటర్‌లో చేర్పించాడు. కాని సీత, లక్ష్మి మెట్రిక్‌తో నే చాలించవలసి వచ్చింది. విశ్వేశ్వరయ్య శాయశక్తులా పెళ్లి సంబంధాలు చూస్తూనే వున్నాడు.

కాని ఒక్కటి కల్సిరాలేదు ...

గవర్నమెంట్ ఉద్యోగం చేసే పిల్ల కావాలని, పిల్ల తెల్లగా అందంగా వుండాలని, ఉద్యోగం చెయ్యకపోయినా డిగ్రి వుండాలని,కట్నం పాతిక వేలకి తగ్గినా ఒప్పేది లేదని, అల్లుడికి కలర్ టి. వి.యో లేక స్కూటరో పండక్కి కానుకగా ఇవ్వాలని ...

ఇలా రకరకాలుగ రూల్సు పెట్టి గొంతెమ్మ కోరికలు కోరుతున్నారు మగపిల్లలున్న తల్లిదండ్రులు. కట్నం మాట అటుంచి, పెళ్లి ఖర్చు భరించే శక్తి కూడా లేదు విశ్వేశ్వరయ్యకి.

చూస్తూ వుండగానే సీతకి పాతికేళ్ళు వచ్చేశాయి ...

సుభద్రమ్మ కూతుళ్ల పెళ్లి గురించి దిగులుపడిపోయింది.

"దీనికి పెళ్లి యోగం లేదేమో. లేకపోతే ఇన్ని సంబంధాలు వచ్చినా ఒక్కటి కుదరకుండా పోతాయా?" అని నిత్యం కుమిలిపోతూ ఉంటుంది సుభద్రమ్మ ...

సరిగ్గా ఇటువంటి పరిస్థితిలో విశ్వేశ్వరయ్యకి దూరపు బంధువు, ఆత్మీయుడు అయిన శివరావు సీతకి ఒక మంచి సంబంధం తీసుకువచ్చాడు.

పెళ్లికొడుకు పేరు ప్రభాకర్. పెద్ద బిజినెస్ మాగ్నెట్. వయస్సు ఇరవై ఎనిమిది సంవత్సరాలు. దగ్గర్లో వున్న సిటీలో వుంటాడు. తల్లి తండ్రులకి ఒక్కడే కొడుకు. లక్షల ఆస్తికి ఏకైక వారసుడు. అందగాడు. అయితే అతనికిది రెండవ పెళ్లి!

మొదటి భార్యకి ఇద్దరు పిల్లలు కూడా వున్నారు. బాగా చిన్న పిల్లలు.

పేద ఇంటి పిల్ల అయినా మంచి గుణగణాలు గల అమ్మాయి దొరికితే పిల్లల భవిష్యత్తు దృష్ట్యా మళ్లీ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

శివరావు సీత కోసం ఈ సంబంధం తీసుకువచ్చాడు.

చందమామలో మచ్చలా రెండవ పెళ్ళి అన్న చిన్న లోపం తప్పించి మిగతా అన్నింటా ప్రభాకర్ వున్నతుడు. సీతలాంటి పేద యింటి ఆడపిల్లలకి అందని చందమామ. కలల రాకుమారుడు. కాని విధి అతన్ని చిన్న చూపు చూసింది.



జీవితం చేజారిందా

సీత వయసుమీరి పోతోంది. పెద్ద చదువు లేదు. కట్నం ఇవ్వలేదు.

ఈ పరిస్థితిలో ఉభయతారకంగా వుంటుందని ఈ సంబంధం తీసుకువచ్చాడు శివరావు.

ఎంతో తర్జన భర్జనలు పడి, బాగా ఆలోచించిన మీదట వేరే గత్యంతరం లేక పరిస్థితులకి తల ఒగ్గారు విశ్వేశ్వరయ్య దంపతులు.

"అతనికిది రెండవ పెళ్ళి" అన్న విషయం మనసులో "ముల్లు"లా గుచ్చుతున్నా ఇరుగు పొరుగమ్మల సూటి పోటి మాటలు, తల్లి తండ్రుల ఇబ్బందులు, చితికిపోయిన తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులు చూడలేక మనసుకి సర్ది చెప్పుకుని జీవితంలో "రాజీ" పడదామనుకుంది సీత.

దాని పర్యవసానమే ఈ రోజు జరగబోయే పెళ్ళిచూపులు.

ఆడపిల్ల బ్రతుకుతో "రాజీ" పడటం, సర్దుకు పోవటం అన్న పదానికి బీజాక్షరం పడటం సరిగ్గాఇక్కడే మొదలవుతుంది.

* * * *

సాయంత్రం ఐదు గంటలు దాటుతూంది.

పెళ్ళివారి కోసం అంతా ఎదురు చూస్తున్నారు.

సుభద్రమ్మ కాఫీ, ఫలహారాలు అన్ని సిద్ధం చేసుకొని పళ్ళాలు, పళ్ళు ... అన్ని రెడీగా వంటగదిలో అమర్చుకొంది.

మధ్య హాలులో జంబుకానా పరిచి అటు వైపు వరసగా అరడజను కుర్చీలు వేశారు.

సీత ముస్తాబు ముగించుకుని ఆఖరిసారిగా అద్దాన్ని చేతుల్లోకి తీసుకుని తన ముఖాన్ని మళ్ళీ ఒకసారి పరిశీలనగా చూసుకొంది.

చిన్న ప్రింట్ వున్న లేత నీలిరంగు ఖటావ్ వాయిల్ చీర, నీలిరంగు జాకట్టు ధరించింది. చెవులకి నీలిరంగు డ్రాప్స్. మెడలో ఆర్టిఫిషియల్ ముత్యాలదండ.

ఒంకీలు తిరిగి నల్లగా నిగ నిగలాడుతూ తాచుపాములా వున్న బారి జడ, సోగలుదేరి మీనాల్లా వుండే పెద్ద కళ్ళు ఆమెకి పెట్టని ఆభరణాలు.

చామనఛాయ రంగుతో, తీర్చి దిద్దినట్లుండే కనుముక్కు తీరుతో ఎత్తుగా కాస్త బొద్దుగా వుంటుంది సీత.


"ఎవ్విరి గూస్ ఈజ్ ఎ శ్వాన్

అండ్ ఎవ్విరి గరల్ ఈజ్ ఎ క్వీన్" - అంటాడు 'ఛార్లెస్ కింగ్స్లే!'

చూసే కళ్ళకి అందం తెలిస్తే, మనసు- వుంటే ప్రతి ఒక్కరి కళ్ళకి సీత అందంగానే కనిపిస్తుంది.

కాని ...

డబ్బు మదంలో కళ్ళకి పొరలు క్రమ్మినవారి కళ్ళకి మాత్రం సీత అందం కనిపించదు.



మరి ... ఈ రోజుల్లో ఆడపిల్ల గుణానికి, అందానికి మించి ఆమె తెచ్చే వరకట్నానికే ప్రాధాన్యత ఎక్కువ. మగాడి అభిరుచి అంత గొప్పగా ఏడిసింది!

అందుకే ఇరవై నాలుగు వసంతాలు నిండినా సీత ఇంకా పెళ్ళి కాకుండానే మిగిలిపోయింది.

గతంలో ఎన్నో సంబంధాలు వచ్చి తిరిగిపొయ్యాయి.

వృధా శ్రమే మిగిలింది.

కాని ఫలితం దక్కలేదు. అందువల్ల విసిగి పోయిన సీత తండ్రి విశ్వేశ్వరయ్య అసలు చూడటం మానివేశాడు. కాని శివరావ్ ద్వారా ప్రభాకర్ విషయం సంప్రదింపులు జరిగాయి.

అతను రెండో పెళ్ళివాడయినా ఇంటిల్లిపాది సుముఖంగానే ఉన్నారు. ఈ సంబంధం ఖాయం అయితే చాలని ఆరాటపడుతున్నారు.

ఇంకొక గంటలో పెళ్ళివారు పట్నం నుంచి చూపులకి రానే వస్తున్నారు.

సీత ముస్తాబు ముగించుకుని అద్దం గూట్లో పెట్టింది.

చెల్లెలు అందించిన పూలదండ జడలో పెట్టుకుంటూ తనలో తనే చిన్నగా నిట్టూర్చింది.

"ఏమిటో ... ఈ అలంకరించుకోవటాలు ... ఆర్భాటాలు. ఆశానిరాశ! అసలు ... ఈ పెళ్ళి జరిగేదేనా? ఇట్లా ఇప్పటికి ఎన్నిసార్లు భంగపడలేదు? అవమానంతో తన మనసు ..."

"ఒసేయ్ సీతా! సీతా!" తల్లి పిలుపుకి నిరాశక్తంగా తల తిప్పింది.

సుభద్రమ్మ చాటంత ముఖం చేసుకుని హడావుడిగా లో పలికి వచ్చింది.

"ఇదుగో! శేషమ్మ పిన్నిని అడిగి గొలుసు తెచ్చాను. వేసుకో ..." సంబరంగా కొంగు ముడి విప్పి రెండు పేటల చంద్రహారం బయటికి తీసింది.

అంతవరకు ప్రశాంతంగా వున్న సీత వదనం ఒక్కసారి మలినం అయింది. తీవ్రతతో ఆమె కనుబొమలు ముడిపడ్డాయి.

"అమ్మా! నేను వద్దన్నానా? మళ్ళీ ఎందుకు అడిగి తెచ్చావ్?"

"అదేవిటే సీతా! పెళ్ళి చూపుల్లో ఆ పూసలదండ వేసుకుంటే ఏం బాగుంటుంది చెప్పు? పెళ్ళి కొడుకు ఒక్కడే అయితే ఫరవాలేదు. కానీ.... ఆ పిల్లాడి తల్లి, తండ్రి కూడా వస్తున్నారుట. వాళ్ళు అసలే భాగ్యవంతులు...."

విసుగ్గా చూసింది సీత.

"అమ్మా! వాళ్ళు భాగ్యవంతులు అయితే కావచ్చు కాని మనం పేదవాళ్ళం అని తెల్సు. శివరావ్ బాబాయ్ మన గురించి వాళ్ళకి అన్ని వివరంగా చెప్పే తీసుకు వస్తున్నాడు. ఇంకా ఎందుకమ్మా ఈ లేనిపోని ఆర్భాటం? వాళ్ళు ఇష్టపడాల్సింది నన్నుకాని నా గొలుసుని కాదు. లేని గొప్పలు ప్రదర్శించాల్సినంత ఖర్మం ఏం పట్టింది? నేను రోజూ ఎలా వుంటానో ఇప్పుడూ అలానే వుంటాను. ఈ పూసల దండ వేసుకోవటం నీకు ఇష్టంలేకపోతే చెప్పు. తీసేస్తాను. అంతేగాని ఆ ఎరువు సొమ్ము మాత్రం నాకు అక్కర్లేదు.

నిక్కచ్చిగా చెప్పింది సీత.

అసలు.... గంగిరెద్దులా అలంకరించుకోవటం, పెళ్ళి చూపుల పేరిట అంగట్లో బొమ్మలా సిద్ధం కావటం, వాళ్ళచేత "నచ్చలేదు" అనిపించుకోవటంతోనే ఆమె సున్నితమైన "మనసు" దెబ్బతింది. "పెళ్ళి" అంటే ఒక విధమైన నిరాశక్తత ఏర్పడింది. దానికితోడు తల్లి చాదస్తం.

అసలు ఈ పెళ్ళి జరిగేదెంతో జరగనిదెంతో . కాని.... ముక్కూ మొగం ఎరగని ఒక పరాయి మొగవాడు పెళ్ళి చూపుల పేరుతో ఎగాదిగా నఖశిఖ పర్యంతం చూడటం, అర్థమైన చెత్త ప్రశ్నలు వెయ్యటం ఆత్మాభిమానం గల ఆడపిల్ల హృదయానికి కత్తికోత అనిపిస్తుంది.

"అదికాదు తల్లి? నీకు....."

సుభద్రమ్మ కూతురికి ఏదో చెప్పబోయింది.

సీత కస్సుమంది.

"అమ్మా! నన్ను విసిగించకు. నీకు అంత మోజుగా వుంటే ఆ గొలుసు నువ్వేసుకో. అంతేగాని నేనుమాత్రం పొరపాటున కూడా వేసుకొనేదిలేదు......"

చివ్వున మొఖం తిప్పుకుంది సీత.

క్షణంలో ఆమె వదనం శ్రావణ మేఘం అయ్యింది. కంటి కొసల్లో కన్నీటి

బిందువులు ముత్యాల్లా మెరిశాయి.

గోడవారగా చాప మిద కూర్చుని పూల మాల కడుతున్న లక్ష్మి కలుగ చేసుకుంది.

"అబ్బ! పోన్లే అమ్మ! నిదంత చాదస్తం. అయినా ఇప్పుడు అక్కకి ఎం తక్కువ అయ్యిందని? కట్టుకున్నది వాయిల్ చీర అయినా పెట్టుకొన్నది పూలదండే అయినా అక్క చూడు ఎంత అందంగా వుందో? వాళ్ళు చూడాల్సింది మన అక్కనిగాని ఈ హంగులు కాదమ్మా మనం పేదవాళ్ళం అని. కట్న కానుకలు ఇచ్చుకోలేం అని వాళ్ళకి తెల్సు. అన్ని తెలిసి వీళ్ళు మన ఇంటికి వస్తున్నారు.ఇంకా ఎందుకమ్మా నీకి ఆడంబరం?"

లక్ష్మి అక్కకి వంతపాడి మృదువుగా తల్లిని మందలించింది.

ఆ మాటతో సుభద్రమ్మ మొఖం చిన్నబోయింది.

"ఏదో నే తల్లి? మీరంతా చదువుకున్న వాళ్ళు ఫ్యాషన్గా మాట్లాడతారు. నేనా పూర్వకాలం దాన్ని. పిల్ల మెళ్ళో చిన్నం ఎత్తు బంగారం లేకుండా పెళ్ళి చూపులు చూపిస్తే ఈ తల్లి మనసు....." సుభద్రమ్మ గొంతు దుఃఖంతో భారం అయ్యింది.

"పోన్లెండి సుభద్రమ్మ గారూ! ఈ కాలం పిల్లలంతా ఇంతే. మా అమ్మాయి సరోజ. ఇదే ధోరణి. ఆ గొలుసు ఎలాగూ తెచ్చారు గనక మీరు వేసుకోండి. పెద్దవారు నిండుగా వుంటుంది" అంది వంట గది గడపలో కూర్చొన్న ప్రక్కింటి శారదంబ. సాయంగా వుంటుందని సుభద్రమ్మ పిలిస్తే వచ్చి కూర్చుంది.

ఈ రోజు సీతకి జరుగుతున్న పెళ్ళి చూపులు దాదాపు లాంఛనంగానే అని చెప్పవచ్చు.

గత నాల్గు నెల్లుగ ఈ సంబంధం నలుగుతూంది. మధ్యవర్తిగ శివరావు అన్ని సంప్రదింపులు జరిపాడు. వాళ్ళు సీత ఫోటో కూడా అడిగి తీసుకున్నారు.

ఈ రోజు లాంఛనంగా పెళ్ళి చూపులు జరిపించి పెళ్ళి కొడుకు ఒప్పుకొంటే తాంబూలాలు పుచ్చుకొని ముహూర్తం నిర్ణయించాలన్న ప్రయత్నంలో వున్నారు పెద్దలంతా.

ఈ పెళ్ళి విషయంలో ఇరుపక్షాల పెద్దలు సుముఖంగానే వున్నారు.

కాని పెళ్ళి కొడుకు ప్రభాకర్ ఎందుకో కాస్త సంశయంగా వున్నాడు. అతని నిర్ణయంమీదే సీత భవిష్యత్తు ఆధారపడివుంది.

సాయంత్రం ఆరు గంటలు కావస్తుంటే ఇంటి ముందు "కీచు...." మన్న చిన్న శబ్దంతో కారు ఆగింది.

రాజహంసలా రెక్కలార్చుకుని తెల్లగా మెరుస్తున్న ఆ కారుని వీధి వీధంతా కళ్ళు వెడల్పుగా చేసుకుని చూడసాగారు.

"విశ్వేశ్వరయ్య కూతురికి మంచి సంబంధమే తెచ్చాడు. మొత్తానికి సీత అదృష్టవంతురాలు...." అని చెప్పుకున్నారు.

నవయవ్వనంలో సిరులు చిందిస్తూ ఠీవిగా కారు దిగి లోపలికి వస్తున్న ప్రభాకర్ని చూడగానే సుభద్రమ్మ హృదయం పట్టరాని ఆనందంతో వుప్పొంగింది.

సంతోషంతో గుండెల మీద చెయ్యి వేసుకుని "అమ్మో! మా అల్లుడు ఎంత గొప్పవాడో ...." అనుకొంది సంబరంగా.

అరచెయ్యి వెడల్పు జరి అంచు పట్టుచీరతో ఒంటి నిండా నగలతో అతని తల్లి కారు దిగింది.

ఆఖర్న ప్రభాకర్ తండ్రి, శివరావు, శాస్త్రిగారు కారు దిగారు.

విశ్వేశ్వరయ్య దంపతులు అందర్ని చిరునవ్వుతో సాదరంగా లోపలికి తీసుకు వచ్చారు. ఏ ఆర్భాటాలు లేకుండా పెళ్ళి చూపులు నిరాడంబరంగా జరిగి పొయ్యాయి.

నమ్రతగ సౌమ్యంగా వున్న సీత అందరికి నచ్చింది.

ఆమెని చూడగానే ప్రభాకర్కి కూడా ఆందోళన తగ్గి మనసు కాస్త కుదుట పడినట్టు అయ్యింది.

"మా విశ్వేశ్వరయ్య పిల్లలు అని చెప్పటం కాదు గాని పిల్లలంతా గుణవంతులు, పనిమంతులు. ఇంక అందచందాలు మీరు చూస్తూ వున్నవే. ఏదో.... వాడి ఆర్థిక పరిస్థితి చితికిపోబట్టి ఆడపిల్లల పెళ్ళిళ్ళు చెయ్యలేక పొయ్యాడు గాని మచ్చలేని కుటుంబం మా విశ్వంది....." అన్నాడు శివరావ్ పెళ్ళి

జీవితం చేజారిందా

కొడుకు తండ్రి రఘునాధయ్యతో.

ఆయన హుందాగా చిరునవ్వు చిందించాడు.

"అమ్మాయికేం...? పేరుకి తగినట్లు లక్షణంగా వుంది. మా అబ్బాయికి నచ్చితే మాకేం అభ్యంతరం లేదు." అన్నాడు భార్యకేసి, కొడుకుకేసి సాభిప్రాయంగా చూస్తూ.

"అవును ఒదినగారూ! మీ సీత నాకూ ఎంతో నచ్చింది. తల్లిలేని ఆ పసివాళ్ళకి ఎలాంటి అమ్మాయి అయితే బాగుంటుంది అనుకున్నానో... మీ సీత అచ్చం అలాగ ఒద్దికగా వుంది. నాకు అన్ని విధాల మీ సంబంధం నచ్చింది" అంది నిండు మనసుతో సీతవైపు ఆప్యాయంగా చూస్తూ వరలక్ష్మమ్మ.

ఆ మాటతో సుభద్రమ్మ మొఖం వికశించింది. శివరావ్ ప్రభాకర్ వైపు సాభిప్రాయంగా చూశాడు.

ప్రభాకర్ గంభీరంగా కుర్చీలోంచి లేచి వీధివైపు వసారాలోకి వెళ్ళాడు.

విషయం ఏమిటో కనుక్కొనేందుకు శివరావుకూడా లేచి అతని వెనకాలే వెళ్ళాడు.

"అమ్మాయితో మాట్లాడుతూ వుండండి ఒదినగారూ! నేను ఇప్పుడే వస్తాను." అంటూ సుభద్రమ్మ ఫలహారాలు ఏర్పాటు చూడటం కోసం వంటగదిలోకి వచ్చింది.

సీత మౌనంగా తల వంచుకుని కూర్చుంది. ఆమె అలా కాస్త ఒంగి కూర్చున్నప్పుడు జడలో పెట్టుకున్న పూలదండ కొద్దిగా మెడమీదుగా జారి ముందుకి వాలింది. రెండు కనుబొమ్మల మధ్య ఎర్రని కుంకుమబొట్టు.... గాలికి నుదుటి మీద అల్లరిగా కదిలే ముంగురులు.... ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి.

వాల్చుకున్న ఆమె విశాలమైన కనురెప్పల్లో పరదాలమాటున నును ఎగ్గు దోగాడుతూంది. బిడియంతో మందార మొగ్గగా ఆమె పెదాలు ముడుచుకున్నాయి.

ఆ భంగిమలో సీతని చూస్తుంటే వరలక్ష్మికి ఎంతో ముచ్చట అనిపించింది.

అప్రయత్నంగా మరణించిన కోడలు "సంధ్య" జ్ఞాపకం వచ్చింది.

నిజానికి ఆవిడకి అప్పట్లో కొడుకు ఆ సంధ్యని చేసుకోవటం ఇష్టంలేదు.

ఆవిడకి ఒక్కడే కొడుకు. కూతుళ్ళులేరు. అందుకే రాబోయే కోడలు మీద ఎన్నో ఆశలు పెట్టుకొంది.

కోడలే కూతురు అనుకుంది.

తన కోడలు చక్కగా పట్టుచీర కట్టుకుని, ఒంటినిండా నగలతో పసుపు రాసిన పాదాలతో నట్టింట్లో తిరగాలని ఆవిడ కోరిక.

జడనిండా పూలు పెట్టుకుని, కళ్ళనిండా కాటుకతో తన కోడలు తన ఆచారాలకి, అభిరుచులకి అనుగుణంగా వుండాలని, తను పూజముందు కూర్చుంటే కోడలు ఓ రెండు రామదాసు కీర్తనలు పాడి వినిపించాలని, తనకి ఓపిక లేనప్పుడు రామాయణమో, భాగవతమో చదివి అర్థం బోధించాలని..... రాబోయే కోడలు గురించి ఆశలు పెట్టుకొంది వరలక్ష్మమ్మ.

కాని సంధ్య ఆవిడ ఆలోచనకి పూర్తి విరుద్ధంగా వుంది.

కత్తిరించిన జుట్టు 'స్ట్రెప్' చేసి భుజాలనిండా పరిచినట్లు ఒదిలేసి "క్లిప్స్" బిగించేసింది. ఇంట్లో వున్నంతసేపూ "మాక్సీలు" వేసుకొనేది. కొత్త ఫ్యాషన్‌లో నగల మ్యాచింగ్స్ పెట్టుకొనేది. పైగా సంధ్యకి సంగీతం అంటే చిరాకు. ఎప్పుడూ "టేప్‌లో" "వెస్ట్రన్ మ్యూజిక్" పెట్టుకొని తనూ చిన్నగా హమ్మింగ్ చేస్తూ వుండేది.

ఆ అమ్మాయిని చూడగానే ఆవిడకి ఎంతో నిరాశ అనిపించింది. అయినా కొడుకు మాట కాదనలేక.... కొడుకు మనసు నొప్పించటం ఇష్టంలేక ఆ సంధ్యని కోడలుగ ఆహ్వానించింది.

కాని.... ఇప్పుడు.... ఎదురుగా... ముగ్ధలా కూర్చున్న సీతని చూస్తుంటె ఆవిడకి ప్రాణం లేచి వచ్చినట్లు అయ్యింది.

తను ఎలాంటి అభిరుచితో కోడల్ని వూహించుకుందో... ఆ వూహలకి ప్రాణం పోసినట్లు సీత కళ్ళకి విందులు చేసింది.

"అమ్మాయితో ఏమన్నా మాట్లాడండి" అన్నాడు శాస్త్రిగారు.

వరలక్ష్మమ్మ చిరునవ్వు చిందించింది.

"అమ్మాయిని చూస్తుంటేనే కడుపు నిండినట్లుంది. ఇంక మాటలెందుకు శాస్త్రిగారూ?" అని సీతవైపు అభిమానంగా చూస్తూ....

"అమాయ్? అన్నట్లు నీకు సంగీతం వచ్చా?" అంది ఆసక్తిగా...

(సీతకూడా ప్రత్యేకంగా సంగీతం నేర్చుకోలేదు. కాని పాడుతుంది. అంతా వినికిడి సంగీతమే. ఆమె కంఠం శ్రావ్యంగా వుంటుంది. వసంతంలో లేతమావి చిగురు మెక్కి కోయిలగొంతు సవరించుకున్నట్లు సీత కంఠంలో ఒక విధమైన "హాయి" వుంది)

అప్పుడే లోపల్నించి ఫలహారాల ప్లేటు పట్టుకుని వస్తున్న సుభద్రమ్మ ఆ మాట వింది.

"మా సీతది చక్కటి గొంతు ఒదినగారూ! ఏదో ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రత్యేకంగా నేర్పించలేక పొయ్యాంగాని.... రామ కీర్తనలు, త్యాగయ్య కృతులు పాడుతుంది..."

ఆ మాటతో వరలక్ష్మమ్మ మొఖం వికసించింది.

"అయితే ఇంకేం? మన మేమన్నా కచ్చేరీల చెయ్యబోతున్నామా? ఇంట్లో పాడుకొందుకు ఆ మాత్రం చాలు... ఓ పాటపాడు సీత! నాకు సంగీతం అంటే చాలా ఇష్టం..." అంది టిఫిన్ ప్లేటు అందుకుంటూ.

"........... ...."

సీత "ఊఁ.... అనలేదు ఆఁ" అనలేదు తలదించుకొని నిశ్శబ్దంగా వుండిపోయింది.

ఆమెకి ఎందుకో పాడాలనిలేదు.

కాని సుభద్రమ్మ వూరుకోలేదు.

"అదేమిటే సీత! అత్తయ్యగారు అంత ముచ్చట పడుతుంటే.... ఓ పాట పాడుతల్లీ... ఇక్కడ పరాయివాళ్ళు ఎవరున్నారు?" అంది కాస్త మందలిస్తున్నట్లు.

ఓరగా తలయెత్తిన సీతకి ఎదురుగా కుర్చీలో పెళ్ళికొడుకు తండ్రి... నిశితంగా తనకేసి చూస్తూ కనిపించటంతో తిరిగి చప్పున తలదించుకుంది.

"పాడుతల్లీ. భరవాలేదు. అంతా మనవాళ్ళు." అన్నాడు శాస్త్రిగారు అభయం ఇస్తున్నట్లు.

ఇంక సీతకి తప్పలేదు.

బాసింపట్టు వేసుకొని కూర్చుని మృదువుగా కుడిచేతి వ్రేళ్ళతో "ఆదితాళం" లయ వేస్తూ–

"పూర్ణ చంద్రిక రాగంలో"–

"తెలిసి రామ చింతనతో నామము చేయవే మనసా...." అని పాడింది.

....

"అజయనుచా మేషమునకు పేరు
నిజకోరిక లేలా యీడేరు
అజుడని వాగేశ్వరునికి పేరు
విజయము కల్గును త్యాగరాజ నుతుని"

అని పాడుతూంటే ఆమె కంఠంలో మధుర రసం భక్తిభావం చింది శ్రోతల్ని ఆనందాబ్ధిలో ముంచి ఓలలాడించింది.

మెత్తటి పూలరేకుల మీద తేనె చుక్కలు జారుతున్నట్లున్న ఆమె కంఠ మాధుర్యానికి పెళ్ళిపెద్దలు ముగ్ధులయ్యారు.

మరి పైస్థాయి సంచారం చెయ్యకుండా మధ్యమంలోనే కీర్తన పూర్తి చేసింది.

(ఇంకా ఉంది)

సినిమా విశేషాలు

వి. మధుసూదనరావు దర్శకత్వంలో రామోజీరావు కొత్త చిత్రం "మల్లె మొగ్గలు"

"ప్రతిఘటన – చిత్రంతో మన రాష్ట్రాన్ని ఒక ఊపు ఊపిన ఉషాకిరణ్ మూవీస్ వారి "మల్లె మొగ్గలు" బహు జనరంజకంగా తయారైంది. సిద్ధహస్తులు వి. మధుసూదనరావు దర్శకత్వంలో రాజేష్, సాగరిక, కోట శ్రీనివాసరావు, చలపతిరావు, శాస్త్రి, మిఠాయి చిట్టి, నిర్మల, అన్నపూర్ణ, వై. విజయ, హైదరాబాద్ అన్నపూర్ణ పాల్గొన్నారు. సి. ఎస్. రావు కథ, మాటలు రాశారు. వేటూరి గీతాలకు రమేష్‌నాయుడు స్వరకర్త. నవకాంత్ ఛాయ, అట్లూరి రామారావు నిర్మాణ సారథ్యంతో రామోజీరావు నిర్మాత.

సి. ఎస్. రావ్. దర్శకత్వంలో "శ్రీ వేమన చరిత్ర"

ఫిబ్రవరి 14 నుంచి మార్చి 12 వరకు మొదటి షెడ్యూల్ పూర్తి చేశాం. తదుపరి షెడ్యూల్ ఏప్రిల్ 1 నుంచి 10 వరకు," అన్నారు సి. ఎస్. రావ్. బి. ఏ (లిట్.). ఈయన దర్శకత్వంలో హైదరాబాద్ వాస్తవ్యులు మండవ గోపాలకృష్ణ నిర్మించే రాధా మాధవ చిత్రవారి పై చిత్రంలో వేమనగా విజయచందర్, అభిరాముడుగా చంద్రమోహన్, అనవేమారెడ్డిగా కన్నడ నటుడు కల్యాణ్‌కుమార్, వేమన వదినగా కె. ఆర్. విజయ, విశ్వదాసిగా రమ్యకృష్ణ, సాక్షి రంగారావు, డాక్టర్ తంబు, వీరభద్రరావు, ధం, ఎస్. వరలక్ష్మి, పండరీబాయి, గౌరవ పాత్రలలో జగ్గయ్య, నారాయణరావు నటిస్తున్నారు. మోదుకూరి జాన్సన్ సంభాషణలకర్త. సత్యం స్వరకల్పనతో ఆత్రేయ, వేటూరి, సీతారామశాస్త్రి గీతాలు రాశారు. హరి అనుమోలు ఛాయ, దిలీప్‌సింగ్ శిల్పం, వి. ఎస్. రంగస్వామి సహకార దర్శకత్వం, ఉమాశంకర్ (బాబు)కూర్పు నిర్వహిస్తున్నారు.

పద్మజ పిక్చర్స్ మూడవ చిత్రం

"మా ఆనవాయితీ ప్రకారం మా మూడవ చిత్రంలో కూడా ప్రతిభ ఉన్న కొందరు కొత్త కళాకారులను పరిచయం చేస్తున్నాం. బ్రేక్ డాన్స్ వగైరా అత్యాధునిక నృత్యాలలో పతకాలు పొందిన మోహన్‌కుమార్ అనే తెలుగు యువకుని, రాజకుమార్ అనే బహుమతులు పొందిన కుంగ్‌ఫ్యూ వీరుని, శేఖర్ అనే మార్షల్ ఆర్ట్స్ ప్రవీణుడ్ని పరిచయం చేస్తున్నాం. మార్చి 20 నుంచి 30, ఏప్రిల్ 20 నుంచి 30, మే 15 నుంచి 30 వరకు జరిగే మూడు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు పద్మజ పిక్చర్స్ అధినేత సి. హెచ్. నరసింహారావు. ఈయన మూడవ చిత్రంలో భానుచందర్, వేలు, పొట్టిప్రసాద్, రజని, చిత్ర, వై. విజయ, కె. సురేంద్రకుమార్, కృష్ణప్రసాద్, జయలలిత వగైరా నటవర్గం. సత్యానంద్ మాటలు, వి. ఎస్. నరసింహన్ సంగీతం, దివాకర్ ఛాయతో ఎం. నందకుమార్ దర్శకుడు.

నందమూరి సోదరులు నటించే "శ్రీలక్ష్మి"

"సంపన్నుల గృహాలలో పిల్లలు ఎలా అలక్ష్యానికి గురవుతారో, అలా గురయిన ఓ యువకుని విచిత్ర కథ... కె. భాగ్యరాజా కథకు గొల్లపూడి సంభాషణలు అదనపు ఆకర్షణ," అన్నారు బి. భాస్కరరావు. ఈయన దర్శకత్వంలో తాళ్ళూరి కృష్ణ సుందరరావు నిర్మించే కృష్ణ సినీ క్రియేషన్స్ వారి పై చిత్రంలో నందమూరి త్రివిక్రమరావు పుత్రులు కల్యాణచక్రవర్తి, హరీన్ చక్రవర్తి కలిసి తొలిసారిగా నటించడం మరో విశేషం. గొల్లపూడి, నూతన్‌ప్రసాద్, వేలు, సారథి, కె. కె. శర్మ, మాడా, పూర్ణిమ, అర్చన, వై. విజయ, రమాప్రభ పాత్రధారులు. సత్యం సంగీతం, ప్రసాద్‌బాబు ఛాయ, కుదరవల్లి నాగేశ్వరరావు శిల్పం. నాగరాజ్ ప్రొడక్షన్‌తో మునిరాజ్ సమర్పిస్తారీ చిత్రాన్ని.

సత్యనారాయణ సమర్పించే చిత్రంలో శోభన్‌బాబు, రాధిక

"ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు షెడ్యూల్స్‌లో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు కైకాల సత్యనారాయణ. ఈయన సమర్పించే రమా ఫిలిమ్స్ వారి చిత్రంలో శోభన్‌బాబు, రాధిక నాయికా నాయకులు. కె. మురళీమోహనరావు డైరెక్టరు. కె. నాగేశ్వరరావు ప్రొడ్యూసరు.

"మల్లె మొగ్గలు"లో సాగరిక, రాజేష్



కమలహాసన్, అంబిక, "సూర్యోదయం"లో





"గర్జించిన గంగ"లో జయసుధ, వరలక్ష్మి, సూర్యకాంతం



"సీతారామ కల్యాణం"లో బాలకృష్ణ, రమాప్రభ, రాజేష్

షూటింగ్ పూర్తయిన "గర్జించిన గంగ"

"మగువ మనసిస్తే కరుణామూర్తి, ఆగ్రహిస్తే ఆదిశక్తి - అనేది ముఖ్యాంశం. ఈ చిత్రంలో జయసుధ అపూర్వమైన నటన మహిళా ప్రేక్షకుల నయనాల్లో దుఃఖాశ్రువులూ, ఆనందబాష్పాలూ సృష్టిస్తుంది." అన్నారు కొమ్మినేని. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించిన జి.జి. ఆర్ట్స్ "గర్జించిన గంగ" చిత్రంలో శరత్‌బాబు, అర్జున్, పూర్ణిమ, బాలాజీ, గొల్లపూడి మారుతిరావు, వంకాయల, హేమసుందర్, త్యాగరాజు, గోకిన రామారావు, సూర్యకాంతం, వరలక్ష్మి, అనూరాధలతో పాటు సంభాషణలకర్త కాశీ విశ్వనాథ్ కూడా నటించారు. ఇళయరాజా సంగీతం, కబీర్‌లాల్ ఛాయ, దిలీప్‌సింగ్ శిల్పం, జయప్రసాద్‌రెడ్డి సహకార దర్శకత్వం, బాలు కూర్పుతో జి. గన్నయ్య నిర్మాత.



ఇదేదో రెండర్థాల సినిమాలా వుంది!

"కనకదుర్గ వ్రత మహాత్మ్యం" చివరి షెడ్యూల్

"మార్చి 1 నుంచి 8 వరకు ఔట్‌డోర్‌లో జరిగిన షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తయింది." అన్నారు కె. మహేంద్ర. ఈయన, కె. ప్రకాష్‌రెడ్డి కలిసి నిర్మించిన శివశక్తి ఆర్ట్స్‌వారి పై చిత్రంలో నరసింహరాజు, నళిని నాయకానాయికలు. పరమేశ్వరుడుగా రామకృష్ణ, పార్వతిగా ప్రభ, నారదుడుగా నూతన్‌ప్రసాద్, మాంత్రికుడుగా వంకాయల, ఇతర పాత్రలలో జీవా, సుత్తి వీరభద్రరావు, నర్రా, త్యాగరాజు, జయమాలిని, అనూరాధ నటించారు. పేరాల కథ, మాటలు రాశారు. రాజశ్రీ గీతాలను శంకర్ గణేశ్ స్వరపరిచారు. డబ్ల్యు. ఆర్. చంద్రన్ ఛాయ, నాగరాజన్ శిల్పం, దిలీప్ సహకార దర్శకత్వం, డి. ప్రసాద్ ప్రొడక్షన్, అప్పారావు సహాయ దర్శకత్వం, నాయని మహేశ్వరరావు కూర్పు, జె. ఉదయకుమార్ నిర్వహణతో బి. విఠల ఆచార్య శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు.



పద్మనాభం, శైలశ్రీ "మృత్యుంజయుడు"లో



"డాకూరాణి"లో సిలోన్ మనోహర్, వంకాయల, సుదర్శన్

లక్ష్మీ ఫిలింస్ డివిజన్

బాలు మహేంద్ర



నిరీక్షణ

LAKSHMI PUBS

జంధ్యాల ఆత్రేయ ఇళయరాజా

లక్ష్మీఫిలింస్



"మానవుడు – దానవుడు"లో రజని, మోహన్‌బాబు

చక్కని చిత్రం తీయాలనే నా వాంఛ ఇంత కాలానికి నెరవేరింది. నాకు ప్రోత్సాహాన్ని, సలహాలను, సూచనలను ఇస్తూ, ఈ చిత్ర నిర్మాణానికి ముఖ్య కారకులైన పరుచూరి బ్రదర్స్‌కి ఎంతైనా కృతజ్ఞుడ్ని," అన్నారు వీరావేశ పాత్రలలో తనకు తానే సాటి అనిపించుకున్న శివకృష్ణ. ఈయన పోలీసు ఆఫీసర్‌గా ప్రధాన పాత్ర నిర్వహిస్తూ, సమర్పించే ఈ చిత్రానికి వేటూరి గీతాలు, రాజన్–నాగేంద్ర సంగీతం, ప్రసాద్ బాబు ఛాయ, రంగారావు శిల్పం, అప్పారావు సాహసాలు, రాజ్‌కుమార్– చరణ్ ప్రొడక్షన్, శాయికృష్ణ– భాస్కర్– కె.వి.జి.కె. రాజు సహకార దర్శకత్వం, గౌతంరాజు కూర్పుతో ఎ. మోహన్‌గాంధి దర్శకుడు. రజని నాయిక. పూర్ణిమ, అనూరాధ, అల్లు రామలింగయ్య, వేలు, రాళ్ళపల్లి, చలపతిరావు, రాజ్‌వర్మ, ఒక కీలకమైన పాత్రలో పరుచూరి గోపాలకృష్ణ నటిస్తున్నారు.

కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఎస్. గోపాల్‌రెడ్డి కొత్త చిత్రం "మన్నెంలో మొనగాడు"

"మార్చి 7 నుంచి 20 వరకు అరకులోయలో మొదటి షెడ్యూల్ జరిపాం. ఏప్రిల్ 1 నుంచి 10 వరకు జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు భార్గవ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ అధినేత ఎస్.

సినిమా

"వివాహబంధం"లో మురళీమోహన్, జయసుధ

"మేరేజస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ అన్నారు. ఇది మనుషులుగాని, చట్టాలుగాని విడదీయని బంధం.... విశేషంగా మహిళలను ఆకర్షించే ఇతివృత్తం. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 15 వరకు మొదటి షెడ్యూల్ జరిపాం. ఏప్రిల్ 4 నుంచి 18 వరకు జరిగే షెడ్యూల్‌తో షూటింగంతా పూర్తయిపోతుంది," అన్నారు జి. రామమోహనరావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జి. రామలింగరాజు సమర్పించే సుగీతా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ వారి ఈ చిత్రంలో మురళీమోహన్, జయసుధ, ప్రభాకరరెడ్డి, కాంతారావు, గిరిబాబు, పుష్పలత, కె. విజయ, చిత్ర, మమత, శ్రీదుర్గ, కోట శ్రీనివాసరావు, బెనర్జీ, హరి నటిస్తున్నారు. సత్యానంద్ సంభాషణలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. హరి ఛాయ, భాస్కరరాజు శిల్పం, జి. వి. సుబ్బారావు ప్రొడక్షన్, సి. పుల్లారావు సహకార దర్శకత్వం, డి. వెంకటరత్నం కూర్పుతో బి. హెచ్. సత్యనారాయణరాజు, ఎస్. విజయరామరాజు నిర్మాతలు.

శివకృష్ణ సమర్పించే జాగృతీ ఆర్ట్ పిక్చర్స్ చిత్రం

"ఈ చిత్రంలో కథే హీరో. నా అభిరుచి మేరకు

మద్రాసులోని సుప్రసిద్ధ సాంస్కృతిక సంస్థ "కళాసాగర్" ఆధ్వర్యంలో ఇటీవల మదరాసులో విజయవాడవారి "ఇదేమిటి?" నాటకం ప్రదర్శనానంతరం ప్రముఖ రచయిత శ్రీ గణేష్ పాత్రో ద్వారా కళాసాగర్ ఘన సత్కారాన్ని పొందుతున్న ప్రముఖ దర్శకుడు శ్రీ జంధ్యాల.




గోపాలరెడ్డి. ఈయన నిర్మించే పై చిత్రంలో అర్జున్, గొల్లపూడి మారుతిరావు, వై. విజయ, వెన్నెల అనే నవనటి, విలన్‌గా మదన్ అనే నవ నటుడు పాల్గొంటున్నారు. గణేశ్‌పాత్రో మాటలు, సి. నారాయణ రెడ్డి పాటలు, కె. వి. మహాదేవన్ సంగీతం, పి. లక్ష్మణ్ ఛాయ, సాహుల్ సాహసాలు, కె. రామలింగేశ్వరరావు శిల్పం, రావుశ్రీ సహదర్శకత్వం, రావు వెంకటేశ్వరరావు ప్రొడక్షన్, కె. సత్యం కూర్పుతో ఎం. రంగారెడ్డి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. కోడి రామకృష్ణ డైరెక్టరు.

బాలయ్య దర్శకత్వంలో ప్రతిభ గల కొత్త హీరోతో "పసుపుతాడు"

అమృతాఫిలిమ్స్ వారి చిత్రాలలో కథ ట్రంప్‌కార్డ్. ఎం. బాలయ్య సమకూర్చిన ఎన్నో చిత్రకథలు తమిళ, హిందీ భాషల్లో పునర్నిర్మింపబడ్డాయి. అలపర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావు నిర్మించే 10వ చిత్రం కూడా ఆ కోవకు చెందిందే. "ఇది రొమేంటిక్ కామెడీ. ఫామిలీ సెంటిమెంట్ కూడా. విశేషంగా మహిళలను ఆకర్షించే ఇతివృత్తం" అన్నారు ఎం. బాలయ్య, బి.ఇ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే "పసుపుతాడు" చిత్రంలో వాచకాంగికాభినయంలో, డాన్సులో, ఫైట్సులో సుశిక్షితుడైన స్ఫురద్రూపి, ప్రతిభాశాలి తులసీరాం, బి. కాం హీరో. శరత్‌బాబుది కూడా హీరోతో సమానం గల పాత్ర. రాధ ద్విపాత్రధారిణి. నూతన్‌ప్రసాద్, అల్లు రామలింగయ్య, ప్రసాద్‌బాబు, దేవదాస్ కనకాల, సాక్షి రంగారావు, అన్నపూర్ణ ఇతర పాత్రధారులు. ఏప్రిల్ 4 న షూటింగ్ మొదలైంది. పూసల సంభాషణలకర్త. చక్రవర్తి స్వరకల్పనలో కొసరాజు, సీతారామశాస్త్రి, జాలాది గీతాలు రాశారు. ఎం. జి. ఆర్. మణి ఛాయ, కె. ఎల్. ధర శిల్పం, ప్రసాద సహకార దర్శకత్వం, ఎస్. పి. ఎస్. వీరప్ప కూర్పు, సత్యానాయుడు సహదర్శకత్వం, రవి ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు. మూడు మాసాల్లో చిత్రీకరణ పూర్తవుతుంది.

విజయబాపినీడు చిత్రం

"ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్. రాజేశ్వరరావు గారి పుత్రుడు ఎస్. వాసును మ్యూజిక్ డైరెక్టర్‌గా, కె. ఎస్. ప్రకాశ్ వద్ద చాలా కాలంగా అనుభవం గడించిన మహీధర్‌ను కెమెరామన్‌గా పరిచయం చేస్తున్నాం," అన్నారు కె. వెంకటేశ్వరరావు. ఈయనా, వాసిరెడ్డి ఉమామహేశ్వరరావూ మార్చి 16 నుంచి నిర్మిస్తున్న బాల బాలాజీ క్రియేషన్స్ వారి చిత్రంలో భానుచందర్, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, కన్నడ ప్రభాకర్, కల్పన, పూర్ణిమ, అనూరాధ వగైరా నటవర్గం. కాశీ విశ్వనాథ్ మాటలు, ఎం. బాబూరావు రచనా సహకారం, ఆత్రేయ, వేటూరి, ఉత్పల, గోపి గీతాలు, దిలీప్‌సింగ్ ఛాయ, వెళ్ళస్వామి కూర్పుతో గుత్తా మధుసూదనరావు నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విజయబాపినీడు. □



"పసుపుతాడు" హీరో తులసీరాం

హీరోగా మరో హీరో పుత్రుడు తులసీరాం

ప్రముఖ నటుడు, కథకుడు, దర్శక నిర్మాత ఎం. బాలయ్య, బి.ఇ.తో పాటు మద్రాసు లయోలా కాలేజీలో ఎం. కామ్. చదువుకుంటున్న ఆయన కుమారుడు తులసీరాంను చూసిన కొందరు నిర్మాతలు "మీ అబ్బాయిని మా పిక్చర్‌లో హీరోగా వేసుకుంటాం," అని అడిగేవారు. అప్పటివరకు బాలయ్యకు తన కుమారుణ్ని సినిమా హీరో చేయాలనే ఉద్దేశ్యం లేదు. కాని, ఇదే విధంగా ఆ తర్వాత మరి కొందరు కూడా అడిగేసరికి బాలయ్య ఒకరోజు, "నీకు సినిమాలో నటించాలనే ఉద్దేశ్యం ఉందా?" అని ప్రశ్నించారు.

ఉందన్నాడు తులసీరాం.

బాలయ్య ఆలోచనలో పడ్డారు. ఇతరుల చిత్రాలలో హీరోగా పరిచయం గావింపబడటంకన్నా తమ అమృతా ఫిలిమ్స్ చిత్రంలో తొలిసారిగా నటింపజేస్తే బాగుంటుందని పించింది.

అంతే. ఆ స్ఫురద్రూపి ఎం. కామ్.కు స్వస్తి చెప్పడం జరిగింది. శైవా మాస్టార్ వద్ద నృత్యంలు. హైదరాబాద్‌లో దేవదాస్ కనకాల నేతృత్వంలో నిర్వహింపబడే ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో నటనలో తర్ఫీదు పొందాడు. కాలేజ్‌లో చదువుకునే రోజుల్లోనే కరాటే, మార్షల్ ఆర్ట్సులో శిక్షణ పొంది ఉన్నాడు. పైగా, తీరుబడి ఉన్నప్పుడల్లా షూటింగ్‌లకు హాజరవుతూ పరిశీలిస్తూండేవాడు.

ఒక శుభముహూర్తాన ఆ యువకుడు తొలిసారి మూవీ కెమెరాముందు నిలుచున్నాడు.

ఆ చిత్రం అమృతా ఫిలిమ్స్ "పసుపుతాడు".

"ఇదివరకు ఎన్నో చిత్రాలలో నటించి అనుభవం పొందిన వాడిలా అద్భుతంగా నటిస్తున్నాడు," అని పలువురు ప్రశంసించారు.

ఇక, ఆంధ్ర ప్రేక్షకుల ఆశీస్సులే తరువాయి!

—(జె. వి. జి.)


"ఇదే నా న్యాయం" చిత్ర నిర్మాతల్లో ఒకరయిన శ్రీ బెనర్జి వివాహ సందర్భంగా తీసిన చిత్రం. వధువు చి. సౌ. శైలజ





ఈ రోజును సూపర్ ఫ్రెష్ రోజుగా చేసుకోండి

కొండలోయల పుష్పాల పరిమళంతో


సూపర్ ఫ్రెష్ సహజమైన హాయనిపించే సుఖానుభూతిని
చేకూర్చే సుగంధ భరిత క్రొంగొత్త సబ్బు, మీచర్మానికి మృదుత్వాన్ని
చేకూర్చి మీకు ఉల్లాసాన్ని కొనితెస్తుంది.
అందుకే కొద్దిగా తాజాదనాన్ని జల్లుకోండి,
ఈ రోజును సూపర్ ఫ్రెష్ రోజుగా తీర్చుకోండి.

అభిమాన తారలపై అభిప్రాయం

సుమధుర భాషిని ... సుహాసిని నటనంటే నాకెంతో యిష్టం ...





సుహాసిని ప్రతి చిత్రం చూస్తుంటే మళ్ళీ మళ్ళీ చూడాలనే తపన ...

నటనలో తనకు తానే సాటి అని నిరూపించుకున్న నా అభిమాన నటి సుహాసిని కొద్ది కాలంలోనే అఖిలాంధ్ర ప్రేక్షక హృదయాలలో ముందు ముందు కూడ ఉత్తమ నటీమణిగా నిలిచిపోతుందని ఆశిస్తున్నాను! సుహాసినిగారూ! మీరు వహించే పాత్రలు కలకాలం చిరస్మరణీయంగా వుండాలంటే ఎల్లప్పుడు ఒకేలాంటి పాత్రలు గాక ప్రతి చిత్రంలోను ప్రత్యేక పాత్ర పోషించగలరు!

-వేముల జ్ఞానేశ్వర్, పెద్దపల్లి

★ ★ ★

అచిరకాలంలోనే, అఖిలాంధ్ర అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్న నేటి యువనటుడు చిరంజీవి. ఈ మధ్య ఎక్కువగా క్రైం చిత్రాలలో నటించడము నాలాంటి అభిమానులకు నిరాశ






కలిగిస్తున్నది. నటుడు చిరకాలం ప్రేక్షకుల హృదయాలలో నిలవాలంటే కథాబలం, మరియు కరుణారస చిత్రాలలోనే, నటించాలి. చిరంజీవి అలాంటి చిత్రాల లోనే నటించాలని మా అభిలాష. డైలాగ్ డెలివరీ యందు ఇంకా బాగుగా ఈజ్ కనుపించాలి.

—జె. రత్నంచెట్టి, తాడిపత్రి

★ ★ ★

నా అభిమాన నటుడు 'కృష్ణ'. అల్లూరి సీతారామరాజు చిత్రం చూసి అతని అభిమానిగా మారాను. అతన్ని నిర్వచించాలంటే శ్రావణ సంధ్యలను, నెయ్యి రుచిని, హిమాలయాలను, కోయిల గానాన్ని, హంస నడకను, జలపాత

హొయలు, సముద్రాన్ని ముందు నిర్వచించి ఆ తర్వాత అతన్ని నిర్వచింప ప్రయత్నించాలి. అల్లూరి సీతారామరాజు, అగ్నిపర్వతం, ఈనాడు, పల్నాటి సింహం మరియూ కౌబాయ్ చిత్రాలను కృష్ణ తప్ప ఎవ్వరూ చెయ్యలేరని ఘంటా పదంగా చెప్పవచ్చు. అతని ఒక్కొక్క చిత్రం ఒక్కొక్క సమస్యా - పరిష్కారం చూపుతాయి. కృష్ణను పూర్తిగా లాయర్ పాత్రలో చూడాలని నా కోరిక. ఎక్కువగా యాక్షన్ క్రైం చిత్రాలలో నటించాలి. ఫైటింగ్ దృశ్యాల్లో, డైలాగ్ డెలివరీలో హావాభావాలలో శ్రద్ధ తీసుకోవాలి. ఒకే మూసలో కాక వెరయిటీ రోల్స్ చేస్తుండాలి. అతని ఆలోచనలకు అద్దం పట్టే చిత్రం 'సింహాసనం'

—వల్లూర్లు దయానందకుమార్, కలికిరి

★ ★ ★

అందానికి ప్రతిరూపం. నటనకు మారు పేరు చిలిపి తనానికి చిద్విలాసం. ఆమె తెలుగులో ఎవర్‌గ్రీన్ హీరోయిన్. ఆమె ఎవరో ఈపాటికి మీకు తెలిసే వుంటుంది. ఇన్ని శుభ లక్షణాలుకల ఆమె




ఇంకెవరూ! ఆమె తెలుగు సినీ రంగంలోనే కాదు తన విజయోత్సవాన్ని హిందీ ఫీల్డులో కూడా నెంబర్ వన్ హీరోయిన్ అనిపించుకుంది. ఆమె తెలుగు సినిమాలలో మంచి క్యారెక్టర్స్ వేయాలని మా ఆకాంక్ష, కోరిక, మా సలహా మరియు మా అభ్యర్థన. ఇంతకీ ఆమె పేరు "శ్రీదేవి"

-ఎన్. జ్యోతి, వేల్పూర్ రోడ్, తణుకు

★ ★ ★

నా అభిమాన నటి ఊర్వశి శారద. చిత్ర రంగంలోకి ప్రవేశించి అఖిలాంధ్ర యావద్భారత ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందిన మీరు దాదాపు అన్ని రకాల పాత్రల్లో నటించి ఇక ముందు కూడా




ప్రయోజనాత్మకమైన, సృజనాత్మకమైన కుటుంబ చిత్రాల్లో నటిస్తూ నిండుదనమైన వస్త్రాలతో ఆదర్శ గృహిణి లాంటి పాత్రలు పోషించాలని నా ఆశ, అభిలాష.

-ఎ. అలివేలు, అల్లిపురం, విశాఖపట్నం.

★ ★ ★

తెలుగు చిత్రములోనే కాక ఇతర భాషా చిత్రాలలో కూడా తన అద్భుత నటనను ప్రదర్శించి ప్రేక్షకులను మైమరపించే రాధిక నాకు అత్యంత అభిమాన నటి. ఎటువంటి భావములనైనా తన ముఖంలో ప్రదర్శించగలగడం ఆమె యొక్క నటనా విశిష్టత. చక్కటి కథా విధానం గల చిత్రాలనే ఎంచుకొని తన నటనను నవ రసాలలో ప్రదర్శిస్తూ ప్రేక్షకుల





ఆదరాభిమానాలు పొందుతూ ఎప్పటికీ తెలుగు తెరపై స్థిరమైన స్థానాన్ని పొందాలని ఆశిస్తున్నాను. ఏ అగ్ర నటుని సరసన నటించాలన్నా వారితో ఏ విధంగా తీసిపోనట్లు అవలీలగా నటించగల రాధిక తన శరీర పోషణ విషయంలో తగు శ్రద్ధ తీసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం మరియు సూచనకూడా.

-పోడూరి లక్ష్మి, పెనుమంట్ర

★ ★ ★

అచిర కాలంలోనే తెలుగు సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలని విశేషంగా చూరగొన్న అగ్ర కథానాయిక "జయసుధ" నా అభిమాన నటి. ఆమె ఎటువంటి పాత్రనైనా అవలీలగా పోషించ గలదు. నాటి "సావిత్రి, వాణిశ్రీ" లను మించి నటించ వలెనని మా అభిలాష. ఏ డ్రస్‌లు అయినా ఈమె వంటికి నప్పినట్లుగా వుంటాయి. వీళ్ళని మించిన




నటి లేదు అనిపిస్తుంది. కాని మొటిమలు ఎక్కువగా అగుపించి గ్లామర్ తగ్గినట్లుగా కనుపిస్తోంది. వాటి గురించి కొంచెం శ్రద్ధ తీసుకుంటే బావుంటుంది.

—ఎ. ప్రసన్న లక్ష్మి, పత్తికొండ

★ ★ ★

నిశ్చల తటాకాల వంటి కండ్లు, నిర్మల, మనోహరమైన ఆ దరహాసం. ఎవరి సొంతం? ఇంకెవరు? సుహాసిని. సుమధురహాసిని. ఆమె నవ్వితే మనం నవ్వుతాం. ఆమె ఏడిస్తే మనం కూడా ఏడ్చేలా చేసే నటన ఆమె స్వంతం. ఆమె నటనను విమర్శించేటంతటి దాన్ని కాదు. కానీ నాదొక చిన్న సలహా-సంఘంలోని చెడ పురుగులకు సింహ స్వప్నమైన, విప్లవ వీరనారీమణిగా ఆమెను





చూడాలని నా ప్రగాఢ వాంఛ. మరి మా సుప్రభాత సుందరి ఏమంటుందో!

-కె. రాజ్యలక్ష్మి, రిక్షా బజార్, ఖమ్మం

పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్న నానుడిని నిజం చేసిన యువ చక్రవర్తి, నా అభిమాన నటుడు నందమూరి బాలకృష్ణ. రాముడిగా. కృష్ణుడిగా. అభిమన్యుడిగా, సిద్ధుడిగా, డిస్కో డాన్సర్‌గా, పల్లె ప్రజల ప్రతినిధిగా ఆయన నటన అనన్యసామాన్యం. సాంఘిక, పౌరాణిక, చారిత్రిక చిత్రాలలో తాను పోషించిన ఏ పాత్రకైనా పూర్తి న్యాయం చెయ్యగల నట కిశోరం. విగ్రహం, స్ఫురద్రూపం దృష్ట్యా వాచకంలోను, హావభావాల ప్రదర్శనలో మరింత కృషి చేస్తే పౌరాణిక పాత్రలలో మరెవ్వరూ





సాటికారేరు. నేడు సినిమా ప్రజల జీవితాలలో అతి ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తున్నది. సమాజంలో పేరుకు పోయిన కుళ్ళు, చెడు మీద తిరుగుబాటు ప్రకటించే సచ్ఛరితమైన సాంఘిక పాత్రలలో, సాహసాలు చేసే ధీరోదాత్తమైన జానపద కథా నాయకుడిగా, మూస పాత్రలు కాకుండా వైవిధ్యం కల పాత్రలను ఎన్నుకొని, సామాజిక విలువలను ప్రతిబింబిస్తూ నిర్మించే చిత్రాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి రాసి కోసం చూడకుండా వాసి గల చిత్రాలలో నటించి తండ్రి (నటరత్న)కి తగ్గ తనయుడిగా పేరు తేవాలి. -వడ్రే నగేష్, బొబ్బిలి

* * *

నా అభిమాన తార పూర్ణిమ. నాటి 'ముద్ద మందారం' నుండి ఆమె నటన అమోఘం. 'శ్రీవారికి ప్రేమలేఖ', 'ఇంట్లో రామయ్య- వీధిలో కృష్ణయ్య',






'మా పల్లెలో గోపాలుడు' సినిమాలలో ఆమె నటన సంతృప్తిని, గొప్ప అనుభూతిని పొందినవే. ఆమె మంచి సృజనాత్మకమైన చిత్రాలలో నటించి శిఖరాగ్రాలను అందుకోవాలని నా అభిలాష. మహానటి సావిత్రి, వాణిశ్రీల వారసురాలు కావాలని నా కోరిక. ఆమె ఎందరికో అభిమాన తారగా నిలిచి, అభిమానులకు సంతృప్తిని కలిగించేలా నటనలో లీనమైపోయే పాత్రలను ఎన్నుకొని నటించాలి.

-విజయశారద, జేగురుపాడు, కడియం

* * *

నాటి 'ప్రాణం ఖరీదు' చిత్రంతో రంగప్రవేశం చేసి నేటి 'కొండవీటి రాజా' వరకు ఎన్నో విభిన్న పాత్రలు పోషించి, ఆ పాత్రలకు న్యాయం చేకూర్చి అఖిలాంధ్ర ప్రేక్షక మహాశయుల మెప్పు పొంది వాళ్ళ హృదయాలలో 'చిరంజీవి'గా నిలిచిన డైనమిక్ హీరో చిరంజీవిగారు నా అభిమాన నటుడు. నటనలో నావెల్టీ, స్టెప్స్‌లో వెరైటీ, ఫైట్స్‌లో స్పెషాలిటీ, పాత్ర పోషణలో క్వాలిటీలను చూపిస్తూ, తెలుగు సినీ పరిశ్రమ జగత్తును విచిత్రమైన మలుపు తిప్పి, అతి తక్కువ కాలంలోనే, అమోఘ స్థానాన్ని సంపాదించుకొని చిత్రసీమలో మహోన్నత నటుడిగా సాగుతూ, నటనతో పాత్రలతో పోరాడుతూ, ఆంధ్ర ప్రేక్షకుల వినోదం కోసం అహర్నిశలూ శ్రమిస్తూ తన ఆనందమే అభిమానుల ఆనందంగా భావిస్తున్న చిరంజీవిగారు






అభినందనీయులు.

ఇకపోతే చిరంజీవిగారి సినిమాలలో కొన్ని చిన్న చిన్న తప్పులు ఉంటున్నాయి. అవి దర్శకుని తప్పు కానివ్వండి, హీరో తప్పు కానివ్వండి. కనుక ఒక సినిమా చిత్రీకరణ పూర్తయిన తరువాత ఒకటికి రెండు సార్లు చిత్రాన్ని చూసి ఆ చిత్రంలో తప్పులు అనేవి రాకుండా చూసుకోవాలని ఆయన అభిమానిగా చిరంజీవిగారికి నా సలహా.

–కె. ఉమామహేశ్వరరావు, విజయవాడ □



రుసరుసలాడే మిరపకాయ మిసమిసలాడే టమోటాను వరించింది

అప్పుడే అడ్డుకోనలవిగాని ఆశలు పరుగులుదీయ ప్రారంభించాయి.

కిసాన్‌వారి క్రొత్త టమోటా చిల్లీ సాస్ రుచులన్నీ సక్రమంగాకూడి ఆవిర్భవించిన నోరూరించే సరిక్రొత్త సాస్. ఆ రుచి, ఆ పక్వము, ఆ ఘాటు, ఓ···లొట్టలేయించే ఆ రుచుల మేలు కలయిక··· చివరి బొట్టువరకు జుర్రుకోవాలనిపించే మీ ప్రయత్నాన్ని ఎవరైతే ఆపగలరు.

కారకారంగా, రుచి రుచిగా రెంటి కలయికలా

చిదిమితే పగిలేలాయుండే తేనెలొలుకు టమోటాలు, తలుచుకుంటే చాలు గగనానికి ఎగిరించే ఎర్ర గారపు మిరపకాయలతో చేయగలిపాయి పరిపక్వము చెందిన రెండు విభిన్న రుచుల కలయికలో ఉద్భవించిన సరిక్రొత్త నోరూరించే రుచికి, సాస్‌ల తయారీలో అసమాన పేరు ప్రతిష్ఠలు గాంచిన కిసాన్ వారి అనుభవము తోడైంది. మీకు లభించే రుచి



ఇక చెప్పాలా! మీ జివ్వా చాపల్యం తీరదూ!


మొదటిసారే ఆ రుచికి అంకితం

మొద్దుబారిపోయిన మీ నాలుకకు జీవముట్టిపడేలా చేయండి. మీరు ఇష్టపడే ఎ వంటకాల జతలోనైనా కిసాన్‌వారి టమోటా చిల్లీసాస్‌ను వాడి చూడండి. ఆ పైన ఆ పేరు చెబితే చాలు ఆరుచికి బానిసైపోగలరు. ఉత్తేజం పరుగులు వేయనివ్వండి. కిసాన్‌వారి చవులూరించే క్రొత్త టమోటా చిల్లీసాస్‌ను పూర్తిగా ఒంపుకోండి. ఎందుకంటే మీరు ఇష్టపడే ప్రతి వంటకముతో బాటుగాని లేక ఇతర ఏ వంటకపు జతకుగాని అలా జీవముట్టిపడే రుచిని మరే ఇతర సాస్ అందించ లేదు. ప్రయత్నించి చూడండి. ఆ రుచికి అంకితమై పోగలరు.



కిసాన్‌వారి క్రొత్త
టమోటా చిల్లీ సాస్
మరేది దీనికి సరిరాదు

జయసుధ సమాధానాలు



జి. వి. సుబ్రహ్మణ్యం, చీరాల

ప్రేమాభిషేకం"తో సంపాదించుకున్న పేరు మీ సినీ నటజీవితం చివరివరకూ నిలుపుకునేటువంటి పాత్రల్లో నటిస్తారా?

ప్రయత్నం వరకే నా విధి.

యస్. నాగలక్ష్మి, తెనాలి

'మేఘసందేశం' లాంటి చక్కని చిత్రంలో నటించిన మీరు మరల అటువంటి చక్కని చిత్రంలో ఏమైనా నటిస్తున్నారా? ఒకవేళ నటిస్తుంటే ఆ చిత్రం పేరు చెప్తారూ?

ప్రస్తుతానికి అలాంటి చిత్రం లేదు. త్వరలో నటిస్తాను.

యం. రత్నకుమార్, గూడూరు

సావిత్రి, వాణిశ్రీ లాంటి గొప్ప నటీమణులు మరుగున పడ్డారని విచారిస్తున్న తరుణంలో మీరు మాకు ఒక ఆశాజ్యోతిగా వెలిగారు. ఇప్పుడు దర్శకత్వం చేపట్టి మా ఆశ నిరాశచేస్తారా?

చెయ్యను.

బి. వీరాంజనేయులు, మార్కాపురం

మీ నటన ప్రజల మనసులలో నిలిచి పోవడానికి గల కారణం ఏమిటి?

ప్రజల మనసుల్లో నిలిచిపోయేట్టు నటించడమే కావచ్చు.

సి.హెచ్. అన్నపూర్ణ,

మీరు చిరంజీవితో ఎన్ని సినిమాలలో నటించారు?

అప్పట్లో "ఇది కథ కాదు"లో మీరు చూసారు!

మళ్ళీ ఇప్పుడు "మగధీరుడు"లో చూస్తున్నారు!!

ఉత్తమ ప్రశ్న

ఆర్. శ్రీధరరెడ్డి, చిత్తూరు

మీరు ఏ దృష్టితో ఈ నటనా జీవితములోకి ప్రవేశించినారు?

ప్రవేశించినప్పుడు కళాదృష్టి!
మధ్యలో కాసుల దృష్టి!!
ఇప్పుడు కళాకాసుల దృష్టి!!!

కె. ధనుంజయరావు, తెనాలి

ఇంతవరకూ మీరు ఎన్ని చిత్రాల్లో నటించారు? మీ మొదటి చిత్రం పేరు తెలుపరూ?

నా మొదటి చిత్రం "పండంటి కాపురం" ఇప్పటికి 188 చిత్రాలు చేసాను.

మాచాని వెంకటేష్, ఎమ్మిగనూరు

సావిత్రి.... వాణిశ్రీ వంటి నటీమణుల తర్వాత ఆ స్థానం జయసుధ గారిది అని నేను అంటే మీరు నాతో ఏకీభవిస్తారా?

మీ అభిమానానికి నా కృతజ్ఞతలు!

ఆర్. రంగాచారి, చీమకుర్తి

మీరు సినీ జీవితంలో ప్రవేశించిన తర్వాత మీ జీవితంలో మరపురాని సంఘటన ఏదైనా జరిగిందా? అప్పుడు మీరెలాంటి అనుభూతి పొందారు?

మరపురాని సంఘటన లాంటిది జరగలేదు.

ఎప్పుడూ మర్చి పోవడమే తప్ప.

సి. తిరుపతి రెడ్డి, గ్వాలియర్

నేను సినిమాల్లో చేరదల్చుకున్నాను. నాకు మీరిచ్చే సలహా ఏమిటి?

గ్వాలియర్ సూట్ వేసుకుని మద్రాసు వచ్చి ఒకసారి కన్పించండి. మీ అవతారం చూసి చెబ్తా!

ఉమామహేశ్వర్, కొంకుదురు

సినిమారంగంలో భారత స్త్రీగా మీరు తెలుసుకొన్న దేమిటి? సినిమా జీవితం మీకు ఎంతవరకూ తృప్తి నిచ్చింది?

సినిమారంగం ఒక రణరంగం అని తెల్సుకున్నాను. ఆ తెల్సుకోవటమే నాకు గొప్ప తృప్తి. □

కూపన్

ఆంధ్రసచిత్రవారపత్రిక
జయసుధ సమాధానాలు

ప్రశ్న: ______________________________
____
____

పంపినవారి పేరు:

పూర్తి చిరునామా:


సీక్రెట్ ఏజెంట్
విక్రమ్
12
ఆ సొరంగ మార్గంలో విక్రమ్, మార్విన్‌లు -
ఇప్పుడు మనం ఏమి చెయ్యాలి?
ఇంకా ముందుకు వెళ్ళి ఎక్కడైనా దాక్కుందాము. వాళ్ళ కళ్ళు కప్పి తర్వాత తప్పించుకుందాము
29/12
ఇద్దరూ ఆ సొరంగ మార్గం లో పరిగెత్తారు.
వాళ్ళని తరుముకొస్తున్నట్లున్న శబ్దాలు క్రమంగా వినిపించకుండా పోయాయి.
కాసేపు విశ్రాంతి తీసుకుని తర్వాత ఏమి చేయాలన్నది ఆలోచిద్దాము.
సరే
ఈ పెట్టెలన్నీ మనం వచ్చిన ఆ రహస్యమార్గం ద్వారా రావటానికి వీల్లేనంత పెద్దవిగా ఉన్నాయి గమనించావా? ఏంతగాలేదూ?
అవును! నువ్వన్నది నిజమే! దీనికి ఇక్కడెక్కడో మరో మార్గం ఉండి ఉండాలి!
నీ సిగరెట్ లైటర్ ఒకసారి ఇలా ఇవ్వు.
ఇదిగో! ఏమిటి నీ ఆలోచన?
1983.
చూడు! దీని మంట ఎడమ వైపుకి కొట్టుకుంటున్నది. అంటే కుడివైపు నించి గాలి విస్తున్నదని అర్థం!
హేతుబద్ధమైన ఆలోచన! పద వెళ్దాం!
కొద్ది నిమిషాల అనంతరం-
ఇప్పుడు గాలి బాగా విస్తున్నట్లు తెలుస్తున్నది.
అంటే మనం ద్వారానికి చేరువగా ఉన్నామన్న మాట!
ఇప్పుడు-
అదిగో! నక్షత్రాలు కనిపిస్తున్నాయి. పద!
© RANG REKHA. FEATURES PVT. LTD.
మీ తుపాకులు కింద పడేయండి. చేతులు పైకెత్తండి!
(ఇంకా ఉంది)

సినిమా

కృష్ణ దర్శకత్వంలో 70 ఎం ఎం తో మరో ద్విభాషా చిత్రం

"అక్టోబర్ నుంచి నాలుగు మాసాల పాటు షూటింగ్ ఉంటుంది ఇది కూడా 70 ఎం ఎం స్టీరియో ఫోనిక్ సౌండ్‌లో తెలుగు హిందీ బాషల్లో తయారవుతుంది హిందీలో జితేంద్ర ధర్మేంద్ర హీరోలు తెలుగులో నాతో పాటు ధర్మేంద్ర నటించే తొలి తెలుగు చిత్రమిది." అన్నారు ప్రముఖ దర్శక నిర్మాత, హీరో కృష్ణ.

రాజ్‌కుమార్‌తో పద్మాలయ కన్నడ చిత్రం "లవకుశ"

"ఇది మా మూడవ కన్నడ చిత్రం. రాజ్‌కుమార్‌గారు శ్రీరాముడు, ఆయన కుమారుడు పునీత్ లవుడుగా, సీతగా జయప్రద, కుశుడుగా మరో హీరో శ్రీనాథ్ కుమారుడు రోహిత్ ముఖ్య పాత్రధారులు. రాజ్‌కుమార్‌గారే స్వయంగా గానం చేస్తున్నారు. ఈయన "శ్రీ రామాంజనేయ యుద్ధం" అనంతరం పదిహేనేళ్ళకు మా చిత్రంలో నే శ్రీరాముడుగా నటించడం మరో విశేషం." అన్నారు జి. ఆదిశేషగిరిరావు. ఈయన దాదాపు కోటి రూపాయల వ్యయంతో నిర్మించే ఈ పౌరాణిక చిత్రానికి సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు. నిర్వహణ: పి. బహ్మానందరావు.

కృష్ణతో పద్మాలయ సమర్పణలో కె. సి. ఎన్. ఫిలిమ్స్ చిత్రం

కృష్ణ సరసన జయప్రద, సుహాసిని నాయికలుగా నటించే చిత్రాన్ని ఎస్. వి. రాజేంద్రసింగ్ దర్శకత్వంలో ప్రముఖ కన్నడ నిర్మాత కె. సి. ఎన్. చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. సత్యానంద్ సంభాషణలు, బప్పిలహరి సంగీతం, పి. ఎస్. ప్రకాశ్ [illegible] కోటగిరి గో[illegible]రావు కూర్పుతో ఈ చిత్రం పద్మాలయ స్టూడియోస్ సమర్పణ. □





నెల్లూరు నాటకోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న సినీ హీరో అర్జున్, నెల్లూరు సుందర రామిరెడ్డి, సినీ హీరో నరేష్ నుంచి బహుమతులు అందుకుంటున్న ఉత్తమ నటి (నాటక, నాటిక పోటీలలో) శ్రీమతి ఆలపాటి లక్ష్మి ఉత్తమ నటుడు (నాటికలు) శ్రీ మధుబాబు, నెల్లూరు శాసనసభ్యులు శ్రీ కె వి సుబ్బారెడ్డిగార్లని చూడవచ్చు

శ్రీమతి

ఎన్. భారతీ దేవి



ప్రేమసాగరం

(గతసంచిక తరువాయి)

రఘునాద్ ఇంటి దగ్గర వరండాలో కూర్చున్నారు రఘునాథ్, స్వప్న.

యోగినిలా తయారయిన ఆమెను చూస్తుంటే, అతని గుండెలు తరుక్కుపోతున్నాయి. సెలయేరులా గెంతుతూ, హుషారుగా ఉండే స్వప్న గాంభీర్యం, కావాలని తెచ్చి పెట్టుకున్న పెద్దరికం అతను భరించలేకపోతున్నాడు.

వాళ్ళ డాడీ, తన కూతురుకు ఏ లోటూ ఉండకూడదనుకుని పగలూ, రాత్రి శ్రమించి ఎంతో కూడబెట్టి పోయాడు. ఇప్పుడు ఆమె జీవితమే శూన్యంగా మిగిలిపోయింది అనుకుంటూ వ్యధ చెందుతున్నాడు రఘునాధ్

పొడవాటి జుట్టును దువ్వి జడ అల్లుకుని, రోజా ఏ రంగు చీర కట్టుకుంటే, ఆ రంగుగులాబీ పూవు చెవి ప్రక్కగా పొందికగా పెట్టుకునేది గోళ్ళకు రంగు వేసుకునేది. నగలు కూడా అంతే. ప్రతి రోజూ మ్యాచింగ్ నగలు పెట్టుకొనేది.

అటువంటిది ఇప్పుడు, జడ అల్లుకోవటం, మానేసి ముడి చుట్టుకుంటుంది మ్యాచింగ్ నగలు కాదు కదా, మ్యాచింగ్ జాకెట్ కూడా వేసుకోవటం లేదు. ఎన్ని ఖరీదయిన చీరలున్నా, వెంకటగిరి నూలు చీరలే కట్టుకుంటుంది. అలంకరణ మీదశ్రద్ధలేదు డబ్బు మీద ప్రీతి లేదు. అస్సలామె ఎందుకు బ్రతుకుతుందో కూడా తెలియనట్టుగా ఉంటుంది.

స్వప్న వయస్సు ఇరవయ్యి ఏడు సంవత్సరాలు. కొంత మంది ఆడపిల్లలకు, ఆ వయస్సులో పెళ్ళి కూడా కాదు.

ప్రపంచం ఏమయినా అనుకోనీ, రఘునాధ్ లక్ష్య పెట్టదలుచుకోలేదు

జరిగినకథ–11 :మోహినిని రహస్యంగా గుళ్ళో పెళ్ళి చేసుకున్నాడు జయరాం. మోహినికి కొడుకు పుట్టాడు. మోహినిని, బాబుని, మోహిని తల్లిని స్వప్న ఇంటికి తీసుకు వచ్చేస్తాడు జయరాం. స్వప్నకు రోజు రోజుకి జీవితం సమస్యలమయం అవుతోంది. జయరాం ఎంతగా తనను బాధించినా స్వప్న అతన్ని వదలి ఎక్కడా ఉండ లేకపోతోంది. స్వప్న, రఘునాద్‌లకు అక్రమ సంబంధం అంటగట్టి ప్రచారం చేస్తుంటుంది వరలక్ష్మి. జయరాంలో కూడా అనుమానం మొదలవుతుంది. చివరికి ఓ రోజు ప్రొద్దున్నే స్వప్నను అడుగుతాడు. స్వప్న అతనికి తగిన సమాధానం చెబుతుంది.

స్వప్న ముఖంలో చిరునవ్వుల తోరణాలు వెలిగించాలని అతని తాపత్రయం. స్వప్న భవిష్యత్తు ఏమిటో అర్థం గావటం లేదు. చిక్కిపోయిన చెక్కిళ్ళు కాంతిలేని కళ్ళు చూస్తే, అతని హృదయం తరుక్కుపోతుంది. తనను చేసుకోపోయినా పరవాలేదు ఆమె సుఖంగా ఉంటే చాలనుకున్నాడు. విధి వక్రించింది.

"ఈ వారంలో బాబు పుట్టిన రోజు."

"మీ ఆయన కొడుకుదా?"

"ఆయనకు కొడుకయితే, నాకు మాత్రం కొడుకు కాదా?" అంది నవ్వుతూ

"ఎందుకు కాదు? నువ్వు అనుకోవాలే కాని, ఈ అనాధ పిల్లలంతా నీ బిడ్డలు కారూ?" వ్యంగ్యంగా అన్నాడు

"అలా అనుకోబట్టే, స్కూలుకు రాకుండా, వాళ్ళను చూడకుండా ఉండలేక పోతున్నాను" అంది నవ్వుతూ

"అది సరే, బాబు పుట్టిన రోజుని ప్రత్యేకంగా నాకు చెబుతున్నావేమిటి?"

రఘునాధ్ సాన్నిహిత్యంలో, మనస్సుకు ఎంతో హాయిగా ఊరటగా ఉంటుంది స్వప్నకు.

బాబుకు, ఇది మొదటి పుట్టిన రోజు కదా?

'అయితే?'

"బాబుకు ఏ ప్రజంటేషన్ ఇవ్వాలా అని ఆలోచిస్తున్నాను."

'నువ్వు చేసే పిచ్చి పనులు చూస్తుంటే, నాకు చికాకుగా వుంది. అందుకు ఇంత ఆలోచనెందుకు? రెండు వేలో, మూడు వేలో పెట్టి ఏదయినా బంగారపు వస్తువుకొనివ్వు

అది కాదు ఒక యాభయ్యి వేలు, బాబు పేరుతో బ్యాంకులో వేద్దామనుకుంటున్నాను

చప్పున చూసాడు ఆమె వైపు.

'నీకేమయినా మతిపోయిందా? నిన్ను లక్ష్య పెట్టకుండా సమయం దొరికితే చాలు నిన్ను బాధ పెట్టటమే తమ లక్ష్యం అన్నట్టుగా ప్రవర్తించే వాళ్ళ కోసం, ఎందుకిలా తాపత్రయపడతావు?" అన్నాడు విసుగ్గా.

'ఎప్పటికయినా, ఈ ఆస్థి అంతా బాబు అనుభవించవలసిందేగా?'

"అది తర్వాత సంగతి బాబే అనుభవిస్తాడో, లేకపోతే, ఏ అనాధ ఆశ్రమానికి చెందుతుందో", ఒక విధమయిన కసితో అన్నాడు రఘునాధ్.

నిర్లిప్తతతో నిండిన చిరునవ్వు మెరిసింది స్వప్న పెదవుల పైన ఒక్క క్షణం

"నా సలహా ప్రకారం అయితే, ఇప్పుడిప్పుడే అలాంటిదేమీ చెయ్యొద్దు. ఒకసారి డబ్బివ్వటం అలవాటు చేసావంటే, రక్తం రుచి మరిగిన పులిలా, డబ్బు కోసం నిన్ను పీక్కుతుంటారు ఆస్థి అంతా, నీ పేరుతో ఉంటేనే, వాళ్ళు నిన్ను జలగల్లా పట్టి పీడిస్తున్నారు అది కూడా లేకపోతే, నిన్నెంతో హీనంగా చూస్తారో తెలుసా?" అన్నాడు కోపంగా.

"తెల్సు".

"తెలిసే ఇలా చెయ్యాలనుకుంటున్నావా?"

"నాకు ఈ ఆస్థి మీద, ఎలాంటి ఆశలేదు "

"లేకపోవచ్చు. భవిష్యత్తులో, నీ విషయంలో డబ్బే ముఖ్య పాత్ర వహిస్తుంది."

"జీవితమే శూన్యమైపోయింది. ఇక ఏది ఎలా,పోతే ఏం?" అంది బాధగా.

తనేం చెప్పినా స్వప్న వినిపించుకునే స్థితిలో లేదని, ఊరుకున్నాడు రఘునాధ్

* * * * *

స్వప్నా వాళ్ళ బంగాళా, ఎత్తయిన కొండ ప్రాంతాన్ని చదును చేసి కట్టటంతో, అక్కడ నుంచి చూస్తే, విశాఖపట్నం అంతా కనిపిస్తుంది ఇంటి ముందు పెద్ద లాన్ ఉంది. వెన్నెలలో మేడ మీద నిల్చుంటే, ఆ చుట్టుపక్కల అందం అనిర్వచనీయమైన ఆనందంగా పరిణమిస్తుంది ఎన్నో లైట్లతో మెరిసే నగర శోభ నయనానందకరంగా ఉంటుంది

బంగళా అంతటినీ చిన్న చిన్న బల్బులతో అందంగా అలంకరించారు. బాబు పుట్టిన రోజుకు, తమ స్నేహితుల్ని, ముఖ్యుల్నే కాకుండా, ఫ్యాక్టరీ వర్కర్స్‌ను కూడా పిలిచాడు జయరాం స్వప్న సలహామీద

బాబు పుట్టిన రోజు పార్టీ చాలా ఘనంగా జరిపించారు.పార్టీకి, జయరాం ప్రత్యేకంగా వచ్చి చెప్పటంతో, రఘునాధ్ కూడా వచ్చాడు అతను వెయ్యి రూపాయలు కవరులో పెట్టి ఇచ్చాడు.

లక్ష రూపాయలు, బాబు పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేసి, ఆ పుస్తకాన్ని బాబును ఎత్తుకుని ఉన్న జయరాం చేతికందించింది స్వప్న.

ఆ పుస్తకం తెరిచి చూచిన, జయరాం కళ్ళలో మెరిసినమెరుపు చూసి, రఘునాధ్ చెప్పినట్టుగా, నా భవిష్యత్తులో నా కంటే, నా డబ్బుకే ఎక్కువ ప్రాముఖ్యత ఉందేమో అనుకుని బరువుగా నిట్టూర్చింది

పార్టీ పూర్తయి అందరూ వెళ్ళిపోయే వరకూ, ముఖం మీద చిరునవ్వు చెదరనీయకుండా జాగ్రత్త పడింది.

* * * * *

జయరాం స్వప్నను స్కూలు దగ్గరకు వెళ్ళకుండా చెయ్యాలని చాలా ప్రయత్నించాడు. అతని ప్రయత్నాలేవీ ఫలించక పోవటంతో, తన మాట వినలేదన్న కోపంతో ఆఖరి అస్త్రంగా, తన పడకను మోహిని రూంలోకి మార్చుకున్నాడు. అయినా స్వప్న స్కూలు కెళ్ళటం మానలేదు. ఈ విషయంలో ఆమె ఎందుకంత మొండిగా ప్రవర్తిస్తుందో అతనికర్థం కావటంలేదు.

పగలంతా, టి. వీతో, టేప్ రికార్డర్‌తో తన గదిలోనే గడుపుతుంది. వంటమనిషి రాములమ్మ మాత్రం వంట పని అయిపోగానే, స్వప్న దగ్గరకొచ్చి కూర్చుంటుంది. భోజనం కూడా, రాములమ్మ ద్వారా ఎప్పటిలా పైకే



ప్రేమసాగరం

తెప్పించుకుంటుంది కాబట్టి, కిందకు వెళ్లాల్సిన అవసరం ఉండదు ఆమెకు.

సాయంత్రం మూడు గంటలకల్లా స్కూలు దగ్గరకెళుతుంది. రాత్రి ఎనిమిది గంటల వరకూ రాదు. అంతకు ముందయితే, జయరాం ఏదో ఒకటి మాట్లాడుతూ, ఆమెచేత మాట్లాడిస్తూ ఉండేవాడు. ఇప్పుడు అదిలేదు. ఏదో ఒక పుస్తకం చదువుతూ పడుకుంటుంది. ఏ అర్ధరాత్రి అప్పుడో నిద్రపోతుంది. మళ్ళీ ఉదయం మామూలు దినచర్యే. మార్పులేని గానుకెద్దు జీవితం. రసికత ఏమాత్రం లేని మొండి జీవితం. జయరాం పక్కన లేకుండా, ఆమెకు నిద్రరాదు.

నిద్ర లేమితో కళ్ళు ఎర్రబారి ఎప్పుడో నిద్ర పడితే, ఆ నిద్రలో ఏవేవో కలలు. అంతకంటే, నిద్ర పోకుండా ఉండటమే మంచిదనుకుంటుంది.

పిల్లల మధ్య గడిపే ఆ కొద్ది సమయమే, స్వప్న అన్నీ మరిచిపోగలుగుతుంది.

రక్తం రుచి మరిగిన పులి అయినా దానికి బాగా ఆకలయితేనే, జంతువును చంపి తింటుంది లేకపోతే చంపదు.

కానీ, మనిషి అలా కాదు. డబ్బు కోసం ఏం చెయ్యటానికయినా సిద్ధపడతాడు. బాబు పేరుతో లక్ష రూపాయలు డిపాజిట్ చేసిందగ్గర్నుంచీ, జయరాంలో కూడా మార్పు కనిపిస్తుంది. ఫాక్టరీ వార్షికోత్సవం రోజు, వర్కర్సు అందరికీ బోనస్‌లు ఇచ్చింది స్వప్న. ఆరోజు –ఈ సంవత్సరం ఫాక్టరీకి బాగా లాభాలు వచ్చాయిగా స్వప్నా! వర్కర్సుతో బాటు ఇంట్లో వాళ్ళకు కూడా ఈ సంతోష సమయంలో బోనస్‌గా, ఏదో ఒకటి ఇవ్వకూడదూ? అంటే, మొదట స్వప్నకేం అర్థం కాలేదు. ఇంట్లో పనివాళ్ళకేమో అనుకుంది. ఆ తర్వాత అర్థమయింది అతనివ్వమన్నది మోహినికీ, వాళ్ళమ్మకని . మగాడు శారీరక సుఖానికి ఇచ్చిన విలువ ఎప్పుడూ మనస్సుకు ఇవ్వడు. మనస్సు చెదిరిన స్వప్న, అన్ని సుఖాలకూ దూరంగా ఉండటం, అతని పడకను కూడా మోహిని రూములోకి మార్చుకోవటంతో అతనిలో స్వప్న ఊహలకందనంత మార్పు వచ్చింది. ఎంత కావాలి? మీ వాళ్ళకు అంటే, మోహిని నాలుగు జతల బంగారు గాజులు చేయించమని, ఎప్పటి నుంచో అడుగుతుంది అన్నాడు. బ్యాంకు నుంచి, పాతిక వేలు డ్రా చేసి ఇచ్చింది ఆ మరురోజే. రఘునాథ్ అన్నమాట డబ్బు ఇవ్వటం మొదలు పెట్టావంటే, వాళ్ళు నిన్ను జలగల్లా పీక్కుతుంటారన్నది అక్షరాలా నిజమయింది. అడపా, దడపా అయిదు వేలు, ఆరు వేలు ఏదో ఒక వంకతో స్వప్న నుంచి తీసుకోవటం, మోహిని కందించటం చేస్తున్నాడు జయరాం. అన్ని తెలిసినా, అతనిలోని మార్పు అర్థం అయినా అతన్నుంచి తన మనస్సును మార్చుకోలేకపోతుంది.

రఘునాథ్, అతన్నుంచి దూరంగా రమ్మంటాడు. అదంత సులభమా? అంత తేలికగా మనసిచ్చిన మనిషిని మరిచిపోగలిగితే, అదస్సలు ప్రేమనిపించుకుంటుందా? అతను చేసిన పనే, నేనూ చేస్తే నా ప్రేమకు విలువేముంది? నన్ను నేను ఏ నాడో నా భర్తకు ఆత్మార్పణ గావించుకున్నాను. అనుకుని తన బాధను తనే వుపశమింప జేసుకుంటుంది.

కానీ ఈమధ్య ఎందుకో స్వప్న మనస్సు మనస్సులో లేదు. జరిగింది తలుచుకుంటూ కుమిలిపోవాలో బాధనూ, వేదననూ మరిచిపోయి జీవితంతో రాజీ పడి మొండిగా బ్రతకాలో అర్థం కావటం లేదు. బాధ గుండెల్లో గుబులు పుట్టిస్తుంటే ప్రతిక్షణం ఆమె గుండె మూగగా కన్నీళ్ళు కార్చుతూనే ఉంటుంది.

జీవితం ఎంతో చిత్రమయినది. భగవంతుడు, ఎలా కనిపించడో, అతని లీలలు కూడా అలాగే అర్థం కావు. మనస్సు కోరింది మనస్సుకు దక్కదు. అదే దక్కితే మనిషి దేముడుని కలలో కూడా తలవడు

ఆ రోజు ఆదివారం. తల నెప్పిగా ఉండి ఆ సాయంత్రం స్కూలు దగ్గరకు కూడా వెళ్ళలేకపోయింది స్వప్న. జయరాం, ఎక్కడికో వెళ్ళి అప్పుడే వచ్చి లాన్‌లో కూర్చున్నాడు. మోహిని అప్సరసలా అలంకరించుకుని వచ్చింది అతని దగ్గరకు

దేవకన్యలా వెలిగిపోతూ, అందంగా ముస్తాబయిన మోహిని చిరునవ్వు చూడగానే, మత్తెక్కిన, అతని మనస్సు మనోనిగ్రహాన్ని కోల్పోయాడు ఆమెను చెయ్యి పట్టి దగ్గరకు లాక్కున్నాడు.

అతని వడిలో వాలి, అతని గరుకు గడ్డాన్ని తన చెక్కిలితో రాస్తూ వయ్యారాలు వలికించింది మోహిని. అతను ఆమె చెంపలను, కళ్ళనూ, నుదుటినీ ముద్దలతో నింపుతున్నాడు.

ఆ దృశ్యాన్ని బాల్కనీలో నుంచి చూస్తున్న స్వప్న హృదయం కుత, కుతలాడుతుంది కోపంతో, కసితో.

భగవాన్! ఈ దుర్మార్గుడికి, తను చేసే పనులు నా కంటపడతాయనీ, నేను బాధపడతానేమో అన్న ఆలోచన కూడా రాదా? బెడ్‌రూముండగా ఈ పబ్లిక్ శృంగారం ఎందుకు? ఇలా, నన్ను చంపటానికి కాకపోతే? ఆ వగలాడి కావాలని చేస్తుందనుకున్నా, ఈయనగారి కేమయింది? యాదృచ్ఛికంగా, ఇలాంటి దృశ్యాలు నాకంట పడుతున్నాయా లేక వీళ్ళు కావాలని ఇలా చేస్తున్నారా? వాళ్ళ శృంగార సన్నివేశాలు ఇలా నా కంటపడుతుంటే, నాకేం పట్టనట్టు, నాకు సంబంధించిన విషయం గానట్టు ఎలా ఉండగలను?

అనుక్షణం ఇలా నన్ను చంపే కంటే, ఒక్కసారిగా చంపెయ్యి భగవంతుడా! అనుకుంటూ బెడ్‌రూములో కొచ్చి కుమిలి, కుమిలి ఏడ్చింది. తర, తరాల పురుషాధిక్యతకు కదిలి, కదిలి రోదించింది.

* * * * *

కొన్ని కొన్ని సంఘటనలు, మనస్సును అమితంగా గాయపరుస్తాయి. ఎంత బాధ కలిగించినా, కాలగమనంలో గాయాలు మానిపోతాయి. కొన్ని సంఘటనలు, మనస్సును మొదట ఎంత బాధ పెడతాయో, రోజులు గడుస్తున్న కొద్దీ, ఆ బాధ తగ్గకపోగా, పెరుగుతూ మనిషిని కుమ్మరిపురుగులా తొలి చేస్తుంటుంది.


జయరాం మోహినిని ఇంటికి తీసుకు వచ్చిన రోజున, ఆ షాక్‌తో స్వప్న మెదడంతా మొద్దుబారిపోయినట్లయింది. క్రమంగా ఆమెకు జీవితం పట్ల విరాగం, విరక్తి పెరిగిపోయింది. నాలుగు గోడలే, ఆమెకు ప్రపంచమయింది. స్కూలు దగ్గర కెళ్ళటం మొదలు పెట్టిన దగ్గర్నుంచి కాస్త కోలుకుంటుంది.


స్కూలు వార్షికోత్సవం రోజున, అనాధ పిల్లల కోసం పాతిక వేలు విరాళంగా ఇచ్చింది స్వప్న. వార్షికోత్సవం రోజున రఘునాథ్ ఆహ్వానం మీద ముఖ్యఅతిధిగా జయరాం వచ్చాడు అక్కడకు. అందువలన ఆ విరాళం విషయం అతనికి తెలిసింది. ఇంటికి రాగానే స్వప్న బెడ్‌రూములో కొచ్చాడు.

"ఇలా వచ్చారేమిటి?" అంది ముఖంలో ఎలాంటి భావం కన్పించనీయకుండా.

"రాకూడదా?" సోఫాలో కూర్చుంటూ అన్నాడు జయరాం.

"తెగే దాకా లాగారు. మన మధ్యనున్న ప్రేమబంధం తెగిపోయింది. తెగినతర్వాత ముళ్ళు వెయ్యాలని ప్రయత్నించినా, ముడులు, ముడులుగానే కనిపిస్తాయి" అంది అతని కెదురుగా ఉన్న కుషన్ కుర్చీలో కూర్చుంటూ.





ప్రేమసాగరం

"పాతిక వేలు విరాళంగా ఇచ్చావు. ఆ విషయం నాకు చెప్పక్కరలేదా?"

ఆశ్చర్యంతో స్వప్న కళ్ళు వెడల్పు అయ్యాయి.

"చెప్పాల్సినంత ముఖ్య విషయం కాదనుకున్నాను."

"పాతిక వేలు. విరాళంగా ఇవ్వటం, ఆ విషయం నాకు చెప్పాల్సినంత ముఖ్య విషయం కాదా?"

"నా శత్రువులే, నా సొమ్మును తింటున్నారు. నన్ను అభిమానించే, ఆ పసివాళ్ళు పాతికవేలు తింటే, నా ఆస్థి తరిగిపోదు."

"అంటే నీ ఉద్దేశ్యం?"

"ఏం లేదు. సదుద్దేశ్యమే."

"నీ డబ్బు మీద, నాకు హక్కు లేదంటావా?"

"అలా అని నేను అనలేదు."

"మరి నాకెందుకు చెప్పలేదు? అనాధల కోసం, ఇలా వేలకు, వేలు తగలేసి, రేపు నా కొడుక్కు ఏం లేకుండా చేస్తావా?"

భర్త అన్న గౌరవం, అతని మీద సదభిప్రాయం ఏ మూలయినా ఉంటే, ఆ మాటలతో స్వప్న మనస్సులో నుంచి తుడిచి పెట్టుకుపోయాయి. ఇచ్చింది తన డబ్బు. అతను మాత్రం అతని కొడుక్కు దక్కాల్సిన డబ్బు పోయినట్టుగా బాధ పడుతున్నాడు. అతను స్వార్ధపరుడనుకుంది గానీ , మరి ఇంత స్వార్ధపరుడనుకోలేదు. అతని ముఖంలోకి చూస్తూ "ఇదంతా మీరు సంపాదించింది కాదు. నా డబ్బు. మా డాడీ సంపాదించింది నా ఇష్ట మొచ్చినట్టు ఖర్చు పెట్టుకుంటాను. అస్సలు ఈ ఆస్థిని, మీ కొడుక్కు ఇస్తానని ఎలా అనుకుంటున్నారు? నా ఇష్టమయితే ఇస్తాను. లేకపోతే మొత్తం అనాధ శరణాలయాలకు రాసేస్తాను." అంది కోపంగా.

"స్వప్నా!" ఖంగుమంది అతని గొంతు.

"ఏమిటి?" నిర్లక్ష్యంగా తలెగరేసింది.

"నా కొడుకు, నీ కొడుకు కాదా? నా రక్తం పంచుకు పుట్టిన బిడ్డ, నువ్వు కావాలనుకుంటున్న అనాధల మాత్రం చెయ్యడా?" అతని గొంతులో కోపం తగ్గిపోయింది.

"ఆ అనాధల ముఖాలు, నన్ను చూడగానే సంతోషంతో మెరుస్తాయి. కానీ, ఇక్కడ ఏం జరుగుతుందో, జరిగే సన్నివేశాలు, నా గుండె నెంత గాయం చేస్తున్నాయో తెలుసా మీకు? మీ రక్తం పంచుకుపుట్టిన, బాబును, నా ప్రాణంలా ప్రేమిస్తున్నాను. ఈ ఆస్థి అంతటికి వారసుడిని చెయ్యాలనుకున్నాను. మీ అత్తగారు గౌడ్రాలినయిన నా చూపులు పడితేనే బాబుకు జ్వరం వస్తుందంటూ, బాబును నా ఛాయలకు రాకుండా చేస్తుంది. అటువంటప్పుడు నేనెందుకు ఆస్థి ఇవ్వాలి? బాబు మీద నా నీడ పడకూడదు. బాబు మీద నాకెలాంటి అధికారం లేదు. అయినా, మీ అందరికీ నా ఆస్థి మాత్రం ఇవ్వాలి. అవునా? ఇన్ని ప్రశ్నలు నన్ను వేసే ముందు, మీరు ఒక్క విషయం ఆలోచించటం మరిచిపోయారు. భర్తగా, మీ ధర్మాన్ని కూడా, మీరు నా పట్ల నిర్వర్తించనప్పుడు మీరు నాకేమవుతారు? మీరే నాకేమి కానప్పుడు, మీ కొడుకు నాకేమవుతాడు?" తీక్షణంగా అతని కళ్ళలోకి చూస్తూ అడిగింది స్వప్న. దీపశిఖలా మెరుస్తున్న ఆమె చూపుల్లో, చూపులు కలపలేకపోయాడు జయరాం.

"ఏం సమాధానం చెప్పాలా అని ఆలోచిస్తున్నారా?"

"నువ్వు కాదన్న మాత్రాన, మనిద్దరం భార్యాభర్తలం కామా?"

"భార్యాభర్తలం." అంది వ్యంగ్యంగా నవ్వుతూ.

"చూడండి. మీరు నాకు భర్తని, భర్తగా మీరు మాత్రమే తీర్చగలిగే కోరికలు కొన్ని నాకుంటాయనీ, మీరెప్పుడయినా ఆలోచించారా?

నా కళ్ళ ముందే, మీరు మరో ఆడదానితో కాపురం చేస్తున్నా, సహించగలిగాను. కానీ, ఆ శృంగారం నా కంట పడితే, నా గుండె బ్రద్దలవుతుందని, అలాంటి శృంగారం నా కంట పడకుండా జాగ్రత్తపడాలని ఒక్కసారయినా ఆలోచించారా? గదుల్లో జరిగే సన్నివేశాలను, లాన్‌లో ప్రదర్శిస్తుంటే, చూసే నా గుండెల్లో రగిలే జ్వాలలు మీకు కనిపించవు. ఇన్ని

విధాలా, నా శరీరాన్ని తూట్లు, తూట్లు పొడిచి చంపుతున్నందుకా, మీకు నా ఆస్తిని ఇవ్వటం, లేక సమాజంలో నా భర్తగా చెలామణి అవుతున్నందుకా? ఎందుకు? ఎందుకివ్వాలి మీకు నా డబ్బు? మీ మనస్సులోని ఆలోచనలు, ఊహలూ ఇప్పుడే తెలిసాయి నాకు. అంతక్రితం, ఈ ఆస్తినంతటినీ, మీ కొడుక్కే ఇవ్వాలనుకున్నాను. ఇప్పుడా ఉద్దేశ్యాన్ని మార్చుకున్నాను" అంది.

"మార్చుకున్నావా? లేక మార్చబడిందా?"

"అంటే?"

"నీ మాజీ ప్రియుడి సలహాతో నువ్విలా ప్రవర్తిస్తున్నావని నాకు తెలుసు." అతనిలో దాగున్న రాక్షసుడు బయటకు తొంగి చూస్తున్నాడు.

"జయరాం." పిచ్చిదానిలా అరిచింది స్వప్న.

"ఎందుకలా అరుస్తావు? నా మాటను కూడా లక్ష్య పెట్టకుండా, నువ్వు అతన్ని కలుసుకుంటున్నావంటే, ఏ కారణం లేదని నన్ను నమ్మమంటావా? నీకే రంగు చీర సెలెక్టు చేసుకోవాలో తెలియదు. అలాంటి దానివి స్వయంగా నిర్ణయాలు తీసుకుంటున్నావంటే, అందుకు నీ మాజీ ప్రియుని సలహాలని, తెల్సుకోలేనంత పిచ్చివాడి ననుకుంటున్నావా?"

"లేదు, లేదు అని చెప్పినప్పుడు, ఉందీ, ఉరది, అని అంటే, సరే లేనిది ఉందనే అనుకుందాం. నా ఆస్థి అంతా మీకోస్తే, నేనేం చేసినా తప్పులేదన్న మాట. ఈ అస్థి మీకివ్వనేమోనన్న భయంతోనే యింత కాలం నుంచి మవునం వహించారన్న మాట. చాలా గొప్ప మగవాళ్ళు. ఎంతటి మహోన్నతమయిన వ్యక్తిత్వం? పెళ్లాం చెడిపోయినా ఫరవాలేదు. ఆ పెళ్లాం డబ్బు మాత్రం పోకుండా ఉంటే చాలు. మీలాంటి మగవాడిని భర్త అని చెప్పుకోవటానిక్కూడా అసహ్యంగా ఉంది నాకు." అంది చీత్కారంగా.

జయరాం కోపం హద్దులు దాటింది. అతని చేతి వేళ్ళు ఖలంగా ఆమె చెంపను తాకాయి. ఊహించని ఆ సంఘటనతో స్వప్న మస్తిష్కం మొద్దుబారి పోయింది. శిలలా చెంపన చెయ్యి చేర్చుకుని అలాగే కూర్చుంది. జయరాం, ఆ రూములో నుంచి వెళ్ళిపోయాడు.

* * * *

ఆ సంఘటన జరిగిం తర్వాత, స్వప్నా, జయరాం ఒకరినొకరు తప్పించుకుని తిరుగుతున్నారు. రోజులో ఏదయినా ఒక సమయంలో ఎదురు పడినా, పక్కకు తొలిగిపోతున్నారు. ఆమెను చెంపదెబ్బ కొట్టినందుకు అతను, ఆమె ముఖంలోక చూడలేక పోతుంటే అతను వాడిన పదజాలానికి, అసహ్యంతో ఆమె అతన్నుంచి తప్పించుకుని తిరుగుతుంది.

స్వప్నకు రెండు రోజుల నుంచి జ్వరం. రాములమ్మ తప్ప, ఆ ఇంట్లో ఇప్పుడు ఆమెను గురించి పట్టించుకునే వాళ్ళు లేరు. మూడో రోజుకు కూడా జ్వరం తగ్గుముఖం పట్టలేదు. స్వప్న వద్దనా వినకుండా, రాములమ్మ రఘునాధ్‌కు ఫోన్ చేసి స్వప్నకు జ్వరంగా ఉన్న విషయం చెప్పింది.


అర్ధగంటలో కారులో, డాక్టర్ని కూడా తీసుకుని వచ్చేసాడు రఘునాధ్. డాక్టరు స్వప్నను పరీక్షించి మందులు వ్రాసిచ్చి వెళ్లాడు ఆ మందులు తీసుకుని వచ్చి స్వప్న రూములో కూర్చున్నాడు రఘునాధ్. రాములమ్మ కూడా, స్వప్న మంచాన్ని అంటిపెట్టుకునే కూర్చుంది. డాక్టరు చెప్పినట్లు, ప్రతి అర్ధగంట కొకసారి స్వప్న చేత టాబ్లెట్స్ మింగిస్తూనే ఉన్నాడు.

వరలక్ష్మి అయితే, కళ్ళూ, చేతులూ తిప్పుతూ రఘునాధ్ వచ్చిన విషయం కూతురుకు, అతను వచ్చిం దగ్గర్నుంచీ చెబుతూనే ఉంది. ఆమె నోటికి బాగా పని దొరికింది. సాయంత్రానిక్కూడా జ్వరం తగ్గలేదు.

జ్వరంలో స్వప్న డాడీ, మమ్మీ అని కలవరిస్తూ ఏడుస్తుంటే, ఎంతో మనో నిగ్రహం గల రఘునాధ్ కూడా దుఃఖాన్ని ఆపుకోలేక పోయాడు.

డాక్టర్‌కు ఫోన్ చేసాడు. "ఆమెను జ్వరం తగ్గేవరకూ, ఇంటి దగ్గరుంచి ట్రీట్‌మెంట్ ఇప్పించే కంటే, హాస్పిటల్‌లో ఉంచటమే మంచిది. హాస్పిటల్‌కు తీసుకురండి" అని చెప్పాడు. ఒక్క నిముషం కూడా, అలస్యం చెయ్యకుండా, రాములమ్మ సహాయంతో కారులో ఎక్కించుకుని డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాడు.

(ఇంకా ఉంది)



డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

సిహెచ్. ఎ., రాజమండ్రి

మా అమ్మాయి గర్భిణి 3 నెలలు నిండినాయి. ఆమె కాంట్రాసెప్టివ్ మాత్రలు ఒక వారంలో రోజుకి 2 చొప్పున 19 వాడింది. దానివలన లోపలి శిశువుకు ఏమైనా హానికలుగునా? విరుగుడు ఏదైనా మందు చెప్పండి.

హాని ఏమీ ఉండదు. విరుగుడనేది ప్రత్యేకంగా ఏమీలేదు.

డి. డి. యల్., కోవవరం

10 నెలల నుండి నా కుడి వైపున గుండెలో పోటు వస్తున్నది. ఒక రోజున వుమ్ముతో పాటు రక్తం వచ్చినది. నాకు భయంగా వున్నది. ఏమయినా సలహా చెప్పండి.

కఫ పరీక్ష, ఛాతీ ఎక్స్‌రే చాలా అవసరం. వాటిన్ని నిపుణులైన వైద్యులకి చూపించండి. ఇందులో ఏమీ లేదని తేలితే హృద్రోగ నిపుణులను కలవవలసి ఉంటుంది.

టి. వి. ఎస్.పి., హిందూపూర్

నేను ఎప్పుడైనా ఒకసారి (రోజుకు) జరదా కిళ్ళీ వేస్తాను. (భోజనము తరువాత) 15 నిముషములు నమిలిన తరువాత వుమ్మి వేస్తాను. వారానికి 3 లేక 4 సార్లు వేస్తాను. వేసిన తరువాత, గ్లాసు మంచినీళ్ళు త్రాగి పుక్కిలించి, తర్వాత నీళ్ళు తాగుతాను. తాగిన తరువాత 1గం. లోపల 5 సార్లు మూత్రవిసర్జన అవుతుంది.

మూత్రవిసర్జనకి జరదా కిళ్ళీకి సంబంధం ఉందనుకోను. కిళ్ళీ నమిలిన తర్వాత త్రాగిన నీటి ప్రభావం వల్ల అధికంగా మూత్రవిసర్జన జరిగి ఉంటుంది. జరదా కిళ్ళీలో ఏ వస్తువులు వాడతారో, వాటి ప్రభావం ఏమిటో నాకు తెలియదు అందువల్ల పై విషయం నా ఊహ మాత్రమే!

యన్. వి. ఆర్. - సమిశ్రగూడెం

నా వయస్సు 21 సంవత్సరములు నాకు 10 నెలల క్రితం తలలోని వెంట్రుకలను పేను కొరకటం మొదలుపెట్టినది. అప్పుడు ఒక వ్రేలిదంత ఉండేది. యిప్పుడు 3 వ్రేళ్లంత అయినది. హోమియోపతి మందు వాడాను. తగ్గలేదు. వెంటనే ఏ మందు వాడవలెనో చెప్పండి.

తల మీద కుదుళ్ళకి అంటేలాగా లోరెక్సేన్ లిక్విడ్ వరుసగా 3 రోజులు పూయండి. దువ్వెనలను, తలదిండ్ల గలీబులను పరిశుభ్రం చెయ్యండి.

యస్. యస్. - పెదగోగాడ

నాకు 2 నెలలుగా చెమటకాయల వలె విపరీతమైన దురదతో అచ్చుటచ్చుట కురుపులు పుట్టగా టెట్రాసైక్లిన్ ఇంజక్షన్లు, 4 మోతాదుల పెన్సిలిన్ ఇంజక్షన్లు చేయించినప్పటికి ఉపశమనము లేదు.

స్టెఫ్లో, స్టెఫలో వాక్సిన్‌ని వైద్యులచేత వేయించుకోవటం అవసరం. దానితో బాటుగా ఆ పుండ్లులోని సూక్ష్మక్రిములు ఏ మందుకి లొంగుతాయో లాబొరేటరీలో పరీక్షింపచేసుకొని ఆ మందులని వాడవలసి ఉంటుంది. □



ఎస్. ఎస్. కడప

★ డబ్బున్న వాళ్ళు కూడా డబ్బునే కోరుకుంటారు. మరి డబ్బులేని వాళ్ళు?

● డబ్బునే. ఇద్దరికీ తెలుసు – యీ డబ్బు ఎంతున్నా చాలదని!

★ మీ ప్రశ్నావళి శ్రద్ధగా చదువుతాను....

● థాంక్యూ సుధారాణీ. ఎందుకు చదువుతారో చెప్పరేం?!

ఎల్. పి. వల్లేవలస

★ స్నేహం అంటే ఏమిటి?

● అర్థం చేసుకునే మనిషి.

సి. ఐ. ఆర్.

★ పట్టణాలలోని అధికారులు వచ్చినప్పుడు రోడ్లు శుభ్రపరిచి బ్లీచింగు పౌడరు వేస్తారు గాని రోజూ అలా చేయరెందుకు?

● రోజూ చచ్చే జనం కోసం ఎవరేడుస్తాడని – వూరుకుంటాడు. చుట్టం వచ్చినప్పుడు ఇల్లు శుభ్రం చేసినట్టు అధికార్లు వస్తే అలంకరణ చేస్తారు. పిచ్చిదానా! రోజూ పట్టుచీర కడ్తామా? పెళ్ళికెళ్ళేప్పుడు గాని!

ఎన్. ఆర్. ఆర్. పెనుగంచిప్రోలు

★ సినిమా నచ్చకపోతే మధ్యనే లేచి రావచ్చు కదా– శుభం అని పడే వరకు సినిమా చూసి బయటకు వచ్చి – సుత్తి పరమ సుత్తి – ఇంకా నానా పదాలు వాడి ఎదుటి వారిని యిబ్బంది పెడతారు వీరి నేమనాలండి?

● ఎందుకనాలి? డబ్బిచ్చినందుకు చచ్చినట్టు సినిమా చూడలి. నచ్చనందుకు తిట్టుకోవాలి. తప్పేంలేదు. దీన్నే స్వాతంత్ర్యం వుందనడం. నచ్చని సినిమా చూడకూడదనీ లేదు. తిట్టకూడదనీ లేదు.

ఎస్. వి. వడ్లమూడి


★ 3 సం పిల్లలకు టిక్కెట్టు కొనాలట. అంటే – మన సినీ బూతు రచయితల కవుల డబుల్ మీనింగు పాటలు మాటలు వాళ్ళకి అర్థం అయిపోతున్నాయనా?

● పెద్వాళ్ల కంటే వాళ్ళకే ముందు అవి అర్థం అవుతున్నాయి. అంత చిన్న పిల్లల్ని తీసుకుని సినిమాలకు వెళ్లడమే తప్పు టిక్కెట్టు కొనవలసి రావడం దానికి శిక్ష. 'మా వాడు అచ్చు చిరంజీవిలా డాన్సు చేస్తాడు. 'మావాడు ఎన్ టి. ఆర్.ని చక్కగా యిమిటేట్ చేస్తాడు' అంటూ మురిసిపోయే తల్లులుంటున్నారు మనం ఇంకేం చెప్పగలం?

పి. ఆర్. కోటబొమ్మాళి

★ అక్కయ్యా మనసు మనిషిని మారుస్తుందా?మనిషి మనసును మారుస్తాడా?

● మనసు– మనిషి రెండూ అర్థం లేని పదాలు. మనసు కోతి అంటారు – అది అప్పుడప్పుడు మనిషిని కోతిని చేసి ఆడించి పారేస్తూ వుంటుంది. మనిషి తను మారాలనుకుంటే ఏమో గాని లేకపోతే– ఎవరూ మార్చలేరు.



డి. ఎస్. ఆర్. పటాన్ చెరువు

★ స్త్రీ జాతికి విముక్తి ఎప్పుడు"

● దేన్నుంచి?!

★ సంసారాన్ని సాగరంతో పోలుస్తారెందుకు?

● కష్టం సుఖం, సంతోషం విషాదం – ఒకటి వెనుక ఒకటి అలలుగా విరుచుకుపడు తేస్తూనే వుంటాయి 'ఈ కెరటాలు ఆగితే – మనం హాయిగా వుంటా'మని ఎదురు చూస్తుంటారు – సాగర కెరటాల్లాగే ఇవి ఆగవు! సాగుతూనే వుంటాయి. అది తెలుసుకునే సరికి – జీవితం చరమాంకానికి చేరుతుంది

యు. ఎమ్. కొంకుదురు

★ మన సమాజంలో కులతత్వం అంతం అయ్యేది ఎప్పుడు?

● తప్పనిసరిగా – "ఒక కులం వారు అదే కులంతో పిల్ల నివ్వకూడదు. ఎల్లాడిని తెచ్చుకోకూడదు" అన్న జరగని పని – మనకి చట్టాల మీద గౌరవం అంతంత మాత్రమే. రాబోయే తరాలనేనా 'మేం భారతయులం' అనిపించుతారా అంటే లాభం లేదు – ఎన్నిక లెలాగ? గెలవడం ఎలాగ? కులతత్వం, ప్రాంతీయాభిమానమె – మన నాయకులకి మూలస్తంభాలు అందుకే – అవి 'పోవాలి పోవాలి' అని అంటూనే అవి పెరగడానికెదొ హపం చేస్తారు

ఎ. వి. జి. ఎస్. ఎమ్. చీరాల

★ అహంకార దృక్కులతో పైశాచిక ప్రవృత్తులతో సాటి మనిషిని మనిషిగా గౌరవించలేని యీ సభ్య సమాజంలో జీవచ్ఛవాలలాగా బ్రతికే మధ్యతరగతి అభిమానవంతుల పై మీ నిశితాభిప్రాయం?

● ఒకటి : మనిషిని మనిషిగా చూడనిది – సభ్య సమాజం కాదు. రెండు : మధ్యతరగతికి చేతకాని పౌరుషం వదిలే ధైర్యం వస్తే తప్పించి – జీవచ్ఛవాలలాగా బ్రతికే దరిద్రం పోదు.

జె. పి.; ఎన్. వి.; వి. ఎమ్.; ఎస్. కె. అనంతపురం

★ రచయిత ఉత్తమ రచయితగా గుర్తించడానికి అతని శైలి ప్రధానమా? లేక కథలోని నూతనత్వమా?

● అవేం కాదు. వాటికి వేస్తున్న బొమ్మలు! ఇస్తున్న పబ్లిసిటీ' – అంటే కోప్పడతారు – నాకు తెలుసు! అయినా యింత మంది కలిసి రాశారు – మీరు దేన్ని ఉత్తమ రచన– ఉత్తమ రచయిత అంటారో – తెలుసుకోవచ్చా?

ఎమ్. ఆర్. కె. బోధన్

★ కె. రా గారూ కులమత బేధాలెందుకు మనిషిలో అంటున్నారు. మరి యీ ఎఫ్ ఎ. బి. సి. ఎస్ సిలు ఎందుకు?

● ఓట్ల కోసం. □



సన్‌ఫ్లవర్ ఎకానమీ ప్యాక్. విడి వనస్పతి కంటే కొద్ది పైసల ఎక్కువ ధరకే శుద్ధమైనది.

మీ కుటుంబానికి అత్యంత సురక్షితమైనదీ, భద్రమైనదీ ఇవ్వండి: సన్‌ఫ్లవర్ బ్రాండ్ వనస్పతి. సన్‌ఫ్లవర్ రక్షణ కవచంతో ప్యాక్ చేయబడి, సీలు చేయబడినది. విటమిన్ ఎ,డి చేరిన పరిశుద్ధమైన పుష్టికరమైన వనస్పతిని మీ కందించే నిమిత్తం ఇలా చేయబడింది.

సన్‌ఫ్లవర్ బ్రాండ్ వనస్పతి

మంచి నెయ్యి మాత్రమే దీన్ని మించగలది.



IS:10633
ISI
VANASPATI

WPL-2204

1 కిలో, ½ కిలో ప్యాక్‌లలో లభ్యం.

WIPRO LTD – Closer to the consumer

నాకు మీరే కావాలి

ఇడుగు లక్ష్మీదత్

కమలమ్మగారు అప్పుడే భోజనం ముగించుకొని మడి పట్టుబట్ట కూడా మార్చుకొని కాస్త ఎంద పొడ తగులుతుందని వీధి వరండాలోకి వచ్చారు. ముడి వేసుకున్న తడి జుట్టు విప్పి ఆరబెట్టే ప్రయత్నంలో వరండా రెండు మెట్లు దిగి మొక్కల మధ్యకు వచ్చారు.

బాగా విచ్చుకున్న గులాబీలని, విరగబూసిన చామంతులని చూస్తూ చెంబెడు నీళ్ళు, కాస్త ఎరువు వేస్తే చాలు. మీ కష్టానికి మా ఫలితం అన్నట్టు ఎలా పూసాయో! అని మనసులోనే అనుకొంటూ పరవశంగా చూస్తూ ఆ తడి కురులలోకి వేళ్ళు పోనిచ్చి జోరుగా చిక్కు తీసుకొంటున్నారు. ఇంతలోనే వీధి గేటు చప్పుడు చేస్తూ పోస్ట్‌మాన్ లోపలికి వచ్చి ఒకకార్డు ఒక కవరు అందించి వెళ్ళాడు.

వాటిని చూస్తూనే తెలిసిపోయింది. కూతురు శాంతి విశాఖ నుంచి అని, రెండో ది కొడుకు సుధాకర్ నెల్లూరు నుంచి అని.

కూతురు కార్డు తనకు రాసిందే. ఆత్రంగా ఏం రాసిందో అని చదవసాగారు.

మ.ల.స. అమ్మకు,

నమస్కరించి వ్రాయునది. నీవు నాన్నగారు కులాసా అని తలుస్తాను నేను మీ అల్లుడుగారు పిల్లలం అంతా కులాసా. పిల్లలు స్కూలికి మీ అల్లుడుగారు ఆఫీసుకి వెళ్ళిపోతే అసలు తోచటం లేదు. సరదాగా టెంపరరీగా అయినా చిన్ని ఉద్యోగంలో చేరాలని అనుకుంటున్నాను. పిల్లలు అమ్మమ్మకై తెగ బెంగపెట్టుకొంటున్నారు అమ్మమ్మ చేతి వంట తినాలని తెగ మురిసి పోతున్నారు. నువు ఎప్పుడు వస్తావా? అని ఎదురు చూస్తున్నారు

మీ అల్లుడుగారు అయితే సరేసరి.

మీ అమ్మగారు చేసినట్టు వంట నువ్వు ఏది చెయ్యవు అంటారు (నువ్వు) బొబ్బట్లు, కందిపచ్చడి, ఆవడలు ఇలాటివి చెయ్యటంలో మీ అమ్మగారిదే అగ్రతాంబూలం అంటారు.

"అమ్మకి పుత్తరం రాసాను." వచ్చేస్తుంది అని అందరిని ఊరిస్తున్నాను నువు తప్పక వస్తావని మా అందరి ఆశలు తీరతాయని, నీ రాక కోసం ఎదురు చూస్తున్నాము. నువు ఎప్పుడు వచ్చేది రాస్తే స్టేషన్‌కి వస్తాము. నాన్నగార్కి నా నమస్సులు చెప్పు.

ఇట్లు
మీ అమ్మాయి
శాంతి

కూతురు రాసిన పుత్తరం చదివి ఒక్క వేడి నిట్టూర్పు విడిచి కొడుకు ఏం రాసాడో అని అది కూడా చదవసాగింది. అందులో కొంత నాకు, కొంత వాళ్ళ నాన్నగార్కి రాసాడు. (అప్పుడప్పుడు సుధాకర్ వాళ్ళ అమ్మగార్కి తెలుగులోనే రాస్తాడు. తృప్తిగా చదువుకొంటుందని)

ఏముంది అంతా షరా మామూలే.

కోడలు నెల తప్పిందని, పైవాడు దుడుసుగా తెగ అల్లరి చేస్తున్నాడని పట్టుకోలేక వాడి అల్లరితో ఛస్తున్నామని, కోడలు నీరసంగా అసలు చేసుకోలేక పోతోందని. పెద్ద దిక్కుగా సహాయంగా వుండటానికి రమ్మని వెంటనే బయలుదేరమని.

ఏమిటో ఈ పిల్లలు, ఈ పుత్తరాలు.

మొన్న పెద్దవాడు ప్రభాకరం అంతే హైదరాబాదు నుంచి రాసాడు పుత్తరం.

ఇంటి ప్లాను వచ్చిందని, లోన్సు అన్నీ సాంక్షన్ అయినాయి ఇల్లు కట్టటం జనవరి నుంచి ప్రారంభిస్తామని. అమ్మని సహాయం కోసం పంపమని. ఇంట్లో అమ్మ వుంటే నాకు మీ కోడలికి ధైర్యంగా వుంటుందని. త్వరలో పంపమని.

ఈ పిల్లలకి ఎప్పుడూ అమ్మ అవసరాలే కాబోలు. వీళ్ళు అసలు పిల్లలేనా?

వీళ్ళని కన్నది నేను మాత్రమనా? వీళ్ళని పెంచి పెద్ద చేసి వీళ్ళ కోసం అహర్నిసలు పాటుపడిన తండ్రి ఉన్నాడన్న ఆలోచన వీళ్ళకి రాదా? అమ్మ అమ్మ అంటూ ప్రేమంతా అమ్మ మీదే వున్నట్టు అమ్మని రమ్మని రాస్తారేం? అసలు వీళ్ళని కన్నది మనమేనా? అన్నట్టు.... ఎందుకిలా రాస్తారు. (ఈ) పుత్తరాలు. నాన్నగారితో సహా రమ్మని ఎందుకు వ్రాయరు? అసలు తండ్రి వునికి గుర్తు రాదా? అమ్మ వస్తే తండ్రి కెలాగన్న విషయం స్ఫురణకు రాదా? అసలు తండ్రి విషయం ఆలోచించరేం? పోనీ! రాసారే అనుకో.

ఇద్దరు కలస రండి అని ఒక్కళ్ళంటే ఒక్కళ్ళు! అయినా వ్రాయరేం? ముసలితనం ?ముసురుతున్న తండ్రి ఎటు పనికి రాడని వీళ్ళ అభి 'యమా? లేక ఏ పని వుండదు సరి కదా పనికి అ'!ం అని వీళ్ళ బాధా! లేక ఎప్పుడూ చాదస్తంగా మాట్లాడుతూ, చెప్పినవే చెప్తూ. దగ్గుతూ మూలుగుతూ వుంటారని వీళ్ళకి చిరాకా!

ఎందుకు వ్రాయరు? ఇద్దరు కలసి రండి అని మాతోనే వుండండి అని రాస్తే మంచో చెడ్డో వాళ్ళ బాధ్యతలు మేం మాత్రం ఎందుకు పంచుకోము.

లేదూ పెద్దతనంలో తండ్రిని కష్టపెట్టట మెందుకనే సదభిప్రాయమా? వీళ్ళకి అసలు అంత దూరాలోచన వుండదా?

అమ్మని పంపమని రాస్తారు గాని అమ్మ వస్తే తండ్రిని ఎవరు చూస్తారు? అన్న ఆలోచన వీళ్ళకు ఎందుకు రాదు?

వయసు పెరుగుతున్న కొద్దీ మగవాళ్ళకి అడదాని అవసరం పెరుగుతుందని తెలియదా.

ఎప్పుడైనా కోడళ్ళని వుంచడ్రా అంటే "అబ్బ మాకు చాల ఇబ్బంది" అంటూ వెంటబెట్టుకొని పోతారే అలాంటి అనుబంధం మాకు వుంటుందని వాళ్ళు అనుకోరు కాబోలు.

ఏదో నాలుగు రోజులు, వారం రోజులు అంటే వెళ్ళవచ్చు. రోజుల తరబడి వుండి వాళ్ళకి సహాయం చెయ్యాలంటే ఎలా వీలవుతుంది. ఎంత కన్నపిల్లలు అయినా ప్రతిసారి అమ్మని పంపమంటూ వ్రాయటం వీళ్ళకి ఏం సబబు?

పోనీ మగపిల్లలు ఏదో రాసారు అంటే ఆడపిల్ల దీనికి అయినా తండ్రి గురించి ఆలోచించలేదా!

ఆ మధ్య పెద్దవాడి కూతురికి వంట్లో బాగుండ లేదని, హడావిడి చేసిందని అంటే అప్పటికప్పుడు ఆయన బాధ్యత కాస్త చూడమని పక్కవాళ్ళకు అప్పగించి వెడితే, వచ్చేటప్పటికి కడుపు నొప్పితో నానా అవస్థ పడ్డారు

క్రమపద్ధతిగా మందులు, వేళకి భోజనం, ఇవన్నీ సరిగ్గా లేకపోతే తండ్రి ఇబ్బంది పడతారని శాంతి అయినా ఆలోచించ లేదేం? పైగా.. బోర్‌గా వుందిట, నేను వెడితే ఉద్యోగంలో చేరుతుందిట అయినా ఈ వయసులో ఈయన్ని వదిలి వీళ్ళ అవసరాలకి నే

నెందుకు వెళ్ళాలి? చిన్నతనంలో తండ్రి గుండె లెక్కి ఆడలేదా' వాళ్ళని ఎత్తి మోసి జ్వరాలొస్తే జాగారాలు చేస ఎన్ని అవస్థలు పడలేదు ఆ తండ్రి

డబ్బులు కావాలంటే; సినిమాలు షికార్లంటే తండ్రిని బుట్లోస ఒప్పించి డబ్బులు లాక్కున్న ఈ పిల్లలేనా

బజారు వెడితే తండ్రి చుట్టూ చేరి వాళ్ళకు కావలసినవన్నీ కొనిపించుకొన్న ఈ పిల్లలేనా వీళ్ళు.

వీళ్ళ చదువులకై, ఉద్యోగాలకై ఎన్ని ఇబ్బందులు



ఎదుర్కోలేదు ఆయన?

అయినవాళ్ల సమంధాలు అన్నీ వదులుకొని, వాళ్ళు ప్రేమించిన పిల్లలనే వాళ్లకు చేసింది! వాళ్ల సుఖం కోరి కాదూ! మరి అలాటి అమృత హృదయుడైన తండ్రిని వదిలి మాటి మాటికి అమ్మని పంపమని వ్రాయటంలో వీళ్ళఉద్దేశ్యం ఏమిటి?

తండ్రిని కూడా రమ్మని ఎందుకు వ్రాయరు? అసలు. కన్న తండ్రిని ఎందుకు అలా .. వాడేసిన వస్తువులా పక్కకు నెట్టేస్తారు?

ఇలా సుళ్ళు తిరుగుతున్న ఆలోచనలతో రెండు వుత్తరాల్ని పట్టుకొని లోపలికి వెళ్ళిపోయారు.

* * * *

కమలమ్మగారు శ్రీరామ్మూర్తిగారు ఆదర్శదంపతులు. వీళ్ళకి ఇద్దరు మగపిల్లలు ఒక్క ఆడపిల్ల. శ్రీరామ్మూర్తి గారు బ్యాంక్ ఉద్యోగం చేసి, రిటైరై కూడా ఐదేళ్ళు అవుతోంది. మగపిల్లల లిద్దరికీ మంచి చదువులు చెప్పించి, ఉద్యోగాలు వేయించి పెళ్ళిళ్ళు చేసారు వాళ్ళు ప్రేమించిన వాళ్లతో

ఆఖరిది ఆడపిల్ల కావటంతో తన ప్రావిడెంట్ ఫండ్‌లో సగం ఖర్చుచేసి తిరిగి చూడని సంబంధం చేసారు.

ఇలా బాధ్యతలన్నీ తీర్చుకుని ఉన్న ఊళ్లోనే హాయిగా కాలక్షేపం చేస్తున్నారు. ఎవరి మీద ఆధారపడకుండా.

కమలమ్మగారు ఆ రోజుల్లోనే మద్రాసు కాన్వెంటులో చదువుకొన్నారు. మంచి తెలివితేటలతో, ఇటు పిల్లలని, అటు భర్తని నొప్పించకుండా. ఎంతో సమర్ధవంతంగా సంసారాన్ని నెట్టుకొస్తున్నారు. ఒక ప్రక్క తన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ. అన్నిటా తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న కమలమ్మ గారంటే శ్రీరామ్మూర్తిగారికి ప్రాణం. ఆమె నీడలోనే ... తను కన్నుమూయాలని ఆయన ఆశ. ఆమె సహచర్యంలో ఆయనకు అంత తృప్తి. అలాటి భార్యను ఎలా పంపగలరు?

* * * *

పక్కనే కిరాణా కొట్టుకు వెళ్ళిన శ్రీరామ్మూర్తి గారు అడుగులో అడుగే వేసుకొంటూ రానే వచ్చారు.

కమలా! మంచినీళ్లంటూ కుర్చీలో కూలబడ్డారు.

భర్త పిలుపు విన్న కమలమ్మగారు మంచినీళ్లతో పాటు వుత్తరాలు కూడా అందించింది.


అవి చదువుకున్న శ్రీరామ్మూర్తి గారు ఒక్క క్షణం ఏం మాట్లాడలేక ఒక్క నిట్టూర్పు విడిస్తూ ఏం పిల్లలో అనుకుంటూ కుర్చీకి వెనగ్గా వాలి క్షణం కళ్ళు మూసుకున్నారు. భార్యను ఎలా పంపించాలా? అని.

ఆ క్షణంలోనే ... మరల తేరుకొని భార్య నుద్దేశిస్తూ ... ఊ ... ఏం చేద్దామనుకుంటున్నావు. పోనీ! వెడితే వెళ్ళు. పిల్లలు ఏం అవస్థ పడుతున్నారో.

మీరు చెప్పేది బాగానే వుంది. అయినా ఎవరి దగ్గరకని వెళ్లను. అందరి అవసరం ఒకటే అయినప్పుడు.

ముగ్గురు కూడబలుక్కునిరాసినట్లు రాసారు. వాళ్లకి నా అవసరమేగాని నేను కాదు. వాళ్ళకి కావలసినది నా పని.

వాగ్దానాలు



మనలో వాగ్దానాలు చేసేవారు చాలామంది కానవస్తారు. కొందరు తమ పనులు జరుపుకోవడం కోసం ఇతరులకు తమపై గట్టి నమ్మకం కలుగజేస్తూ, తాము పై వారికి ఆశ చూపుతూ వాగ్దానాలు చేస్తూ ఉంటారు. తమ పని నెరవేరిన పిదప, తమ వాగ్దానం సంగతి పూర్తిగా విస్మరిస్తారు. ఇది, తమ పనిని నెరవేర్చుకొనుటకు పన్నిన పన్నుగడ అని అనుకోవలసి వస్తుంది. ఎదటివారు, ఆ వాగ్దానం సంగతిని హెచ్చరిస్తే, ఏవో సాకులు చెప్పి, తమ తప్పు కప్పి పుచ్చుకుంటారు. ఉద్యోగాలిప్పిస్తామని, అధికారులకు లంచాలివ్వాలని చెప్పి కొంత డబ్బును తీసికొనడం కూడా కొన్ని సందర్భాలలో కానవస్తుంది. వారు ఇదే వృత్తిగా పెట్టుకొని జీవించడం కనపడుతుంది.

కొందరి వాగ్దానాలు స్వార్థరహితంగా ఉంటాయి. వారు ప్రతిఫలాన్ని ఆపేక్షించకుండానే, కేవలం పరోపకారమే మనస్సులో పెట్టుకొని, తమ పలుకుబడిని, శక్తిని ఉపయోగించి పనిని నెరవేర్చి యితరుల ప్రశంసలను పొందుతారు. వారికి తనవారు, పై వారు, పరిచితులు, అపరిచితులు అనే భేదం ఉండదు. ఆ పనిని నెరవేర్చడానికి ఎంత శ్రమ అయినా పడతారు. అట్టి వారి పేరు శాశ్వతంగా నిలుస్తుంది.

వాగ్దానాలను చేసేవారిని ఆశ్రయించేవారు, తాము ఎట్టి వ్యక్తిని ఆశ్రయిస్తున్నది ముందుగా తెలుసుకోవాలి. వారిని గురించి ఇతరులు చెప్పే మాటలను పరిశీలించాలి. వాగ్దాతలకు ధనాశ ఉన్నదనే సందేహం కలగగానే, వారిని విడిచిపెట్టి, తమ కార్యాన్ని సాధించుకొనుటకు మరొక మార్గం చూసుకోవటం అన్ని విధాలా ఉత్తమం! లేకపోతే మోసపోవడం జరుగుతుంది. అయితే వాగ్దానం చేసేవారి తత్త్వం సర్వసాధారణంగా సులభంగా తెలియడం కష్టం. అందువల్ల వాగ్దానాలపయి ఆధారపడి ఏ పనికి సిద్ధపడకుండా ఉండడం ఉత్తమమైన పద్ధతి.

-బులుసు వేంకటరమణయ్య

నాకు మీరే కావాలి

వాళ్ళు అడ్డాల్లో బిడ్డలు కారు. అన్నీ తెలిసిన, రెక్కలు వచ్చి బాగా ఎగరగలిగే పక్షులు వాళ్ళు.

సంసారాలన్నాక ఎప్పుడు సమస్యలు వుంటూనే వుంటాయి. నేను వెళ్ళనంత మాత్రాన అవి సమసిపోవు.

అయినా నేను మాత్రం ఎక్కడికని వెళ్ళను. ఎవరికి సహాయంగా వుండను. అందరి అవసరం ఒకటే అయినపుడు ఒకరి దగ్గరకు వెడితే ఒకరికి కోపం వస్తుంది.

వెడితే మాత్రం వాళ్ళు అందలం ఎక్కించేదేముంది.

వాళ్ళ పిల్లల్ని చూడటం, వంట పని, వాళ్ళు బయటికి వెళితే వాళ్ళు వచ్చేటప్పటికి అన్నీ రడీ చెయ్యటం, వాళ్ళ కోసం వచ్చి పోయే జనానికి సమాధానాలు చెప్పటం.

ఇవేగా వాళ్ళు కోరుకునే సహాయం. ఆ వంటలక్క పని, ఆ కుక్క కాపలా పని నా వల్లకాదు.

ఇన్నాళ్ళు మన సంసారానికై చేసి చేసి నా బాధ్యతలన్నీ ముగించుకొని ఇప్పుడిప్పుడే ఊపిరి పోసుకుంటున్నాను.

అయినా ... పిల్లలు రాసారు. వెళ్ళటం విధాయకమే కానీ ... ఒక్కడంటే ఒక్కడు ఇద్దరిని కలసి రమ్మని రాస్తే ఎలాగో ఇద్దరం వెళ్ళి బాధ్యతలను పంచుకోమూ! నిజానికి మన బాధ్యత వాళ్ళది కాదూ! కావలించుకుంటే అన్నీ బంధాలే. అన్నీ బాధ్యతలే. లేదంటే ఏది లేదు. వాళ్ళు కడుపున పుట్టిన వాళ్ళు అయినా సరే.

ఇలా మనకి మాత్రం ఒంటరిగా వాళ్ళకి దూరంగా వుండాలని సరదానా? వాళ్ళకి అవసరాలే గాని అభిమానాలు లేవు. వాళ్ళకి నేను అఖ్ఖరలేదు. నా పని మాత్రం కావాలి.

నాకు మిరు (మాత్రమే) కావాలి. నేను ఈ పెద్దతనంలో మిమ్మల్ని వదిలి వెళ్ళను. నాకు కడుపున పుట్టిన పిల్లలకన్నా మీరే ముఖ్యం. వాళ్ళని వాళ్ళు చూసుకోగలరు. వాళ్ళని చూడ్డానికి చాలామంది వున్నారు. మికు నేను తప్ప ఎవరున్నారు? ఒక వేళ వెళ్ళినా నా మనసుకి స్థిమితం వుండదు. మీరు ఎలా వున్నారో అన్న ఆలోచనలతో.

నేను మిమ్మల్ని విడిచి వెళ్ళను. అంటూ తెగేసి చెప్పేసారు కమలమ్మగారు.

అట్లయితే పిల్లలకి ఏమని వుత్తరం వ్రాయమంటావు?

వున్న మాటే వ్రాయండి. "మి అమ్మ లేనిదే నాకు జరగదని." వస్తే ఇద్దరం కలిసే వస్తామని. ఏదో ఇద్దరం ఒకరినొకరం చూసుకుంటూ ఆసరాగా నెట్టుకొస్తున్నాం గాని మా వోపికలు అంత మాత్రంగానే వున్నాయని. అంటూ భర్తకు చెప్పి కాఫీ టైము అయిందని అక్కడి నుంచి లేచారు కమలమ్మగారు.

★ ★ ★ ★

బాధ్యతగా వెంటనే పిల్లలందరికి వుత్తరాలు రాసి పడేసారు. ఇద్దరి ఆరోగ్యాలు సరిగా లేవని; కాస్త కోలుకున్నాక ఇద్దరం కలిసే వస్తామని.

★ ★ ★ ★

మరల పిల్లలెవరు అమ్మని పంపమని వుత్తరాలు వ్రాయలేదు. □





అమృతాంజన్‌కే తెలుసు ఒంటి నొప్పులు మరియు బెణుకుల బాధ



మృదువైన మూలపదార్థము వల్ల
ఉపయోగించుట సులభము

క్రొత్త కార్కు అమరిక వల్ల
మందు శక్తికి రక్షణ



1984 ఒలింపిక్స్ క్రీడలలో
పాల్గొన్న భారత క్రీడాకారులకు
అధికారపూర్వకంగా పెయిన్ బామ్
సరఫరా చేసినవారు.

అమృతాంజన్

ఏ ఇతర బాధలు కల్గించని
శీఘ్ర నివారిణిని నమ్మండి

OBM 8777 TG

పంతాలూ-పట్టింపులూ

ఆఫీసు గడియారం ఐదుగంటలు కొట్టింద. ఉన్నట్టుండి ఏదో గుర్తొచ్చి గట్టిగా బెల్‌కొట్టారు. డి. యం. పరాంకుశంగారు.

'సార్' అంటూ స్ప్రింగ్‌డోర్ తెరుచుకొని లోపల ప్రవేశించాడు అటెండరు అప్పలస్వామి, తలపై టోపీ సర్దుకుని.

'చూడు – ఆ ఏ – 2 కామేశ్వర్రావు నిలా పిలు'.

'అయ్!' అంటూ అప్పలస్వామి నాసీటు దగ్గరగా వచ్చి చెవులో వూదాడు 'తమర్ని ఐగారు పిలుసున్నారండయ్యా' అని.

బహుశ! ఇందాకా పుటప్ చేసిన బిల్లుల గురించి 'ఆశీర్వదించడానికే పిలిచి వుంటాడనుకుంటూ – కాస్తంత చిరాగ్గాను – మరింత భయంగాను డి. యం. గారి రూంలో అడుగుపెట్టి.

'నమస్కారం సార్ – తమరు పిలిచార్ట!' అన్నా ముఖాన్న చిరునవ్వు చిందించి 'ఆఁ – చూడు కామేశ్వర్రావ్ – రేపు 'అన్నపూర్ణా'లో మార్నింగ్ షో 'పంతాలూ –పట్టింపులూ' ఏ – కొత్త పిక్చర్ట దాని సాటిరావనుకో! యింటిదగ్గర ఆవిడా, పిల్లలు చాలా పట్టుదలగా, ఉన్నారు పిక్చర్ మిస్సవకూడదని నువ్వెలాగైనా సరే – ఆ 'షో'కి ఓ ఆరు టిక్కట్లు సంపాదించుకురావాలి' అం టూ ఓ యాభై నోటుని నాకందించారు పరాంకుశంగారు.

నా కసలు యిలాంటి పనులంటే చాలా చిరాకు అసలు మా ఆవిడ కూడా యిదే విషయంలో అప్పుడప్పుడు దెప్పుతోంటుంది నన్ను "మీకు ఆఫీసరే మొగుడు – ఆఫీసే యిల్లాలు. ఇంటిదగ్గర ఓ పెళ్లాంబిడ్డలు – మీ కోసం అలమటించే వాళ్ళు ఉన్నారన్న ధ్యాస ఉంటేగా! ఆ 'పాదసేవే' చేసుకోండి! – పైకొద్దురుగాని' అని." కానీ నాకు మాత్రం బాధగా ఉండదంటే? – ఏం చేసేది మరి??

జీవితంలో తొలిసారిగా నన్ను ఉద్యోగం వరించి ఆఫీసులో జాయినింగ్ రిపోర్టు యిచ్చిన రోజు సూపర్నెంటు గరుడాచారి గారిచ్చిన 'హితోపదేశాన్ని' మరిచిపోలేను.

"బాబూ! కామేశ్వర్రావూ' ఆఫీసరు కోపంలో ఎప్పుడయినా ఏమన్నా అన్నాడే అనుకో – మనమే సర్దుకు పోవాలయ్యా. పంతాలకి పోయామో – 'ఏదో' అరిటాకు – ముల్లు' సామెతలా అవుతుంది మన జీవితం – అర్ధమయిందా?

గురుడాచారిగారు కాలగర్భంలో కలిసిపోయినా నేను ఉద్యోగ రీత్యా ఈ ఇరవై ఏళ్ళలో ఓ మెట్టు ఎక్కి యస్. ఏ.గా స్థిరపడినా, ఆయన 'సూక్తి ముక్తావళి' మాత్రం చెవులకు సోకుతూనే వుంది 'నిత్యమూను.

సంసార సాగరమయితే, ఉద్యోగానిది గుప్త సముద్రాల పరిమాణం! అందుకనే దాన్ని ఈదాలంటే ఓర్పు – నేర్పు రెండూ వుండాలి. ఒడ్డు చేరడం గురించి బెంగపెట్టుకోకూడదు. ఎప్పుడూను!

సరే! అయ్యగారి అర్డరు ప్రకారం 'అన్నపూర్ణా' రిజర్వేషన్స్ కౌంటరులో నాకు తెలిసిన మన్మథరావుని కలిసాను మన్మథరావు అనాకారే అయినా మంచి మనసున్న మనిషి, ఫలితంగా, సునాయాసంగానే నా చేతిలో 'ఆరు' టిక్కెట్లు పెట్టాడు.

డి. యం. గారిల్లు ఎక్కడో గుట్టల బజార్లో. నేనుండేది మామిళ్ళగూడెం. మా ఆఫీసు వైరా రోడ్డులో "చందనా మేన్షన్స్" – వెంగళ్రావుగారి హయాంలో ఖమ్మం అలా అలా విస్తరించి పోయిందని చెబుతారు. డి. యం. గారింటి ముందర– గేటు తీసుకొని లోపల ప్రవేశించబోతూంటే "భౌ భౌ" మంటూ మీద కొచ్చింది వాళ్ళ అల్సేషియన్ కుక్క.

"ఏయ్– టామీ– యిలారా" అంటూ బయట కొచ్చిన డి. యం. గారమ్మాయి, నన్ను చూసి అగింది. టిక్కెట్లని ఆ అమ్మాయి కిచ్చి బయటపడదా మనుకొంటూంటే.

"ఒక్క నిముషం వెయిట్ చేయండి. మమ్మీని పిలుస్తాను" అంటూ లోపలకి తుర్రుమని పారిపోయింది. కాసేపటికి "అమ్మగారు" కాబోలు బయటికి వచ్చారు.

"నమస్కారమమ్మా! నేను కామేశ్వర్రావుని. అయ్యగారి ఆఫీసులో పనిచేస్తున్నాను. రేపు అన్నపూర్ణాలో మార్నింగ్‌షో "పంతాలు–పట్టింపులు"కి టికెట్లు కావాలన్నారు డి. యం. గారు. ఇవిగోనమ్మా" అంటూ, "సారు లేరామ్మా" అని అడిగాడు ముఖానికి పట్టిన జిడ్డుని కర్చీఫుతో తుడుచుకొంటూ.

"లేరండీ– క్లబ్బు కెళ్ళారు" అని టిక్కెట్లందుకొని కాసేపాగి "చూడండి– ఇఫ్ యు డోంట్ మైండ్" అంటూ అర్ధవంతంగా ఆగింది.

"మరేం ఫర్వాలేదు చెప్పండమ్మా!" అన్నా కోరిక తీర్చే భోళాశంకరుళ్ళా.

"ఏంలేదు. మా "టామీ"కి రెండు రోజులుగా స్టమక్ ట్రబులనుకుంటా. రాత్రిళ్ళు ఒకటే అరుపు. నిద్రపోనివ్వడం లేదు మమ్మల్ని. రేపుదయమే వచ్చి కాస్త దాన్ని వెటరినరి హాస్పటల్‌కి తీసుకు వెళ్ళి చెకప్ చేయించగలరా?" కంఠంలో అదారిటీ ధ్వనిస్తోంది.

"ఓ! తప్పకుండానమ్మా! వస్తాను" అంటూ బయట పడ్డాను. మర్నాడు పూజకోసమని యింటావిడకి తెస్తానన్న పూలు వగయిరా, మా

బాబీకి ప్రామిస్ చేసిన డ్రాయింగ్ బుక్ తీసుకు వెళ్ళ లేకపోయాను. తొమ్మిది దాటితే షాపు లేముంటాయి? ఇక ఇంటి దగ్గర ఆ రాత్రి నాకు జరిగిన "మర్యాద" గురించి ప్రస్తావించకుండా వుంటేనే మంచిది!

మర్నాడు మళ్ళా మామూలే. శాంతియుత వాతావరణం నెలకొంది. యింట్లో– త్వరత్వరగా నాలుగు మెతుకులు కొరికి బయల్దేరి అమ్మగారి ఎసైన్‌మెంటు పూర్తి చేసుకొని ఆఫీసుకి చేరుకున్నా. "రేపు శనివారం– ఎల్లుండి ఆదివారం – రెండ్రోజులూ శెలవులే– ఫామిలీతో భద్రాచలం వెళ్ళాలి. సరదాగా అన్నీ చూసి రావాలి" అనుకొంటూ హుషారుగా పని చేసాను. సాయంత్రం ఐదవుతోందనగా "అయ్యగారు మీ కివ్వమన్నారు. అర్జంటు" అంటూ టెలిగ్రాం చేతులో కుక్కాడు అప్పలస్వామి. సోమవారం విశాఖపట్నంలో హెడ్డాఫీసులో డి. యం.ల కాన్ఫరెన్సనీ. అందు క్కావల్సిన మెటీరియల్‌తో మీటింగుకి సిద్ధమవమంటూ" అందులో సారాంశం.

బిల్లులూ– స్టేట్‌మెంట్లూ తయారు చెయ్యడమంటే కనీసం రెండు రోజుల పని", "హతవిధీ" అని నుదురు పట్టుకొని, నేను మొదటిసారిగా సర్వీసులో చేరిన దుర్ముహూర్తాన్ని తలచుకొని నన్ను నేను శపించుకున్నా. "భద్రాచలం రేపు వెళ్ళాలి, రెడీ అవండి!" అంటూ యింటి దగ్గర అందర్నీ సర్‌ప్రైజ్ చేద్దామనుకున్న నాకు (సారీ! నా అలో చనకి) పురిట్లోనే సంధి కొట్టింది.

పోన్లే! ఎదర దసరా పండగ లొస్తున్నాయిగా– అమ్మనీ, నాన్నని చూసి చాల కాలమయింది కూడా. వాళ్ళూ పెద్ద వాళ్ళయిపోయారు. ఒకసారి వచ్చి వెళ్ళమని నెల్లూరు నుంచి ఉత్తరాలపైన ఉత్తరాలు పిల్లల్ని కూడా తెసుకు వెళ్ళి వస్తే వాళ్ళకి అనందం– వీళ్ళకికాస్త రిలీఫ్. రెండు రోజులు సెలవుపెడితే చాలు, పది రోజులు కలిసొస్తాయి" అని ప్రస్తుతానికి సమాధాన పడ్డాను. ఈ సారయినా ముందుగా రిజర్వ్ చేయిం చేసుకొని లీవ్ లెటర్ పారేస్తే సరిపోతుంది.

మర్నాడు శనివారం. ఆఫీసుకొచ్చి కాన్ఫరెన్సు మెటీరియల్ తయారు చేసుకొంటున్నా. ఒంటి గంటయి పోయింది. పరాంకుశంగారు కూడా ఆఫీసు కొచ్చి కూర్చొని అంతక్రితమే వెళ్ళిపోయారు చెప్పకుండా. ఇంతలో టెలిఫోను మోగింది. వెళ్ళి రిసీవర్ ఎత్తాను. ఫోనులో అవతల నుంచి ఖంగుమనే అమ్మగారి కంఠం.

"నమస్కారమమ్మా! నేను కామేశ్వర్రావుని. సార్ యిప్పుడే బయటి కెళ్ళారు పనుందంటూ. ఎక్కడికి వెళ్ళారో చెప్పలేదమ్మా" ఏమన్నా చెప్పాలా ఆయన వస్తే?" అన్నా.

"అబ్బే ఏం లేదండీ. యిప్పుడే బాబు కాలేజి నుంచి ఫోను చేసాడు. అదేదో హాల్ టికెట్ విషయమై, వాళ్ళేదో పేచీ పెడుతున్నారని డాడీ ఉంటే పంపమనీ– ఆయన లేరంటున్నారు. వచ్చేటప్పటికి ఏ టయిమవుతుందో! మీరు ఏమనుకోనంటే ఓ

విషయం మీరోసారి వాడి కాలేజికి వెళ్ళి రాగలరా? అంటూ, "సారీ! పాపం మీకు చాలా ట్రబులిస్తున్నాను" అంది.

"అమ్మా!!"అని నేను మాట్లాడబోతూంటే అవతల నుంచి ఫోను పెట్టిన ధ్వని వినపడింది.

గవర్నమెంటు జూనియర్ కాలేజిలో మేనేజరు మా ఆవిడకి స్వయానా మేనమామ.

ఆయన ధర్మమా అని, వెళ్ళిన పని సానుకూలంగానే అయిపోయింది.


★ ★ ★

ఆరోజు అంతా చిదానందం తాండవిస్తోంది ఆఫీసులో. ఆ మర్నాటి నుంచే దసరా శెలవు లారంభం. మధ్యాహ్నం డి. యం. గారు ఒంట్లో నలతగా ఉందని శెలవు పెట్టేసారు. టైము ఐదవుతోంది.

'మీకు ఫోనంటే కామేశ్వర్రావు గారూ! డి. యం. గారు కాబోలు !' అంటూ వచ్చాడు మా కొలీగ్ చక్రధరరావు.

వెళ్ళి ఫోనందుకొని 'నమస్కారం ,సార్' కామేశ్వర్రావుని మాట్లాడు తున్నాను. అన్నా కాస్త అసహనంగానే, కీడుని శంకించి.

'నువ్వు రేపట్నుంచి లీవులో వెడుతున్నట్టున్నావు?!'



ఈ·వేమన·పద్యాలు



సున్నమును దిన్నవానికి
నున్నతమగు స్వర్గమేల యుండదు చూడన్
వన్నెకు మించిన సున్నమె
యున్నతమగు బ్రహ్మమునకు నుపమగు వేమ.

'అవున్సార్! నెల్లూరు వెళ్ళాలి. రిజర్వేషను కూడా అయిపోయింది' అన్నా తిక్క కుదరాలని.

'సారీ! కామేశ్వర్రావు! ఇప్పుడే జి. యం. గారు వైజాగ్ నుంచి ట్రంకాల్ చేసారు. రేపాయన కోణార్కులో వస్తున్నార్ట. వాళ్ళబ్బాయికి యిక్కడే తెలంగాణా పేపర్ బోర్డులో ఉద్యోగానికి ఇంటర్వ్యూట. రేపు, ఎల్లుండి ఉండి వెళ్ళిపోతార్ట. నీ జర్నీని కాస్త పోస్ట్ పోన్ చేసుకోందూ? ఆఁ– ఆయన్ని రేపు స్టేషన్లో రిసీవ్ చేసుకొని ఈ రెండురోజులు ఆయన వ్యవహారం చూసేసి తర్వాత లీవు ఎవైల్ చేసుకో! ఓ కే? అసలు నేనే స్టేషనుకి వెడదామనుకున్నా స్వయంగా కాని సమయానికి సిక్ అయిపోయాను". "కానీ! సార్ నేను....."

పంతాలుపట్టింపులు

అంటూండగా ఫోను పెట్టేసాడాయన నిర్దాక్షిణ్యంగా.

చెప్పొద్దూ! నాకు ఒళ్ళుమండి పోయింది. ఇంతకాలం రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేస్తూ, అవసరానికి నాలుగు రోజులు లీవ్ పెడ్తే– ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలంటాడూ? బోడి సలహా, వీడూను.'

ఏమయితే కానీ! చెప్పా పెట్టకుండా ప్రోగ్రాము ప్రకారం వెళ్ళిపోడానికే నిర్ణయించుకున్నాను. ఎందుకో గానీ యింటికి తాళం వేసి బయల్దేరుతూంటే ఎడమకన్ను అదిరింది.

దసరా అయి వచ్చాము. ఒళ్ళంతా బడలికగా వుండి ఆ పూట ఆఫీసుకి శెలవు పడేద్దామా అనుకొని– మళ్ళీ ఎందుకులే అని ఆఫీసుకి బయల్దేరాను. ఆఫీసుకి చేరేసరికి పదకొండు కొట్టింది.

"కామేశ్వర్రావూ ! ఓసారి యిలా వేస్తావూ? అంటూ పిలిచాడు సూపర్నెంటు మృదువుగా" డి. యం. గారు యిప్పుడే బయటికి వెళ్ళారు. నీగురించి అడిగారు కూడా. ఇదిగో! నీ ట్రాన్స్ఫర్ కాగితాలు. నిన్ను శ్రీకాకుళం వేశారు. నాకు ట్రాన్స్ఫరయినందుకు డి. యం. గారు కూడా చాలా బాధపడుతూ, చివరికి ఈ కాగితాలని నన్నే నీకివ్వమన్నారోయ్! వెరీ సారీ! అంటూ సానుభూతి కురిపించి కాగితాలు నా చేతి కందించారు.

ఓహో! ఇది కూడా ఒక గుణపాఠమే కాబోలు నాలాంటి 'మెతక మనుషుల'కి . ఎక్కడో చదివినట్టు గుర్తు" మితి మీరిన మంచితనం కూడా ఒక అసమర్ధతే' అని కాగా– ఒక్క విషయం.

"పంతాలు–పట్టింపులు" సామాన్యమయిన ఉద్యోగులకు ఆరోగ్యకరమయిన లక్షణం కానేరదు. నాట్రాన్స్ఫర్ సంగతి గుప్పుమని ఆఫీసంతా వ్యాపించడానికి క్షణం కూడా పట్టలేదు. నిజానికి ఈ సంగతి నా కంటి ముందే వాళ్ళకు తెలిసి పోయింది కాబోలు నేను ఆఫీసులో అడుగు పెట్టే సరికి– అంతా నాకేసి 'అదో రకంగా' చూసారు ఆ చూపుల్లో సానుభూతి, జాలి, కరుణ సమ్మిళితమై ఉన్నాయి. కసాయివాడి కత్తివేటుకి బలవబోయే అమాయక ప్రాణి , అయిన గొర్రె పొట్టేలు కేసి చూసే చూపుల్లా ఉన్నాయవి.

"చూడు – కామేశ్వర్రావ్! జరిగిందానికి నువ్వేం బాధ పడకు.' అంతా మనమేలుకే అనుకొని సరిపెట్టు కోవడమే మంచి పని.' శ్రీకాకుళంలో అయితే చక్కగా కార్పొరేషన్ క్వార్టర్స్‌యిస్తుంది– ఈ ఖమ్మంలో లాగ– యిళ్ళద్దెలకి వేలకి వేలు పొయ్యక్కర్లేదు. అదీ ఒకందుకు మంచిదేలే" అంటూ సూపర్నెంటు ఓ దారుస్తూంటే, అందరూ నాకేసి సానునయంగా చూసారు.

అసలు తెరవెనక జరిగిన భాగోతం వేరే వుందని ఆ తర్వాతే నాకు తెలిసింది. 'కోణార్క్'కి కూతుర్ని సికింద్రాబాద్ పంపిన అటెండర్ అప్పల స్వామికి రైలు దిగిన జి.యం. , ఆయన కొడుకూ ప్లాట్‌ఫారం పై కనబడ్డారని ముందుగా ఫోను చేసినా తన హోదాకి తగినట్టు– ఎవరూ స్టేషను కొచ్చి రిసీవ్ చేసుకో పోవడంతో ఆగ్రహించిన జి. యం. గారు' ఇర్రెస్పాంసిబుల్ లాట్' అని చిరాకు పడ్డారని– ఈ విషయం ఆ తర్వాత డి. యం. గారి చెవిన పడిందని – ఆయనా – ఈయన చెవులు కొరుక్కొని తనని ' ఓ చూపు' చూసారని, ఫలితంగా పరాంకుశం గారు తనని 'అంకుశం పోటుతో ట్రాన్స్‌ఫర్ అర్డర్చిచ్చి సత్కరించారని తెలిసింది. జరిగిందానికి మనస్సు గాయపడినా – ముఖానికి చిరునవ్వు పులిమేసుకొని 'మీరనవసరంగా వర్రీ కాకండి సార్. ఐయామ్ ఆల్‌రైట్' అన్నాను సూపరింటెండెంటు గారితో– నా పాత్రను సక్రమంగా నిర్వహించానా, లేదా అన్న సందేహం మనసులో పీకు తూంటే. □

వారఫలం

4-4-1986 శుక్రవారం మొదలు 10-4-1986 గురువారం వరకు

★ **మేషం:** గ్రహమండల మందలి మార్పులు మీకు అనుకూలములు: ధన విషయమున ఒడిదుడుకులుండవు. ప్రశాంతంగా మీరు యోచించి గావించిన పనులందు లోటులేదు. వ్యవహార రీత్యా మేలైన కాలమే. స్త్రీలకు: వారాంతంవరకు తరచు ప్రయాణాలుండగలవు. ఉద్యోగమందు వృద్ధి సూచకవారం.

★ **వృషభం:** వార ప్రారంభంలోనే ఎలా గడుస్తుంది, అన్నీ ఆటంకాలే అన్నీ అడ్డంకులే అనుకుంటారు, అయితేనేం? వెనుకటి చర్యలవలన కొంతమేలు, ఆనందం, తృప్తి కలుగుటకు ఆక్షేపణలేదు. ఇరుగు పొరుగు సహాయం లభ్యం కాగలదు. స్త్రీలకు: అన్ని విధాలా ఉత్తమకాలం.

★ **మిధునం:** ఎంతో కాలంగా ఎదురుచూచి, ఎటూతేలని ఒకానొక వ్యవహారం, వారాంతాన సాంగంగా, సమగ్రంగా నెరవేరగల అవకాశాలున్నాయి. అందిరాని పనులు అనుకూలములు కాగలవు. సుఖశాంతులకు లోపంలేదు. రాజకీయంగా ఉత్తేజకరమైన దినములుగావు. స్త్రీలకు: మాట మంచితనంతో ఒక అడుగుపై కెక్కుతారు.

★ **కర్కాటకం:** పుణ్యకార్యాచరణము నకు అవకాశమున్నది. ధర్మకార్యానుచరణము సుగమంగా సాగిపోతుంది. ఇష్ట బంధువులు యింటికి రాగలరు దరిదాపులకు చేరిన వారిని ఆదరించవలసిన అగత్యముంటుంది. వృత్తి యందు వికాసమున్నది, గ్రహించండి. స్త్రీలకు: నూతన మిత్ర సంపద, వృత్తియందు ప్రగతి.

★ **సింహం:** పూర్వాపరాలు విచారించి చేసిన వ్యవహారానికి ఎలాంటి లోటురాదు, కాని తొందరపడి ఏ నిర్ణయం తీసికోవటం ఉచితంగాదు. త్వరపడి చేసిన వ్యవహారం ఎప్పుడు విఘాతవంతమే. నూతన వ్యాపారానికి శ్రీకారం చుట్టుకున్నారు కొందరు. స్త్రీలకు: శుభ వ్యవహారాల సందడి, శ్కార్యాచరణం.

★ **కన్య:** నూతన వ్యవహారాలందు నిమగ్నులు కాగలరు. నూతన వ్యక్తుల పరిచయ భాగ్యం లభిస్తుంది. వస్తు సేకరణకు అవకాశమున్నది. అడపా దడపా ప్రయాణాలకు అస్కారమున్నది. వారాంతాన శుభ వార్తాశ్రవణం. స్త్రీలకు: వ్యాపారానుకూలం, వ్యవహారం ఏదయినా ఉంటే సానుకూలం.

తుల: కొండంత ఆశతో ఒకానొక వ్యవహారానికి నడుము కట్టుతారు, సానుకూలం గావించుకొంటారు. పరిచితులవలన - మేలు చేకూరుట. అది అత్యంతలాభదాయక మగుట గమనించగలుగుతారు. నూతన వ్యక్తుల పరిచయం లాభదాయకమే. స్త్రీలకు: వారమంతా ఆనందదాయకమే.

వృశ్చికం: కళాసాహిత రంగానుభవంగల వారికి, నాట్య నాటకకోవిదులకు, గాన కళా ప్రావీణ్యులకు, రచనా వ్యాసంగాన మెలుకువగల వారికి సదవకాశాలుంటాయి, ఏమయితేనేం? రాశియందు స్థితుడైన 'శనిగ్రహం' వేధ తప్పదు గదా! ఏదో బాధతో సతమతం కావటం తప్పనిసరి అవుతుంది. స్త్రీలకు: వ్యర్థ ప్రయాణాలు, అధికవ్యయము.

ధనుస్సు: వ్యాపారాన మార్పులు చేర్పులు చేయవలసిన అగత్యం ఏర్పడుతుంది. అనవసరంగా చిక్కులందు తగుల్కొనుట కొందర విషయంలో చెప్పదగిన ముఖ్యాంశం. లేనిపోని నిందలు నెత్తికెక్కుతాయేమో గమనించుట అవసరం. రాజకీయాలందు లేనిపోని చిక్కులు రానున్నవి. స్వస్తి చెప్పి మరోమార్గానికి ఎగబ్రాకుట మేలేమో! స్త్రీలకు: అవసరాలకు తగిన డబ్బు చిక్కటం గమనార్హం.

మకరం: నెరవేరునా? లేదా? ఈ వ్యవహారం సొంతమగునా? లేదా? పాతబాకీలు అవసరానికి వసూలగునా? కావా? అని సతమతం కావటం, స్వల్పంగా మేలు చేకూరిందంటే పొంగిపోవటం వారలక్షణం. స్త్రీలకు: శుభమైన రోజులు, యత్నకార్యానుకూలం, లాభదాయక దినాలు. శుభ కార్యకలాపాలందు నిమగ్నులు కావటం శ్రేయం.

★ **కుంభం :** వస్తు సేకరణకు అనుకూలం. కొందరకు నూతన వాహన ప్రాప్తి చెప్పదగిన అంశం. ధన సంబంధమైన చిక్కులుంటే నివృత్తి కాగలవు. ఇతరుల చేతినుండి రావలసిన డబ్బు అందటం వారవిశేషం. పరులను నమ్మి దిగిన కార్యం సఫలమవునా? అనే సందేహం మీకే కలుగుతుంది. స్త్రీలకు : వాద ప్రతివాదాలు, అధికవ్యయం.

★ **మీనం :** ఉన్నత విద్యకు ప్రాకులాడు వారికి అనుకూలం. ఉత్తముల స్నేహం సర్వ విధాలా శుభదాయకం. నూతన వ్యాపారానికి నాంది జరుగుతుంది. జాయింటు వ్యాపారాన చిక్కులుండగలవు. గృహ పరిస్థితులందు చెప్పదగిన మార్పులుండగలవు. అనవసరపు ఖర్చులూ అలాంటివే. గ్రహించి సంచరించండి. స్త్రీలకు : వృత్తి వ్యాపారాలందు అనుకూలం. స్థిరాస్తి పెంపునకు యత్నం వారఫలం.

–విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

వ్యక్తిగతం



లాల్‌సంగ్ జావాలీ సైలో (36) మిజోరంకి చెందిన మహిళ. ప్రపంచం మొత్తం మీద అతి పొడవైన శిరోజాలు గలవారిలో ఈమె అగ్రగామి. ఈమె జుట్టు పొడవు 82 అంగుళాలు. ఈమె సుదీర్ఘ కేశ సంపద ఇంతకు ముందున్న రికార్డులని వెనక్కి నెట్టింది. 59.6 అంగుళాల పొడవైన జుట్టుతో గిన్నిస్ బుక్‌లోకి ఎక్కిన యునైటెడ్ కింగ్‌డమ్‌కి చెందిన లూసీ సాలజార్ కేశాలకన్నా ఈమె శిరోజాలు 23 అంగుళాలు ఎక్కువ పొడవైనవి. అమెరికాకి చెందిన సిండీ క్రిస్టియన్ 74.6 అంగుళాల శిరోజ సంపదతో ఈమెతో పోటీపడు తున్నది. శిరోజాలని పెంచడమే కాకుండా సైలో చక్కని గాయని కూడా. తన మధురమైన కంఠ స్వరంతో ఇప్పటికి రెండు డిస్కులు, ఓ డజన్ కాసెట్‌లని ఇచ్చింది. ఇప్పుడీమె ప్రపంచ ప్రఖ్యాతిని అందుకోడానికి వెంట్రుకవాసి దూరంలో మాత్రమే ఉన్నది.... □



హైతీ మాజీ అధ్యక్షుడు, నియంత అయిన జీన్ క్లాడె (బేబీడాక్), డువాలియర్ ప్రస్తుతం తమ దేశం నించి పారిపోయి ఫ్రాన్స్‌లోని ఒక విలాస వంతమైన హోటల్‌లో ఉంటున్నారు. ఈయన తమతో పాటు అత్యంత విలువైన ఆభరణాలని, బంగారాన్ని వెంట తెచ్చుకున్నారట. వాటి విలువ పావు బిలియన్ డాలర్లు ఉంటుందను కుంటున్నారు. అయినా ఈయనని తమ దేశంలో ఉంచుకోడానికి ఫ్రెంచివారు ఇష్టపడటం లేదు. అక్కడ జరిగే ఎన్నికల దృష్ట్యా ఫ్రెంచి ప్రభుత్వం ఈయనని వీలైనంత త్వరగా వదిలించుకోవాలని చూస్తున్నది. ఈయన ఎంత త్వరగా తమ దేశం వదిలివెళ్తే అంత మంచిదని ఫ్రాన్స్ ప్రధాన మంత్రి అన్నారు. తమ మిలిటరీ విమానం ద్వారా బేబీడాక్‌కి, ఆయన బృందానికి హైతీ నించి బయట పడేందుకు సహాయపడిన అమెరికా కూడా ఆయనకి ఆశ్రయం ఇవ్వడానికి నిరాకరించింది. ఆయనకి ఆతిధ్యం ఇవ్వడానికి మొదట్లో ఆసక్తిని ప్రదర్శించిన ఏకైక దేశం లైబీరియా కూడా ఇప్పుడు మనసు మార్చుకున్నది. ఈలోగా హైతీ కొత్త ప్రభుత్వ మండలి ఒక ప్రకటనలో డువాలియర్‌లకి ఆశ్రయం ఇచ్చే ఏ దేశమైనా ఆ కుటుంబానికి చెందిన ఆర్థిక విషయాలపై దర్యాప్తుకి సహకరించాలని కోరింది!....

సీరియల్

చైతన్య స్వరూపం

కంచుమర్తి వెంకటేశ్వర రావు

(గతసంచిక తరువాయి)

కావొచ్చు.... లాయరు గారు నాగురించి చెబుతూ ఆశయాల పేరుతో పిల్లల భవిష్యత్తు కొసం అన్ని సుఖాలను వదులుకుని బ్రతికాను. నా కొడుకును ఉత్తమ పౌరుడిగా తీర్చి దిద్దాలన్నదే జీవితాశయం.... అయితే పరిస్థితుల ప్రభావం, నన్ను వెంటాడే మనుష్యుల నాటకాలు నా కొడుకు దారి మళ్ళించాయి. నేను దేన్నైనా సహిస్తాను గానీ పరాయి ఆడపిల్ల హింసింప బడుతుంటే చూస్తూ ఊరుకోను. హింసించే వాడు నా భర్త కావొచ్చు.... కొడుకు కావొచ్చు... ఎవరైనా సరే శిక్ష అనుభవించ వలసిందే.... గతంలో నా భర్త వలన ఎందరో ఆడపిల్లలు తమ జీవితాలను నాశనం చేసుకున్నారు... ఆ రోజు సహించలేదు... ఈ రోజు నా కొడుకు కూడా అలా తయారయ్యాడు.... ఇటువంటి వాడు నా కొడుకని చెప్పుకోను... ఒక మగవాడు.... ఆ మగవాడూ ఒక రాక్షసుడు.... ఈ రాక్షసుడిని క్షమించి వదిలి పెడితే ఇంకా ఎందరినో నాశనం చేస్తాడు.... ఈ దురాగతాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి ఉరిశిక్ష వేయించాలను కున్నాను.... అయితే ఆ పని గాయత్రి చేసింది. గాయత్రి చేసిందానికి నేను బాధ పడలేదు... అటువంటి ధైర్యమే ప్రతీ స్త్రీలో రావాలి. పిరికితనం స్థానంలో ధైర్యం చోటు చేసుకోవాలి....

అయితే ఇంకా ఎంతో జీవితం అనుభవించ వలసిన గాయత్రి హంతకురాలిగా జైలుకు వెళ్ళ కూడదు. నా కొడుకు వలన సర్వ నాశనం కావలసిన జీవితాన్ని ఆమె రక్షించుకుంది.... రక్షించుకున్న జీవితాన్ని జైలు పాలు కావడం నాకిష్టం లేదు. అలా జరిగితే నావలన, నా కొడుకు వలన ఏమి జరగకుండానే హంతకురాలనే ముద్రపడితే జీవితం ఏముంది.... అలా జరగడానికి వీల్లేదు.... అందుకే హత్యా నేరాన్ని నామీద వేసుకున్నాను.... అయితే ఈ నిజం బయటపడింది.... కానీ గాయత్రికి ఏ శిక్ష పడకూడదు."

స్వరూప గంభీర వచనాలు అందరి మనసుల్లో ముద్రలు వేసుకున్నాయి.

జరిగినకథ– 12: స్వరూప కొడుకు కిరణ్‌కి తల్లి అంటే ప్రాణం. పరాంకుశం కిరణ్‌కి త్రాగుడు అలవాటు చేస్తాడు. త్రాగుడే కాక అమ్మాయిలతో ఎకారు కూడా ప్రారంభిస్తాడు కిరణ్. కొడుకు చేత ఓ ఫ్యాన్సీ షాపు తెరిపిస్తుంది స్వరూప. ఆ ఫ్యాన్సీ షాపులో సేల్స్‌గర్ల్‌గా చేరుతుంది గాయత్రి ఆ అమ్మాయంటే స్వరూపకి అభిమానం. ఒకరోజు గాయత్రి వచ్చి షాపులో పని మానేస్తున్నానని చెప్పగా స్వరూప ఆశ్చర్యపోతుంది. కిరణ్ గాయత్రిని మానభంగం చేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో చూసిన తను కిరణ్‌ని చంపేశానని హరితతో చెప్తుంది స్వరూప. కానీ హరిత నమ్మదు. తన తల్లి స్వరూపేనని తెలుసుకొంటుంది హరిత. లాయర్ హరిత కోర్టులో స్వరూప తరపున వాదించటం మొదలు పెడుతుంది. కిరణ్‌ని హత్య చేసింది గాయత్రేనని నిరూపించబడుతుంది.

రియల్లీ ఎగ్రేట్ లేడీ....

ఉన్నత మైన వ్యక్తిత్వం....

విశాల హృదయం....

అన్నారు చాలా మంది...

కొంతరయితే చప్పట్లు కొట్టారు...

విద్యార్థినులు జిందాబాద్ అన్నారు.

మళ్ళీ ప్రశాంతత చోటు చేసుకుంది.

"స్వరూపగారూ.... గాయత్రి హత్య చేసింది. చట్టరీత్యా అది తప్పు.. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు కదా.... అయితే మీరన్నట్లు తనను తాను రక్షించుకొడానికే ఆపని చేసింది. చనిపోయిన వ్యక్తి మీ కొడుకయినా హంతకురాలిని క్షమించమంటున్నారు."

"అవును.... గాయత్రికి శిక్ష విధించ వలసింది మీరే అయినా నా కొడుకు వలన శీలం కోల్పోవలసిన ఆమెను సాటి స్త్రీగా నేను క్షమిస్తున్నాను. ఆమెకు ఎటువంటి శిక్ష విధించినా అందుకు కారణం నేను. అటువంటిదే జరిగితే ఆశయాలు నన్ను వంచించాయని, జీవితంలో నేను పూర్తిగ ఓడి పోయానని అందరి ముందు ఆత్మహత్య చేసుకుంటాను... ఆతర్వాతే గాయత్రికి శిక్ష వేయండి."

లాయర్లు, పోలీసులు, ప్రేక్షకులు ఆశ్చర్యంతో చూస్తుండి పోయారు.

జడ్జి పది నిముషాల వరకు ఏవో వ్రాసుకుని గంభీరంగా చెప్పడం మొదలు పెట్టారు.

"ఇంతవరకూ జరిగింది విన్న తర్వాత ఏ న్యాయ స్థానమూ ఇవ్వని తీర్పు మీ ముందు ఉంచుతున్నాను....

మహిళా జాతికే మణి పూస స్వరూపగారు. చదువు కున్నప్పటి నుండి ఆశయాలనే జీవిత మార్గ దర్శకంగా నడుచుకుని వచ్చారు. ఎక్కడ ఏరకంగా స్త్రీ హింసింపబడినా తీవ్రంగా ఖండించేవారు. అలా చెప్పడమే కాదు ఆచరించేవారు. భర్తకు బుద్ధి చెప్పడానికి అతన్ని జైలుకు పంపించింది. ధైర్యంగా విడాకులిచ్చింది.

కొడుకును ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దాలని కలలు కన్నారు. అవి ఫలించకపోగా కొడుకు కూడా తండ్రి గుణాలనే అలవరచుకున్నాడని కలత చెందింది. అలా జరగకూడదనే అహర్నిశలు కృషి చేసారు.. అయితే కొడుకు ఆడపిల్లలను బాధిస్తుంటే సహించలేక ఎన్నో రకాలుగా నీతి బోధలు చేసారు.

కానీ చివరికి ఆ కొడుకు ఒక అమ్మాయి వలన చంపబడ్డాడు. తల్లిగా స్వరూపగారు బాధ పడకుండా హంతకురాలిని క్షమించమంటున్నారు ఒక స్త్రీగా.... నిజానికి స్వరూపగారి విశాలహృదయం, సాటి స్త్రీలపై ఆమెకున్న ప్రేమాభిమానంకు అపూర్వమైన ఉదాహరణ.

స్త్రీ జాతి స్వరూపగారి కెంతో ఋణపడి ఉంది.

ఆమె ఆశయాల బాటలో ప్రతీ స్త్రీ నడిస్తే ఎప్పుడూ ఏ స్త్రీ కూడా హింసింప బడదు.

కన్న కొడుకునే చంపిన సాటి స్త్రీని క్షమించిన స్వరూపగారి తీర్పు ముందు ఏ న్యాయస్థాన మిచ్చిన తీర్పు సాటి రాదు. అందుకే తీర్పు ప్రజలనుండి కోరుతున్నాను....

మీరింత వరకూ స్వరూపగారి కథను విన్నారు.

స్వరూప గారి గొప్పతనం చూసారు.

లాయర్లు, పోలీసులు, ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు మీలో..... దయచేసి అందరూ నిలబడండి".

జడ్జిగారి మాటలు మరీ వింతగా తోచాయి అందరికీ....

హాలులో అందరూ నిలబడ్డారు....

జడ్జిగారు, "ఇప్పుడు స్వరూపగారి కథను మరోసారి మననం చేసుకుని ఆమె చెప్పిన ప్రకారం, గాయత్రి గారికి శిక్ష వేయాలా.... వద్దా మీరే చెప్పండి... స్వరూపగారి మాటతో మన్నించాలి.... అనేవాళ్ళు కూర్చోండి.... శిక్ష వేయాలి అనే వాళ్ళు నిలబడే ఉండండి" అన్నారు.

అందరూ కూర్చున్నారు....

గాయత్రి, స్వరూప, హరిత ముఖాల్లో సంతోషం స్పష్టమయింది.

"విచిత్రమైన ఈ తీర్పుతో ఈ కేసును కొట్టి వేస్తున్నాను. అయితే

యువతరానికో మనవి... నేడు చాలా మంది-ఆడవాళ్ళు ముఖ్యంగా మధ్య తరగతికి చెందిన వారు కట్నాలు, కానుకలు, ఆడంబరాలు, అవసరాలు, దూబరాలు.... ఇలా రకరకాల పేర్లతో జరుగుతున్న అత్యాచారాలకు, అనవసరపు ఖర్చులకు లోనయి బాధపడుతున్నారు. పరిస్థితుల్ని ఎదురొడ్డి పోరాడడమనేది ప్రతీ యువతి యువకుడు నేర్చుకోవాలి.... ఆశయాలు చెప్పడమే కాదు ఆచరించాలి...

అక్కడక్కడా మనం చూస్తుంటాం.... భర్తల, అత్తామామల, ఆడపడుచుల వేధింపులు.... అయితే ఆస్త్రీ పిరికిగా చావకూడదు... తమ తెలివి తేటలతో ఆ మనుష్యులలోని మార్పుకు దోహదమయ్యేలా ప్రవర్తించాలి...

అలాగని అకృత్యాలకు పాల్పడకూడదు.... తండ్రయినా, అన్నయినా, తమ్ముడయినా చివరకు కొడుకయినా సరే మన సంస్కృతికి చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తే అతన్ని న్యాయపరిధిలోకి తీసుకురాగల ధైర్యాన్ని, సాహసాన్ని తెలవరచుకోవాలి.... అయితే తామే శిక్ష విధించకూడదు.... ఎందుకంటే తనకు మాతృత్వపు క్షోభ పెట్టినా క్షమించగలిగిన స్వరూపలు ఎక్కడో గాని సాధారణంగా ఉండరు

అందుకని దేశ సంస్కృతికి, సౌభాగ్యానికి యువతీ యువకులు దృఢ నిశ్చయాలతో ధైర్యసాహసాలతో ఆశయాల ఊపిరులుగా ముందుకు రావాలని మనవి చేస్తున్నాను.'

చప్పట్లతో, పొగడ్తలతో కోర్టు మారుమ్రోగింది.

★ ★ ★ ★

కోర్టునుండి బయటకు వచ్చిన స్వరూపను చుట్టుముట్టేరంతా. అందరూ అభినందిస్తున్నారు . కాని స్వరూపతో కొడుకు చనిపోయాడనే బాధ గుండెను తొలిచేస్తుందనే నిజం ఎవరికి తెలియదు తెలిసింది ఒక్కరికే ఆ కొడుకు తండ్రి భార్గవమూర్తికి

గాయత్రి జనం మధ్యలోనే స్వరూప కాళ్ళ మీద పడిపోయింది

"స్వరూపగారూ.. మిమ్మల్ని ఎలా పొగడాలో నాకు మాటలు సరిపోవడం లేదు." అన్నాడు రాఘవేంద్ర.

"ఆంటీ.. నాకు పునర్జన్మ ఇచ్చారు "

అంది కన్నీళ్ళతో గాయత్రి.

జనం మధ్యలోంచి ఓ యువకుడు త్రోసుకుని స్వరూప దగ్గరకు వచ్చాడు. స్వరూప చూసింది. తనతో ఒకప్పుడు మాట్లాడ్డానికి వచ్చిన జర్నలిస్టు.

"మేడమ్.... మీరు అభ్యంతరం చెప్పినా మీ విశాల వ్యక్తిత్వం, ఔదార్యం, గొప్పతనాన్ని వ్యాస రూపంలో రేపటి నుండి మా దిన పత్రికలో ప్రచురిస్తాను అది చెయ్యకపోతే జర్నలిస్టుగా నేను ఓడిపోయినట్లే' అన్నాడు

స్వరూప నవ్వింది.



చైతన్య స్వరూపం

'ఇది నా గెలుపు కాదు ఓటమి... గొప్పతన మంతా లాయర్ హరితదే... ఆమె తన తెలివి తేటలతో, అసమాన ప్రతిభతో కేసును టేకప్ చేసి, కృషి చేసి విజయం సాధించింది. ఈ అభినందనలు ఆమెకు చెప్పాలి."

అంది స్వరూప హరిత చేతులను పట్టుకుని....

హరిత నవ్వుతూ, "నాకు కాదు.... అతనికి చెప్పండి." అంది దూరంగా కారుకి ఆనుకుని ముఖం అటువైపుకు త్రిప్పుకుని ఉన్న వ్యక్తిని చూపిస్తూ....

స్వరూపకు అర్థం కాలేదు.

అతని దగ్గరకు వెళ్ళింది.

అప్పుడు అతను తల త్రిప్పాడు.

స్వరూప ఆశ్చర్యంతో అలాగే నిలబడి పోయింది

అతను...

అతను.... భార్గవ మూర్తి.

కన్నీరాగ లేదు స్వరూపకు...

"నేను ఓడిపోయానండి... మీరే గెలిచారు.... పట్టుదలతో మిమ్మల్ని దూరం చేసుకున్నాను.... అదే పట్టుదలతో కొడుకును చంపుకున్నాను... జీవితంలో పూర్తిగ ఓడిపోయాను. నన్ను క్షమించండి."

అంది అతని చేతుల్లో ముఖాన్ని దాచుకుని.

"స్వరూపా!.... దీనికంతకూ కారణం నేనే.... నా వలనే నువ్విన్ని బాధలు పడ్డావు. అయినా నేను గెలవడ మేమిటి? ఆకాశాన్నంటిన నీ వ్యక్తిత్వం ముందు నేనెంతవాడిని స్వరూపా...."

"ఒక్కసారి నా పాపను చూపించండి... మళ్ళీ మళ్ళీ మీకు కనిపించను." అంది వెక్కి వెక్కి ఏడుస్తూ....

ఈసారి భార్గవమూర్తి నవ్వేడు...

"స్వరూపా.... పాపను నేను చూపించడ మేమిటి? రోజూ చూస్తూనే ఉన్నావుగా?" అని అదిగో మన పాప...

స్వరూప చూసింది.

హరిత అమ్మా.... అని దగ్గరకు వచ్చింది.

స్వరూపకు మరింత ఆశ్చర్యం...


లాయరు హరిత తన కూతురా?...

తన పాపేనా నా గురించి వాదించింది...

తన కూతురేనా రేయింబవళ్ళు ఈ కేసు గురించి కష్టపడింది...

అమ్మా....

హరిత స్వరూపను అల్లుకు పోయింది.



అంకితం

కొన్ని దశాబ్దాల నుండి సాహితీ సేవ చేస్తూ ఎందరో రచయిత(త్రు)లకు పుట్టినిల్లయిన ఆంధ్రపత్రిక నాకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చి పాతికేళ్ళ (25) వయసుకే ముప్పై కథలు, మూడు నవలల రచయితగా తీర్చి దిద్దింది. మొదటి కథ, మొదటిసారిగా బహుమతి, మొదటి నవల ప్రచురించి నేనూ రచయితను సుమా అని చెప్పుకునే గౌరవాన్ని ప్రసాదించిన సంపాదకులకు కృతజ్ఞతలు తెలియ జేస్తూ కృతజ్ఞత "చేత" కాని "మాట" కాదు అనే శ్రీ పులికంటి కృష్ణారెడ్డి నానుడికి నిదర్శనంగా నా ఈ "చైతన్య స్వరూపం" రెండవ నవలను శ్రీ శివలెంక రాధాకృష్ణ గారికి గౌరవ అంకితం.

– కంచుమర్తి వెంకటేశ్వరరావు

స్వరూప కన్నీళ్ళు హరిత భుజాలను తడిపాయి...

కొంత సేపయింతర్వాత...

స్వరూప అందరికి చెప్పి రెండడుగులు వేసింది.

"అమ్మా.... ఎక్కడకు?"

"చూడమ్మా.... వయసులో ఆవేశంలో భర్తను దూరం చేసుకున్నాను. ఆ తండ్రికి కొడుకును లేకుండా చేసాను... త్యాగ మూర్తిగా లోకం కీర్తించినా తల్లిగా ఓడిపోయాను."

"అమ్మా... తమ్ముడు పోయి బాధపడుతున్న ఈ సమయంలో నువ్వు ఒంటరిగా ఉండడం నా కిష్టం లేదు... ఇన్ని సంవత్సరాలూ తల్లి ప్రేమకు నోచుకోకుండా ఉన్న నాకు అమ్మ దగ్గరుండే అదృష్టం ప్రసాదించమ్మా!"

భార్గవమూర్తి, "చూడు స్వరూపా.... నేను చాలా పొరపాట్లు చేసాను. ఆ ఫలితమే మనం వేరయ్యాం.... అనుభవించవలసిన వయసులో ఆవేశాలు, ఆశయాలు, పందేల పేర్లతో ఎంతో కోల్పోయాం... ఇన్నాళ్ళూ పాపను నీకు దూరంగా పెంచి తల్లీ కూతుళ్ళను విడదీసాననే బాధతో కృంగిపోయాను. ఇక ఆ క్షోభను భరించలేను.

విడాకులతో వేరయ్యాం....

కానీ ఈ వయసులో నాకు నీవు, నీకు నేనుగా కలకాలం కలిసి మెలిసి ఉండే స్నేహితులుగా బ్రతుకుదాం... నువ్వాశించిన పాప బంగారు భవిష్యత్తును చూసుకుంటూ కాలం గడుపుదాం.... భర్తగా శాసించడం లేదు... స్నేహితుడిగా అర్థిస్తున్నాను" అన్నాడు.

భార్గవమూర్తి కళ్ళల్లో నీళ్ళు...

"ప్లీజ్.... అమ్మా...." హరిత.

హరిత కారు డోరు తెరచి నిలబడింది.

స్వరూప కారెక్కింది.

భార్గవమూర్తి, హరితల ముఖాలు సంతోషరేఖలతో విరిసాయి...

కారు బంగారు పూలదోటగా అలరారుతున్న భవిష్యత్తు బాటలో పరుగులు తీసింది....

ఆ బాటలో చైతన్యం రావడానికి అహర్నిశలు కృషి చేసిన స్వరూప నిజానికి స్త్రీ జాతి కోరే, స్త్రీ జాతికి కావలసిన నవ చైతన్యానికి ఓ స్వరూపం...

అందుకే.... ఆమె....

చైతన్య స్వరూపం.... (అయిపోయింది)

హైదరాబాదు నోట్‌బుక్

గవర్నర్ ఆశాభావం:-

మార్చి 6వ తేదీన ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో జరిగిన సురభారతీ సమితి 15వ వార్షికోత్సవానికి ముఖ్యాతిథిగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి తమ ప్రసంగంలో సంస్కృతం పట్ల ప్రజలకు ఆదరం పెరుగుతున్నందుకు సంతోషం ప్రకటించారు. పరాయి పాలన వల్ల మన విద్యా ప్రణాళికలో ఇంగ్లీషు భాషకు ఇదివరకు ప్రాధాన్యం ఎక్కువయిందని, ఆ పరిస్థితి తొలగాలని ఆమె అన్నారు. సంస్కృతం కేవలం మంత్రతంత్రాల భాష కాదని, దానిలో వివిధ శాస్త్రాలూ - వైద్య, ఖగోళ, జీవ, వృక్ష, జ్యోతిష, తత్త్వ, గణిత, న్యాయాది శాస్త్రాలూ - ఉన్నవని, ప్రాచీన భారతీయ సంస్కృతిని పరిరక్షిస్తున్న భాష అదేనని ఆమె అన్నారు సమితి అధ్యక్షులు, రాష్ట్ర హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి సమితి కార్యకలాపాలను వివరించి, సమితి తెలుగు సంస్కృత నిఘంటు నిర్మాణం తలపెట్టిందని, దానికి నాలుగైదు లక్షల రూపాయలు అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం కొంత ఆర్థికసహాయం చేయాలని ఆయన గవర్నర్‌ను కోరారు. సమితి కార్యదర్శి, ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖాధ్యక్షులు డాక్టర్ పుల్లెల శ్రీ రామచంద్రుడు నివేదిక చదివిన పిదప శ్రీ అల్లాడి కుప్పుస్వామి గారి కుమార్తె కుమారి అల్లాడి ఉష కూచిపూడి నాట్యం, ఎలాటి ఆహార్యం లేకుండా సాధారణమైన దుస్తులతోనే ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు పిదప ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖ విద్యార్థులు మృచ్ఛకటిక రూపకంలోని న్యాయాధికరణ దృశ్యాన్ని ప్రదర్శించారు అందరూ చక్కగా నటించారు చారుదత్తుడు - ఎ. రాములు, అధికరణికుడు - జె. నరసింహాచార్య, శకారుడు - సి. ఉపేందర్‌రావు, వీరకుడు - జె. వాసుదేవాచార్య, విదూషకుడు - పి. శ్రీనివాస్, శ్రేష్ఠి - పి సోమనాథ్, శోధనకుడు - రాజన్న, నూతన పాత్రమాతులుడు - ఎస్. సి. వి. రామానుజం సమావేశం ప్రారంభంలో డాక్టర్ శ్రీ రామచంద్రుడు స్వాగతం పలికారు, చివరన సమితి సంయుక్త కార్యదర్శి ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృతాచార్యులు డాక్టర్ పి. జి. లాల్యే ధన్యవాదాలు తెలిపారు. నాట్యం ప్రదర్శించిన నర్తకికి, నాటకంలో పాల్గొన్న వారికి మెమెంటోలు బహూకరించారు.

తెలుగు గోష్ఠి ద్వితీయ వార్షికోత్సవం:-

తెలుగుగోష్ఠి ద్వితీయ వార్షికోత్సవం మార్చి 9 ఉదయం తెలుగు భాషా సమితి హాలులో వైభవోపేతంగా జరిగింది. శ్రీ చిమకుర్తి శేషగిరిరావు గారు ప్రసంగిస్తూ గోష్ఠి ఈ 24 సమావేశాలలో 40 శాసన పదాలు, పెక్కు అపరిష్కృత కోశ పదాలు చర్చించి, అర్థాలు నిర్ణయించిందని, వాటిలో పులమావి (స్కందుడు) వంటివి వున్నాయని అన్నారు. వివిధ విషయాలపై పలువురు సభ్యులు పరిశోధన పత్రాలు చదివారని తెలిపారు. ఈ చర్చలను, వ్యాసాలను పుస్తక రూపంగా ప్రచురించదలచామని, దానికి తెలుగు విజ్ఞాన పీఠం వారు నాలుగు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారని తెలిపారు. ప్రముఖ శాసన పరిశోధకులు శ్రీ బి. ఎన్. శాస్త్రి ముద్రణకయ్యే కాగితం విరాళంగా ఇస్తానన్నారు. తర్వాత డాక్టర్ అవధానుల విజయకుమార్‌బాబు భావనారాయణ స్వామి సంప్రదాయంపై పరిశోధన వ్యాసం చదివారు. ఈ సంప్రదాయం బౌద్ధాచార్యుడైన భావవివేకుని పేరుతో ప్రచలితమైన నూతన వైష్ణవమని, బౌద్ధాన్ని ప్రతిఘటించడానికి ఈ ఉద్యమం బయలుదేరిందని ఆయన వివరించారు. ఈ గోష్ఠిలో శ్రీయుతులు టి. వి. జి శాస్త్రి, చిమకుర్తి శేషగిరిరావు, పోరంకి దక్షిణామూర్తి, పుచ్చా పరబ్రహ్మ శాస్త్రి, జి కృష్ణ, బి. ఎన్ శాస్త్రి, ముదిగొండ వీరభద్ర శాస్త్రి, రాంభట్ల కృష్ణమూర్తి, పాతూరి శ్రీరామ శాస్త్రి, నాగభట్ల మార్కండేయ శర్మ, బి. రామకృష్ణ దాస్, యార్లగడ్డ ఆంజనేయులు, పి ఎస్. ఆర్. అప్పారావు, అక్కిరాజు రమాపతిరావు, అవధానుల విజయకుమార్‌బాబు, చింతా వేంకటేశ్వర్లు, ఎన్. శివరామమూర్తి, తిరుమల రామచంద్ర మున్నగువారు పాల్గొన్నారు. గోష్ఠి వ్యాసం చర్చా సంపుటి త్వరలో ప్రచురితం కావాలని తీర్మానించారు.

ఆలోచన:-


హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ తెలుగు సాహితి గొప్ప పథకం తలపెట్టింది. ఇది ఆలోకన అనే వార్షిక వాఙ్మయ సూచి. ఈ సూచి ప్రతి సంవత్సరం ఆ సంవత్సర సంఖ్యతో - ఆలోకన 1985, ఆలోకన 1986 ఇలా - వెలువరిస్తారు ఏటా జనవరి 1వ తేదీ నుండి డిసెంబర్ 31 వరకు ముద్రితమైన గ్రంథాలు, పత్రికలు. వ్యాసాలు, కథలు, కవితలు, సమీక్షలు మొదలైన ప్రక్రియా విశేషాల శీర్షికలు ప్రచురణ వివరాలతో సహా సేకరించి, ఈ ఆలోకనలో ప్రచురిస్తారు తెలుగులో ప్రచురితమైన వాఙ్మయాన్ని గురించిన సామగ్రి అంతా సూచికా రూపంలో సంపుటీకరించడం ఈ ఆలోకన విశేషం. ప్రతి ఆరోపంలోను రచయిత పేరు, రచన పేరు, ప్రచురణ వివరాలు, ప్రచురణకర్తల వివరాలు, గ్రంథమైతే విషయాంశాలు మొదలైన వివరాలుంటాయి. ఈ ఆరోపాలన్నీ ప్రక్రియా రూపంగా విశ్లేషించి, ఒక్కొక్క విభాగంలో అకారాది క్రమంలో ప్రచురిస్తారు తెలుగులో ప్రచురితమైన రచనల ఆరోపాలే కాక, తెలుగు భాషా సాహిత్యాలను గురించి ఇతర భాషలలో ప్రచురితమైన రచనల పేర్లకు సంబంధించిన ఆరోపాలను వాటి విశేషాలతో కూడ ఆలోకనలో అకారాది క్రమంలో ప్రచురిస్తారు. విశ్వవిద్యాలయాలలో వెలువడుతున్న సిద్ధాంత వ్యాసాలు, పరిశోధన వ్యాసాలు, పరిశోధకులు వెలికితీసిన, పరిష్కరించి అముద్రిత గ్రంథాల వివరాలు కూడ ఈ సూచికలో వుంటాయి. ఈ ప్రచురణంతా రచయితల పేర్లతో ఆరోపాలు సిద్ధపరచి అకారాది క్రమంలో ప్రచురించడం దీని ప్రత్యేకత. పరిశోధకులకు ఈ పద్ధతి ఉపయోగకరం. ఈ సూచికకు ముందు మాటగా ఆ సంవత్సరంలో వెలువడిన వివిధ సాహిత్య ప్రక్రియలపై సమీక్ష కూడ ఉంటుంది. గణాంక పద్ధతిని అనుసరించి కొన్ని విశేషాలను, వివరాలను అనుబంధంగా చేర్చుతారు. ఈ ఆలోకన భాషా సాహితీరంగాలకే గాక బహువిధ శాస్త్ర కళారంగాలకు సంబంధించిన గ్రంథాలు, వ్యాసాలు మొదలైన అంశాలను ప్రచురిస్తుంది ఒక్క మాటలో చెప్పాలంటే, తెలుగులోను, తెలుగును గురించి ఇతర భాషల్లోను ప్రచురించబడిన వాఙ్మయానికంతా సూచికా రూపమైన విషయ భాండాగారం 'ఆలోచన". ఇలాంటి సూచిక సిద్ధపరచమని పదేళ్ల క్రితం నేను సాహిత్య అకాడమిని కోరి, ఒక పథకం అందజేశాను. కాని వినిపించుకొన్నవారు లేరు. ఈనాటికిది రూపుదాల్చనున్నది. ఈ మహా యజ్ఞం మూడు పూవులు, ముప్పైవేల కాయలుగా అభివృద్ధి చెందగలదని, కేంద్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం, ఆయన సహచరులు దీనిని విజయవంతంగా కొనసాగిస్తారని విశ్వసిస్తున్నాను.

ఉపశ్రుతి:-

ఎందుకు దేశమంతా బందులు చెలరేగిపోతున్నాయి? - అనడిగారు ఒకరు. సహజ హాస్య ప్రియులైన మిత్రులు శ్రీ వాకాటి పాండురంగారావు "ఒందేమాతరం" - అని బెంగాలీలు, వ పలుకలేని మరికొందరు రోజూ అంటూంటే, బంద్‌లు కాక మరేవి జరుగుతాయి? -అన్నారు.

-తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor : S. Radhakrishna
Phones :- Business : 61247, 61248, Editorial · 75667



మాదక ద్రవ్యాలకు
సంబంధించిన
నేరాలకు

ఇక నుండి, 1985 నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్ చట్టం క్రిందుగా మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలకు 10 నుంచి 30 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడమవుతుంది. ఈ చట్టం 14-11-1985 నుండి అమలులోనికి వచ్చింది.

కొకా మరియు నల్లమందు సేద్యంతో సహా మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలకుగాను	కనీసం 10 సంవత్సరాల కఠిన కారాగారవాస శిక్ష విధించబడుతుంది. దీనిని 20 సంవత్సరాలవరకు పెంచవచ్చును. లక్షరూపాయల జరిమానా కూడా. దీనిని కూడా 2 లక్షలవరకు పెంచవచ్చును.
పై నేరాలను పదే పదే చేసినవ్వరు	15 సంవత్సరాలవరకు కఠిన కారాగారవాస శిక్ష దీనిని 30 సంవత్సరాలవరకు పెంచవచ్చును. రూ. 1.5 లక్షల జరిమానాకూడా. దీనిని రూ. 30 లక్షలవరకు పెంచవచ్చును.
భంగు, గంజాయి సేద్యానికి సంబంధించిన నేరాలకు	5 సంవత్సరాలవరకు కఠిన కారాగారవాస శిక్ష మరియు రూ. 50,000 వరకు జరిమానా
పై నేరాలను పదే పదే చేసినవ్వరు	10 సంవత్సరాల కఠిన కారాగారవాస శిక్ష.రూ. లక్ష వరకు జరిమానా.


తీర్పులో తగు కారణాలనిస్తూ న్యాయస్థానాలు ఈ చట్టంలో నిర్ధారించిన పరిమితులకు మించి జరిమానాలను విధించవచ్చును.

ఈ మాదక ద్రవ్యాలు అనేక పేర్లతో వస్తున్నాయి :
నల్లమందు, మార్ఫైన్, హెరాన్, కొకైన్, చరాస్, గంజాయి, ఎల్ ఎస్ డి......, మ్యాండ్రాక్స్ అంఫాటమైన్స్......... ....
అనేక రూపాలలో ఉంటాయి :
ద్రవం, పొడి, బిళ్ళలు, ఇంజెక్షన్లు...... ..
ఇవి దేహానికి, మెదడుకి తీరని హాని కలుగజేస్తాయి :
అసందర్భ ప్రలాపము, మగత, వాంతులు, ఆకలి లేకపోవటంతో మొదలై శరీరం కొంకర్లుపోవటం, అపస్మారం, మరణ సంభవానికి కూడా దారి తీయవచ్చును.
ఈ మత్తు పదార్థాల రాక్షసిని శాశ్వతంగా బంధించి ఉండాలి.
లేకపోతే ఈ మత్తు పదార్థాల పీడ అమాయకులను, యువతను నాశనం చేస్తుంది.

మాదక ద్రవ్యాలు మానవజాతికి ఒక పీడ
మత్తు పదార్థాల రాక్షసిని శాశ్వతంగా సమాధిచేయండి

davp 85/436

ఇంకా పొడుగు ఎదగండి



2'' – 8''
నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగుకండి. ఆరోగ్యవంతులు అవండి స్త్రీ పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంతమాత్రం లేదు. వివరములకు హిందీలోగాని తెలుగులోగాని ఉచితం

NEW C.T. HOSPITAL
806, Dr. Mukerjee Nagar, Delhi-9.

హెచ్. ఎం. టి.
ఆటోమాటిక్ రిస్ట్‌వాచ్

వెల : 25 రూపాయలు మాత్రమే.
21 జ్యూయల్స్, హెచ్. ఎం. టి. ఆటోమాటిక్ రిస్ట్‌వాచి చెయిన్ సిస్టమ్ కలిగినది. ఏడేళ్ళ గ్యారంటీ. కేవలం 25రూపాయలు మాత్రమే. పోస్టేజీ ప్యాకింగ్ ఛార్జీలు అదనంగా పది రూపాయలు.

KALYAN TRADING CO., (2)
P. O. Lalbigha (Gaya)

హెచ్. ఎం. టి.
ఆటోమాటిక్ రిస్ట్‌వాచ్

వెల : 25 రూపాయలు మాత్రమే.
21 జ్యూయల్స్, హెచ్.ఎం.టి. ఆటోమాటిక్ రిస్ట్‌వాచి చెయిన్ సిస్టమ్ కలిగినది. ఏడేళ్ళ గ్యారంటీ. కేవలం 25 రూపాయలు మాత్రమే. పోస్టేజీ ప్యాకింగ్ ఛార్జీలు అదనంగా పది రూపాయలు.

ANITA TRADING Co-(B)
P.O. Sheikhpura (MONGHYR)



సి.యస్ రావు • రమేష్‌నాయుడు • ఎస్.నవకాంత్ • టి.కృష్ణ • భాస్కరరాజు • ప్రకాష్—శేషు • అట్లూరి రామారావు

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA
4-10 April 86